30-6Pg1exHMNWJQE.qxd:30-6Pg1exHMNWJQE.qxd 01/01/01 8:17 AM Page 1

WWW.VAARTHA.COM
epaper.vaartha.com
: fb.com/vaartha


Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ

30-6-2024 ఆదివారం
సంపుటి: 30 సంచిక: 151
పేజీలు: 10+2 వెల: 8.00

# ఇక ఇళ్లవద్దకే పెన్షన్లు



## ● రేపటినుంచి పంపిణీ చేయనున్న గ్రామ సచివాలయ ఉద్యోగులు ● బకాయిలతో కలిపి రూ. 7 వేలు చొప్పున పంపిణీ ● పెన్షన్ల పెంపువల్ల రూ. 819 కోట్ల అదనపు భారం ● ప్రజా సంక్షేమానికి 'ఎన్టీఆర్ భరోసా': సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చటమే కూటమి ప్రభుత్వ కర్తవ్యమని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా లబ్దిదారులందరికి సిఎం చంద్రబాబు బహిరంగ లేఖను రాసారు.ప్రజలందరి మద్దతుతో అండగా నిలుస్తూ, సంక్షేమం చూసే ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది. ఏ ఆశలు, ఆకాంక్షలతో ప్రజలు ఓట్లేసి గెలిపించారో వాటిని నెరవేర్చడమే తక్షణ,ప్రథమ కర్తవ్యం అన్నారు.ఎన్నికల ప్రణాళికలో చెప్పినట్లు పెన్షన్లు ఒకే సారి రూ.1000లు పెంచామన్నారు. అంతే కాకుండా వాటిని ఏప్రిల్ నెల నుంచి అమలు చేస్తున్నామన్నారు.ఇందు వలన పెన్షన్‌దారులకు ఈ నెల బకాయిలతో కలిపి రూ.7వేలు, ఆగస్టు నుంచి నెలకు రూ.4వేలు అందుతాయన్నారు. దివ్యాంగులకు రూ.3000 పెంచామన్నారు. ఇక నుంచి వారికి రూ.6000 పెన్షన్ ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.28 వర్గాలకు చెందిన 65,18,496 మంది పెన్షన్ లబ్దిదారులకు జూలై1వ తేది నుంచి పెంచిన ఫించన్లు ఇంటి వద్దనే గ్రామసచివాలయ సిబ్బంది ద్వారా అందిస్తామని తెలిపారు.

కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నా, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే మంచి చేసే నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.పెన్షన్లు పెంపువల్ల ప్రభుత్వంపై నెలకు అదనంగా రూ.819కోట్లు భారం పడుతుందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం వెంటనే అమలులోకి వస్తుందన్నారు. ఎన్నికల సమయంలో వికృత రాజకీయాల >>2

### స్వయంగా పెన్షన్లు పంపిణీ చేయనున్న సిఎం

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జూలై 1వ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం పాల్గొంటారు. అనంతరం జరిగే ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులు, ప్రజలతో సిఎం ముచ్చటిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65,18,496 మంది లబ్దిదారులకు రూ.4,408 కోట్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా స్వయంగా సిఎం కూడా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపిలు అంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు.




# జయహో భారత్

## రెండోసారి టి-20 ప్రపంచకప్ కైవసం

## నెరవేరిన 17 యేళ్ల కల

## 7 పరుగుల తేడాతో సౌతాఫ్రికాపై విజయం

## ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ విరాట్ కోహ్లీ

**బ్రిడ్జిటౌన్(బార్బడోస్),జూన్ 29:** హోరాహోరీగాసాగిన పొట్టికప్పు టోర్నీలో భారత్ విజయభేరి మోగించింది.చివరి రెండు ఓవర్లు అత్యంత ఉత్కంఠగా సాగిన ఫైనల్‌మ్యాచ్‌లో ఏడు పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై టీమిండియా విజయం సాధించింది. పొట్టిప్రపంచకప్‌ఫైనల్‌పోరులో దక్షిణాఫ్రికా తొలి టైటిల్ ఆశలకు టీమిండియా చెక్‌పెట్టింది. ఆల్‌రౌండ్‌షోతో చెలరేగిన టీమిండియా 17 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతు సగర్వంగా టి20 ట్రోఫీని ముద్దాడింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ ఏడు వికెట్ల నష్టానికి 176 పరుగులుచేసి దక్షిణాఫ్రికాకు భారీ లక్ష్యం విధించింది.తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన దక్షిణాఫ్రికా ఎనిమిది వికెట్ల నష్టానికి నిర్ణీత 20 ఓవర్లలో 169 పరుగులు >>2



## కాంగ్రెస్ అగ్రనేత, మాజీమంత్రి డిఎస్ కన్నుమూత

### కొంత కాలంనుంచి అస్వస్థతతో శ్రీనివాస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్29:** సీనియర్ రాజకీయ నేత,మాజీ మంత్రి, రాష్ట్ర మాజీ పిసిసి చీఫ్, మాజీ రాజ్యసభ సభ్యుడు ధర్మపురి శ్రీనివాస్(75) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో తెల్లవారుజమున 3 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డిఎస్ >>2

## మాజీ ఎంపి రమేష్ రాథోడ్ కన్నుమూత



**హైదరాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** ఆదిలాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు రమేష్ రాథోడ్(59) కన్ను మూసారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూర్‌లోని తన నివాసంలో అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయన్ను జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి తరలించారు. అక్కడ పరిస్థితి >>2

## యుద్ధవిన్యాసాల్లో అపశ్రుతి

### కాల్వపల్లె ఆర్మీ జవాన్ మృతి



**గిద్దలూరు టౌన్, ప్రభాతవార్త :** భారత సైన్యం లద్దాఖ్ సమీపంలో చేపట్టిన యుద్ధ విన్యాసాల్లో అపశృతి చోటు చేసుకోవడంతో గిద్ద లూరు నియోజకవర్గం రాచర్ల మండలం కాల్వపల్లెకు చెందిన ఆర్మీ జవాన్ మృతి చెందాడు. ఈ మేరకు ఆర్మీ అధికారులు కుటుంబీకులకు సమాచారం అందించారు. శనివారం తెల్లవారుజామున చోటు చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కాల్వపల్లెకు చెందిన ముత్తుముల రామక్రిష్ణారెడ్డి (47) ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ సమీపంలోని భారతదేశ వాస్తవాధీనరేఖ సమీపంలో భారత సైన్యం యుద్ధవిన్యాసాలు చేప >>2



శనివారం సిఎం చంద్రబాబును సత్కరిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్

# పూర్తి స్థాయిలో ఎయిమ్స్ అభివృద్ధి

## జాతీయ స్థాయిలో నిలబెడతాం

### సిఎం చంద్రబాబుతో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్ భేటీ

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎయిమ్స్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.దేశంలో టాప్-3 స్థానంలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడుతో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయనను సిఎం చంద్రబాబు సత్కరించారు. ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్ కూడా సిఎం చంద్రబాబును సత్కరించారు.వారిద్దరి భేటీలో ఎయిమ్స్‌కు ఎదురవుతున్న పలు సమస్యలను సంస్థ డైరెక్టర్ చంద్రబాబుకు వివరించారు.అటవీ భూమిగుండా పైప్ లైన్ నిర్మాణం విషయంలో సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. అదే విధంగా విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఉన్న సమస్యలు సిఎం దృష్టికి తెచ్చారు. 192 ఎకరాలకు గాను 182 ఎకరాలు సంస్థ కోసం ఇచ్చారని మరో 10 ఎకరాలు ఇస్తే ఎయిమ్స్ విస్తరణ పనులు చేస్తామని సిఎంకు డైరెక్టర్ వివరించారు. ఎయిమ్స్‌లో అందుతున్న సదుపాయాలపై ఒకసారి వచ్చి పరిశీలించాలని సిఎం చంద్రబాబు నాయుడుని డైరెక్టర్ ఆహ్వానించారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్ సమస్యల వలయంలో చిక్కుకుపోవడంపై సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో దీనిపై పూర్తి స్థాయి సమీక్ష చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 5 ఏళ్ల పాటు గత ప్రభుత్వం కనీసం నీటి సమస్య తీర్చకపోవడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు. సాంకేతిక, ఆర్థిక సమస్యలతో ఎయిమ్స్‌కు మంచినీటి సరఫరా చేసే పనులు నిలిచిపోవడం సరికాదని సిఎం అన్నారు.

సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని సిఎం హామీ ఇచ్చారు.గతంలో తమ తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.1,618 >>2



## ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మహేష్‌చంద్ర లడ్హా

**విజయవాడ.జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఇంటిలిజెన్స్(నిఘా) విభాగం అధిపతిగా మహేష్‌చంద్ర లడ్హా నియమించే దిశలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆ దిశలో చర్యలు చేపట్టనున్నది.1998 బ్యాస్ ఐపిఎస్ అధికారైన లడ్హా సీఆర్‌పీఎఫ్‌లో ఐజీగా కొనసాగుతున్నారు. ఆయనను కేంద్ర సర్వీసుల్లో డిప్యూటేషన్ ముగించుకుని తిరిగి రాష్ట్రానికి రెండు రోజుల్లో రానున్నారు.ఆయన రిపోర్టు చేసిన వెంటనే లడ్హాను ఎపి నిఘా విభాగం అధిపతిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసే దిశలో చర్యలు తీసుకుంది.2005 ప్రకాశం జిల్లా >>2

# తెలంగాణ నుంచి ఇంకా ఎంత రావాలి!

## విభజన చట్టం ప్రకారం రావలసిన ఆస్తులపై మంత్రి నారాయణ సమీక్ష

## షీలాబిడే కమిషన్ నివేదిక మేరకే ముందుకు వెళ్లాలని నిర్ణయం

**సచివాలయం. జూన్ 29. ప్రభాతవార్త:** విభజన చట్టం ప్రకారం ఏపీకి రావాల్సిన ఆస్తులపై మంత్రి నారాయణ విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో హౌసింగ్ బోర్డ్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు కూడా పదేళ్ల ముగిసింది. అయినప్పటికి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజన ఇంకా పూర్తి కాలేదు. ఇప్పటికే వేల కోట్ల ఆస్తుల ఉన్న సంస్థల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా తొమ్మిది, పదో షెడ్యూల్‌లో ఉన్న సంస్థల మధ్య విభజన ఇంకా కొలిక్కి రాండం లేదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికన ఆస్తులు, అప్పులు పంపిణి చేసుకోవాలని ఉందని, కానీ ఆ తరువాత పంపకాల విషయంలో ఎక్కడ ఉన్నవి ఆ రాష్ట్రానికే చెందాలని తెలంగాణ ప్రభుత్వం కొత్త అంశాన్ని తెరమీదకు తెచ్చిందని, దీంతో ఇప్పటికే కొన్ని సంస్థలు విషయంలో పీటముడి వీడటం లేదన్నారు. ఇలాంటి సంస్థల్లో కొన్ని సంస్థలు మున్సిపల్ శాఖకు చెందినవి కూడా ఉన్నాయన్నారు.

**షీలా బిడే కమిటీ నివేదిక ప్రకారమే ముందుకెళ్లాలని నిర్ణయం**

హైదరాబాద్‌లో ఉన్న ఏపీ హౌసింగ్ బోర్డ్, డెక్కన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ల్యాండ్ హోల్డింగ్ ఆస్తులపై గతంలోనే ఆస్తులు అప్పులు, జనాభా ప్రాతిపదికన విభజించడమైంది. విభజన ప్లాన్‌ను కూడా అధికారుల కమిటి ముందుంచారు. సదరు ప్లానును పరిశీలించిన తరువాత ఎక్స్ పర్ట్ కమిటీ కొన్ని సిఫార్సులు చేసిందని, ఈ సిఫార్సులను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లగా అక్కడ ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు మంత్రి వివరించారు. ఏపీ హౌసింగ్ బోర్డ్ లెక్కల ప్రకారం తెలంగాణ నుంచి సుమారు 5170 కోట్లు




ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సి ఉందన్నారు. ఆయా సంస్థల ఆస్తులకు సంబంధించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. ఈ సమావేశానికి పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సంఘాల్ తదితర అధికారులు హాజరయ్యారు.



శనివారం తెలంగాణలోని కొండగట్టు ఆలయాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకున్న డి.సిఎం పవన్ కల్యాణ్

# కొండగట్టు అంజన్నను దర్శించిన పవన్

## ముడుపు విప్పి మొక్కులు చెల్లించుకున్న డిప్యూటీ సిఎం

### అపూర్వ స్వాగతం పలికిన అభిమానులు

**మల్యాల,జూన్ 29, ప్రభాత వార్త:** జనసేన అధినేత, పవర్ స్టార్, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ శనివారం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన జగిత్యాల జిల్లాలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భంగా అభిమానులు వేల సంఖ్యలో వచ్చి స్వాగతం పలికారు. కాగా పవన్ కల్యాణ్ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంజన్న సన్నిధీలో కట్టిన ముడుపులను చెల్లించేందుకు కొండగట్టుకురాగా ఆలయ అర్చకులు, వేద >>2

# అమరావతిలో ప్రభుత్వ భవనాలకు 1575 ఎకరాలు

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో చేపట్టనున్న ప్రభుత్వ భవన సముదాయాలను నోటిఫై చేస్తూ ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు నిర్మించనున్నారు.,ప్రభుత్వ కాంప్లెక్స్ ప్రాంతమైన 1575 ఎకరాల ప్రాంతాన్ని సీఆర్డీఏ నోటిఫైచేసింది. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా జోనింగ్

### నోటిఫై చేస్తూ గెజిట్ జారీ

నిబంధనల ప్రకారం నోటిఫై చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది.సీఆర్డీఏ చట్టం సెక్షన్ 39 ప్రకారం బహిరంగ ప్రకటనను జారీ చేసింది. రాయపూడి, నేలపాడు, లింగాయపాలెం, శాఖమూరు, కొండమరాజుపాలెం సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాన్ని నోటిఫై చేసినట్లు సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ వెల్లడించారు.అమరావతి ప్రాంతంలో ఇప్పటికే చంద్రబాబు నేతృత్వంలోని తాజా ప్రభుత్వం పనులను వేగవంతం చేసింది.ఇటీవల సిఎం చంద్రబాబు ఈ ప్రాంతంలో పర్యటించారు. తమ ప్రభుత్వం అయిదేళ్లలో వ్యూహాత్మకంగా, వడివడిగా అడుగులు వేస్తూ రాజధానిని నిర్మించే దిశలో చర్యలు తీసుకుంటుంద >>2

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు రూ.50 కోట్లతో ప్రత్యేక డ్రైవ్

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాకాలంలోపట్టణ ప్రాంతాల్లో ఎటు వంటి సీజనల్ వ్యాధులు విస్తరించకుండా ఉండేందుకై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపరారు. దాదాపు రూ.50 కోట్ల అంచనా వ్యయంతో త్రాగునీటి సరఫరా పైపుల లీకేజీల నియంత్రణక, కాలువల్లో చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుద్య పరిస్థితులకు మెరుగు పర్చేందుకు ఈ డ్రైవ్‌లో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 124 మున్సిపాలిటీలు ఉన్నాయని. వాటిలో 17 కార్పొరేషన్లు, 24 నగర పంచాయితీలు మరియు >>2

30-6pg2exHMNWJQE.qxd:30-6pg2exHMNWJQE.qxd 01/01/01 8:11 AM Page 1





శనివారం కొండగట్టు ఆలయం వద్ద డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# అంజన్నను దర్శించిన పవన్

>> పండితులు, అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా పవన్ కళ్యాణ్ కొండగట్టులో శ్రీ స్వామివారి దర్శనం షెడ్యూలు ఉదయం 11 గంటలకు ఉండగా రెండు గంటల ఆలస్యంగా చేరుకున్నారు. దీంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగి క్యూలైన్లలో అవస్థలు పడగా అభిమానులు, అధికారులు ఆయన రాక కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. మధ్యాహ్నం ఒంటి గంటకు కొండగట్టు ఆలయానికి ఓపెన్ టాప్ వాహనంలో చేరిన పవన్ నేరుగా ప్రధాన ద్వారం నుండి ఆలయంలోకి రాగానే అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఘన సత్కారం చేశారు. ఇదిలా ఉండగా పవన్ కల్యాణ్ ఇప్పటికే నాలుగోసారి కొండగట్టు అంజన్న ఆలయానికి రావడం, ఆలయ అర్చకులు, అధికారులు కూడా ఇక్కడ నెలకొన్న సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయితే ఆలయ ఇఒ చంద్రశేఖర్ ఆలయంలో భక్తుల కోసం వంద గదుల నిర్మాణం, డార్మెటరీ హాల్ వంటి సౌకర్యాలు భక్తులకు కల్పిస్తే బాగుంటుందని ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఇఒ తెలిపారు. కొండగట్టులో పూజలు నిర్వహించిన అనంతరం పవన్ కల్యాణ్ ఆలయం నుండి వాహనంలో నేరుగా వెళ్లిపోయారు. మీడియా సమావేశం నిర్వహిస్తారని అనుకున్నప్పటికి ఆ అవకాశాన్ని కల్పించలేదు. వారాహి అమ్మవారి దీక్షలో ఉన్న పవన్ కళ్యాణ్‌ను కలవాలని అనేక మంది అభిమానులు, భక్తులు, అధికారులు ప్రయత్నించినా సెక్యూరిటీ కారణాల వల్ల నిరాశ చెందారు. అంతేకాకుండా కవరేజ్‌కి వచ్చిన మీడియాకు కూడా అడుగడుగునా సెక్యూరిటీ పేరుతో పోలీసుల అత్యుత్సాహంతో మీడియా కూడా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా జనసేన నాయకులు సైతం తమ నాయకున్ని కలవడానికి సెక్యూరిటీ అడ్డుపడడంతో పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఇదిలా ఉండగా కొండగట్టు దర్శనానికి వచ్చిన పవన్ కల్యాణ్ ని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మర్యాపూర్వకంగా కలిశారు. జగిత్యాల ఎస్‌పి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల డిఎస్‌పి రఘు చందర్, మల్యాల సిఐ నీలం రవి భారీ భద్రత ఏర్పాట్లను నిర్వహించారు.

# యుద్ధవిన్యాసాల్లో అపశ్రుతి

>>ట్టింది. లేహ్‌కు సమీపంలోని బోధి నదిలో యుద్ధ ట్యాంకర్లతో నది దాటుతుండగా ఒక్కసారిగా వరదలు సంభవించాయి. ఈ క్రమంలో చోటు చేసుకున్న నీటి ఉధృతిలో యుద్ధ ట్యాంకు నీటిలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ట్యాంకులో ఉన్న ఐదు మంది ఆర్మీ జవాన్లు నీటిలో కొట్టుకొని పోయారు. వారి కోసం ఆర్మీ గాలింపు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జవాన్ల మృతదేహాలను గుర్తించారు. అందులో కాల్వపల్లెకు చెందిన ఆర్మీ జవాన్ రామక్రిష్ణారెడ్డి మృతదేహం గుర్తించారు. ఆ మేరకు కుటుంబీకులకు సమాచారం అందించారు. రామక్రిష్ణారెడి కి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారులు ఇరువురు కూడా ఆర్మీ, ఎయిర్‌ఫోరు లో విధులు నిర్వహిసు న్నారు. మరో ఐదు నెలల్లో రామక్రిష్ణారెడ్డి ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది.

# ఇక ఇళ్లవద్దకే పెన్షన్లు

>> కోసం నాటి అధికార పక్షం పెన్షన్ విషయంలో వృద్ధులను ఎంతో క్షోభ పెట్టింది. ఈ మూడు నెలల పాటు పెన్షన్ అందుకోవడానికి పడిన కష్టాలు చూసి చలించిపోయానన్నారు. మండుటెండలో వడగాడ్పులు మధ్య మీరు పడిన అగచాట్లు చూసి, ఏప్రిల్ నెల నుంచే ఫించను పెంపు వర్తింపచేస్తానని మాటిచ్చాను. అందులో భాగంగానే ఏప్రిల్, మే, జూన్ నెలలకు కుడా ఈ పెంపు వర్తింపచేసి మీకు అందిస్తామన్నారు. మొత్తం రూ.7000లును సచివాలయ ఉద్యోగులు ఇంటికి తీసుకుని వస్తారన్నారు. వృద్ధులు, వితంతువు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్‌ఐవీ బాధితులు, కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు. వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు. జూలై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు. ఇందులో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జూలైతో కలిపి ఇస్తారు. దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6వేలకు పెంచారు. పూర్తి స్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడినవారికి, వీల్‌ఛైర్‌లో ఉన్న వారికి అందే రూ.5వేలు ఫించను రూ.15వేలకు పెంచారు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫించను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కుష్ఠు కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేలు ఫించను ఇవ్వనున్నారు. సంక్షేమ పాలకుడు, సామాజిక పెన్షన్ విధానానికి ఆద్యుడు స్వర్గీయ ఎన్టీఆర్ పేరును తిరిగి ఈ ఫింఛన్ల కార్యక్రమానికి పెట్టామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసాపేరుతోనే ఇకపై మీ ఇంటి వద్ద సామాజిక పెన్షన్ పంపిణీ జరుగుతుందన్నారు. పెరిగిన పింఛనుతో మీకు ఆర్థిక స్వావలంబన, భరోసా లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ప్రజా భద్రత మా బాధ్యతని పునరుద్ఘాటించారు. ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా తయారు చేసేందుకు ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అడుగులు పడాలన్నారు. మరో పక్క రాజధాని విషయంలో జగన్ ప్రభుత్వం దురాన్యాయంగా వ్యవహరించిందన్నారు. రాజధాని ఉనికి లేకుండా చేసిందన్నారు. ఇప్పుడు అధికార బాధ్యతలు మనం చేపట్టిన క్రమంలో రాజధాని నిర్మించుకునే విషయంలో ఒక స్పష్టతతో ముందుకు వెళ్లాలన్నారు. రెండున్నర నుంచి మూడేళ్లలో రాజధాని నిర్మాణం మనం పూర్తి చేసుకోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామన్నారు. కీలక కార్యచరణ చేపట్టామన్నారు. రాజధాని పునర్మిణం కూడా మనకు ఒక పెద్ద సవాలు లాంటిది. ఇందుకు ప్రజా సహకారం ఎంతో అవసరం ఉందన్నారు. ప్రజాబలంతో మనం రాజధాని నిర్మించుకోవాలన్నారు. ఈ అయిదేళ్లలో వ్యూహాత్మకంగా, వడి.వడిగా అడుగులు వేస్తూ రాజధానిని నిర్మించాలి. భవిష్యత్తులో మరొకరు జగన్‌లా విధ్వంస ఆలోచనలకు తావివ్వకుండా అమరావతిని రాజధానిగా సుస్థిరపరచాలని రైతులు కోరుతున్నారు. ఆచరణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకొని, తన హయంలోనే అందరి ఆశలను నెరవూరస్తూ మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వాల్సిన బృహత్తర బాధ్యత మన ప్రభుత్వం భుజస్కందాలపై ఉంది. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అపార్ట్‌మెంట్లు 72శాతం, ఎన్జీవోల నివాస సముదాయాలు, 62శాతం గెజిటెడ్ అధికారుల క్వార్టర్లు 65వాతం మేరకు పూర్తయ్యాయి, ఇక్కడ మనం వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది. గతంలో మనం చేపట్టిన పనులు ఎక్కడ ఆగిపోయాయో గమనిస్తే మనం ప్రారంభించిన ఆయా డిపార్డుల అధికారుల, సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు అయిదేళ్లగా నీటిలో నానుతున్నాయి. ఈ నిర్మాణాల పటిష్టతకు సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపట్టాలి. ఇందుకోసం కాంట్రాక్టర్లుకు పెండింగ్ బిల్లుల చెల్లింపు, మొబిలైజేషన్ అడ్వాన్సులు, గడవు పొడిగింపు ప్రస్తుత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలా మళ్లీ టెండర్లు పిలవాలా అన్న అంశాలపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. పెండింగ్ భూ సేకరణ, ఈ ప్రాంతంలో రైతులకు కేటాయించిన ప్లాట్లు వాటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఏపీ సీఆర్డీఏ చట్టం, పునర్విభజన చట్టం, అమరావతి బృహత్ ప్రణాళిక, కేంద్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా నోటిఫై చేసేందుకు తీసుకోవాల్సిన న్యాయపరమైన చర్యలు ప్రారంభించాలన్నారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్లు కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వాటిని అన్ని వసతులతో అభివృద్ధి చేయాలన్నారు. దీని వల్ల రాజధానిలో నివాసయోగత్య స్థాయి పెరుగుతుందన్నారు. ఎప్పుడు మంచి చేయాలని చూసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండన్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో భేటీ అయిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# మహేష్‌చంద్ర లడ్హా

>> ఎస్పీగా లడ్హా ఉండగా ఒంగోలు నడిబొడ్డున మావోయిస్టులు క్లైమోర్ మైన్లతో లడ్హా వాహనాన్ని పేల్చేసారు. అది బుల్లెట్ ప్రూఫ్ కావడంతో, లడ్హా ఆయన ఇద్దరు గన్‌మెన్, డ్రైవరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ దుర్ఘటనలో సామాన్యపౌరులు ఇద్దరు మృతి చెందారు. నలుగురు తీవ్రగాయాలు పాలయ్యారు. గ్రేహౌండ్స్‌లోఓ అసాల్ట్ కమాండర్ మొట్టమొదట ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన మహేష్ చంద్ర లడ్హా ఆ తరువాత చింతపల్లి ఏఎస్పీగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆపరేషన్స్ విభాగం ఓఎస్డీగా పనిచేసారు. ప్రకాశం, నిజామాబాద్ గుంటూరు జిల్లాల్లో ఎస్పీగా, హైదారాబాద్ ఈస్ట్‌జోన్ డీసీపీగా పనిచేసారు. జాతీయ దర్యాప్తుసంస్థ(ఎన్ఐఎ)లో దాదాపు ఐదేళ్లపాటు ఎస్పీగా, డీఐజీ బాధ్యతలను నిర్వహించారు.

# జయహో భారత్

>>మాత్రమే చేయగలిగింది. దీనితో ఏడు పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా మూడు వికెట్లు తీయగా అర్ష్‌దీప్‌సింగ్ రెండు వికెట్లు తీసి మ్యాచ్ విజయానికి కీలక బౌలర్లుగా నిలిచారు. బ్యాటింగ్‌చేపట్టిన సఫారీల్లో రీజా హెండ్రిక్స్ నాలుగు పరుగులచేసి నిరాశపరిచినా క్వింటన్ డీకాక్ మాత్రం 39 పరుగులుచేసాడు. ఎయిడెన్ మార్క్‌రమ్ నాలుగే పరుగులకు కెప్టెన్‌ను అర్షదీప్‌సింగ్ బౌలింగ్‌లో రిషబ్‌పంత్‌కు కాచౌట్ అయ్యాడు. తదనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్ 31 పరుగులుచేసాడు. హెన్రిచ్‌క్లాసెన్ 52 పరుగులుచేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. హార్ధిక్‌పాండ్యా బౌలింగ్‌లో రిషబ్ పంత్‌కు క్యాచౌట్ అయిన తర్వాత వచ్చిన డేవిడ్ మిల్లర్ కూడా 21 పరుగులుచేసి హార్ధిక్ పాండ్యా బౌలింగ్‌లో సూర్యకుమార్‌యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. తదనంతరం వచ్చిన మార్కొ జాన్సెన్ రెండుపరుగులకే ఔట్ అయ్యాడు. కగిసో రబాడా కూడా నాలుగే నాలుగుపరుగులుచేసి పాండ్యా బౌలింగ్‌లో సూర్యకుమార్‌యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి పెవియన్‌కు నడిచాడు. చివరిగా కేశవ్‌మహరాజ్, అన్రిచ్‌నోర్జేలు ఉన్నప్పటికీ ఒకే ఒక్కబంతికి ఏడు పరుగులు అవసరం అయ్యాయి. బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేయడంతో 169 పరుగులచేసి ఎనిమిది వికెట్లు నష్టపోయిన సఫారీలపై భారత్ ఏడు పరుగుల తేడాతో విజయం సాధించింది. లక్ష్యఛేదనలో సఫారీ టీమ్‌లో హెన్రిచ్‌క్లాసెన్ 52పరుగులుచేసి సుడిగాలి ఇన్నింగ్స్‌తో భయపెట్టినా బుమ్రా, హార్ధిక్ పాండ్యాలు మ్యాచ్‌ను మలుపుతిప్పారు. చివరి ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన పాండ్యా భారత్‌కు విజయాన్ని అందించాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన భారత్ ఏడు వికెట్లు నష్టానికి 176 పరుగులుచేసింది. కెప్టెన్‌రోహిత్‌శర్మ తొమ్మిది పరుగులకే ఔట్ అయ్యాడు. కేశవ్‌మహరాజ్ బౌలింగ్‌లో క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి క్రీజును వీడాడు. తర్వాతక్రీజులోకి వచ్చిన రిషబ్‌పంత్ ఒక్క బంతికే డకౌట్‌గా వెనుదిరిగాడు. స్వల్ప వ్యవధిలోనే మూడు పరుగులుచేసి సూర్యకుమార్ యాదవ్ కూడా కగిసో రబాడా బౌలింగ్‌లో షాట్ తీయబోయి క్లాసెన్‌కుక్యాచౌట్ అయ్యాడు. ఐదు ఓవర్లలోనే కీలకమైన మూడు వికెట్లుకోల్పోయి కష్టాల్లో పడిన భారత్‌ను అక్షర్‌పటేల్‌తో కలిసి కోహ్లీ ఆదుకున్నాడు. ఇద్దరు కలిసి క్రీజులో నిలదొక్కుకుని వీలు చిక్కినపుడల్లా ఫోర్లు, సిక్సర్లు బాదేశారు. అర్ధశతకానికిచేరువలో సమన్వయ లోపంతో అక్షర్‌పటేల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. చివరిలో శివమ్ దూబే 16 బంతుల్లో మూడు ఫోర్లు ఒక సిక్స్‌తో 27 పరుగులుచేసాడు. మొత్తంగా టీమ్‌లో కోహ్లీ మళ్లీ మెరుపులు మెరిపించాడు. రవీంద్ర జడేజా రెండు, హార్ధిక్ పాండ్యా ఐదు పరుగులకే వెనుదిరిగి నిరాశపరిచారు.

# రమేష్ రాథోడ్ కన్నుమూత

>> విషమించడంలో హైదరాబాద్‌కు తీసుకుని వెళ్లాలని వైద్యులు సూచించారు. చికిత్స అందిస్తున్న సమయంలో కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తీసుకు వస్తుండగా, మర్గమద్యంలో ఇచ్చోడ వద్ద తుదిశ్వాస విడిచారు.

## SINGAM KUIL WHITE SATURDAY

DrawDate on:29/06/24

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:245 | DAY - KUIL SERIES Dr No:245 |
| 1st Prize Rs.100000/- 657921 | 1st Prize Rs.100000/- 514202 |
| 2nd Prize Rs.7000/- 48086 | 2nd Prize Rs.7000/- 05375 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12266 16100 18661 24717 26521 | 03822 25564 33381 34056 34783 |
| 28590 39319 58666 79292 98808 | 43439 52706 55888 62207 89419 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0533 1602 3449 3886 4240 5451 8439 | 0295 0655 0979 1077 2868 4695 5506 |
| 9064 9247 9909 | 5978 7558 9809 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3152 3357 3788 5486 6183 6282 7758 | 1529 3127 3967 4781 4898 5347 5471 |
| 8029 8551 9255 | 5502 6092 7524 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1154 3060 4164 5631 7938 9330 | 0566 1140 3247 5137 6171 7582 8932 |
| 0102 1230 3161 4272 6079 8149 9340 | 0596 1298 3330 5246 6210 7614 9086 |
| 0170 1292 3233 4273 6419 8189 9412 | 0646 1401 3449 5280 6357 7615 9205 |
| 0222 1453 3393 4338 6511 8603 9515 | 0684 1624 3537 5305 6497 7637 9256 |
| 0375 1622 3580 4355 6524 8630 9554 | 0693 1884 3804 5365 6518 7641 9413 |
| 0529 2112 3590 4621 6539 8815 9586 | 0712 2074 4224 5407 6522 7717 9483 |
| 0664 2176 3643 4658 6988 8865 9609 | 0789 2163 4326 5426 6582 7769 9690 |
| 0798 2315 3660 4770 7218 8902 9677 | 0792 2206 4335 5475 6594 7876 9857 |
| 0901 2440 3704 4863 7233 8910 9837 | 0819 2331 4398 5529 7163 7974 9949 |
| 0917 2505 3803 4906 7294 9012 9879 | 0845 2633 4409 5570 7240 8024 9992 |
| 0954 2653 3953 5300 7382 9035 | 0868 2665 4481 5792 7369 8139 |
| 0979 2721 4053 5381 7619 9083 | 0923 2722 4516 5823 7392 8460 |
| 0990 2740 4056 5477 7763 9177 | 1097 2961 4908 5916 7415 8570 |
| 1051 2938 4122 5478 7872 9216 | 1136 2989 4947 6037 7484 8868 |
| 1055 3003 4129 5509 7875 9256 | 1137 3075 5113 6165 7485 8895 |

## ROSA DEAR DIAMOND SATURDAY

DrawDate on:29/06/24

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:245 | DAY - DEAR SERIES Dr No:245 |
| 1st Prize Rs.100000/- 127961 | 1st Prize Rs.100000/- 925793 |
| 2nd Prize Rs.7000/- 51108 | 2nd Prize Rs.7000/- 57041 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03014 23710 27768 35708 36188 | 50812 51117 51308 57052 72651 |
| 37982 43554 47183 62834 68558 | 76309 78188 90349 99225 99964 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0656 2917 4410 5211 6464 6894 7539 | 0004 0213 1104 1567 2304 4573 4873 |
| 9002 9585 9603 | 5911 7611 9938 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0780 2046 2618 5359 5747 6041 6113 | 0625 0728 1292 1818 1976 6788 7387 |
| 6622 7309 7828 | 7757 8659 9484 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1811 3222 4500 6387 7839 9134 | 0090 1950 3123 4364 6055 7202 8379 |
| 0060 2044 3615 4578 6471 7972 9142 | 0147 2344 3171 4508 6127 7225 8795 |
| 0406 2183 3677 4611 6484 8011 9236 | 0185 2354 3244 4556 6168 7350 8861 |
| 0458 2317 3755 4847 6616 8191 9334 | 0682 2364 3293 4834 6183 7457 8863 |
| 0474 2339 3798 5131 6629 8267 9552 | 0827 2665 3338 5039 6208 7515 8866 |
| 0606 2437 3814 5248 7105 8360 9736 | 0840 2672 3414 5266 6289 7530 8974 |
| 0628 2446 4043 5263 7139 8547 9839 | 0854 2693 3488 5301 6319 7640 9085 |
| 0650 2722 4050 5399 7141 8599 9932 | 1003 2701 3638 5439 6372 7707 9433 |
| 0841 2826 4119 5661 7160 8772 9951 | 1307 2706 3738 5517 6392 7957 9452 |
| 0865 2911 4155 5689 7256 8829 9981 | 1323 2729 3786 5529 6461 8046 9702 |
| 0934 2953 4161 5750 7325 8953 | 1356 2766 3905 5636 6507 8060 |
| 1096 3016 4258 5828 7393 8962 | 1399 2896 4067 5666 6818 8110 |
| 1198 3050 4289 5851 7591 9041 | 1426 2918 4090 5754 6987 8165 |
| 1441 3091 4390 6244 7613 9050 | 1468 2922 4112 5912 7083 8224 |
| 1516 3203 4479 6291 7812 9093 | 1717 2939 4116 5921 7119 8360 |

## THANGAM VAIRAM SKILL SATURDAY

DrawDate on:29/06/24

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:245 | DAY - VAIRAM SERIES Dr No:104 |
| 1st Prize Rs.100000/- 769345 | 1st Prize Rs.50000/- 292458 |
| 2nd Prize Rs.7000/- 62358 | 2nd Prize Rs.7000/- 61993 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00777 16611 21983 33978 34500 | 02031 06574 07297 11180 18475 |
| 59381 66676 78406 85077 85548 | 37524 39587 39765 54852 98775 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0507 0639 1152 2272 2708 6017 7735 | 0483 0510 1041 1492 2273 3823 4166 |
| 7809 8417 9113 | 5846 8078 9158 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0057 2546 3485 5103 6183 6766 6841 | 0731 1370 1769 1938 2679 2714 3415 |
| 7452 7644 7657 | 4519 5055 8282 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1797 3132 4970 6238 7903 9089 | 0001 1546 2945 3965 5578 7118 9069 |
| 0121 1857 3188 4999 6260 8061 9119 | 0203 1637 2947 4085 5686 7276 9073 |
| 0158 1953 3261 5036 6263 8091 9162 | 0308 1689 3028 4239 5875 7284 9086 |
| 0174 2083 3508 5342 6437 8107 9177 | 0396 1714 3112 4350 5889 7325 9188 |
| 0318 2094 3528 5357 6471 8120 9238 | 0620 1721 3187 4377 5989 7351 9361 |
| 0478 2244 3575 5468 6565 8273 9514 | 0632 1743 3239 4410 6064 7696 9507 |
| 0490 2308 3634 5477 6664 8484 9608 | 0642 1753 3278 4547 6140 7837 9529 |
| 0576 2409 3756 5763 6742 8647 9635 | 0666 1816 3366 4587 6229 7872 9652 |
| 0666 2410 3845 5775 6778 8670 9921 | 0804 2111 3411 4755 6246 8000 9755 |
| 0680 2430 3912 5890 7125 8774 9995 | 0833 2274 3431 4872 6249 8393 9962 |
| 0723 2538 3939 5928 7132 8796 | 0910 2284 3601 4906 6466 8656 |
| 0924 2756 3970 5978 7196 8884 | 0947 2488 3628 5082 6713 8739 |
| 1052 2778 3971 6082 7295 8957 | 1163 2576 3705 5127 6796 8814 |
| 1588 2825 4420 6086 7763 8969 | 1298 2579 3730 5179 6876 8883 |
| 1704 2832 4831 6162 7799 9030 | 1330 2903 3883 5197 6918 8906 |

## NALLANERAM MANI SKILL SATURDAY

DrawDate on:29/06/24

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:245 | DAY - MANI SERIES Dr No:104 |
| 1st Prize Rs.50000/- 212697 | 1st Prize Rs.50000/- 454994 |
| 2nd Prize Rs.7000/- 25799 | 2nd Prize Rs.7000/- 36109 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03931 13217 22260 24498 35162 | 05274 06575 13082 21616 43953 |
| 36663 38783 50909 66730 84797 | 53088 59897 61311 66584 95629 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0880 3337 3688 4029 4104 7534 7888 | 3142 3195 4547 4766 5188 5638 6426 |
| 8993 9402 9931 | 7302 7994 8871 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0525 1857 1991 3689 4971 8148 8507 | 2204 3561 4139 4507 4665 6174 6274 |
| 8798 9546 9584 | 7034 7602 8498 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 1786 3354 4227 5831 7643 8819 | 0126 1518 2973 4858 6225 7184 8946 |
| 0134 1982 3401 4238 6020 7657 8874 | 0171 1523 3237 5136 6382 7258 8996 |
| 0301 1984 3402 4570 6060 7691 8981 | 0200 1612 3397 5272 6396 7382 9114 |
| 0897 2266 3460 4580 6073 7805 9093 | 0295 1697 3601 5288 6458 7515 9121 |
| 0931 2291 3586 4696 6316 7907 9473 | 0355 1742 3616 5448 6530 7643 9235 |
| 0943 2330 3633 4899 6429 8313 9746 | 0406 1789 3657 5670 6547 7781 9300 |
| 1088 2363 3780 4913 6484 8333 9761 | 0486 1842 3956 5774 6617 8101 9484 |
| 1122 2378 3803 4943 6724 8368 9817 | 0511 2031 4155 5776 6738 8183 9599 |
| 1237 2415 3842 4970 6978 8427 9886 | 0581 2108 4254 5850 6792 8377 9738 |
| 1241 2439 3908 5070 7053 8483 9969 | 0709 2122 4351 5855 6836 8470 9781 |
| 1313 2510 3933 5107 7059 8495 | 0773 2421 4393 5867 6882 8531 |
| 1513 2968 3936 5483 7069 8505 | 0974 2820 4443 5937 6998 8550 |
| 1526 3062 3967 5541 7098 8741 | 1002 2822 4461 5965 7063 8627 |
| 1541 3126 3984 5593 7127 8763 | 1101 2865 4567 5998 7125 8673 |
| 1576 3219 4209 5626 7352 8791 | 1515 2936 4689 6095 7178 8913 |

## KUMARAN VISHNU WAVE SATURDAY

DrawDate on:29/06/24

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:245 | DAY - VISHNU SERIES Dr No:245 |
| 1st Prize Rs.50000/- 327736 | 1st Prize Rs.50000/- 935871 |
| 2nd Prize Rs.7000/- 37526 | 2nd Prize Rs.7000/- 62557 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 29244 43410 52663 53964 60875 | 18069 26463 42046 43067 52853 |
| 67546 72940 74845 77042 87524 | 60432 76048 91822 98239 99951 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0155 1029 1388 1867 2071 2676 3280 | 1153 2463 2586 2724 3233 4208 8627 |
| 3785 4958 6512 | 9608 9611 9616 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1243 1474 1545 2564 2707 4080 4797 | 0016 0029 0240 0347 1733 2047 4109 |
| 5236 6149 6429 | 5899 6250 9257 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 1682 3198 4453 6106 7840 9061 | 0109 1469 3425 4804 6825 7850 9524 |
| 0116 1750 3224 4570 6187 7861 9077 | 0165 1484 3494 5036 7019 7870 9622 |
| 0415 1765 3252 4982 6213 7896 9302 | 0179 1544 3672 5153 7023 8307 9679 |
| 0459 1773 3421 5005 6375 8031 9339 | 0435 1553 3724 5168 7042 8378 9693 |
| 0488 1810 3478 5058 6516 8097 9390 | 0476 1588 3748 5213 7049 8501 9732 |
| 0540 1819 3683 5110 6570 8139 9625 | 0526 1768 4047 5218 7076 8653 9764 |
| 0541 1873 3721 5147 7017 8190 9681 | 0590 1871 4128 5294 7154 8693 9785 |
| 0845 1987 3743 5244 7020 8196 9798 | 0639 1948 4225 5488 7180 8722 9897 |
| 1210 2049 3800 5302 7029 8683 9801 | 0753 2014 4287 5545 7245 8778 9929 |
| 1271 2114 3966 5361 7308 8707 9954 | 0969 2148 4310 5830 7355 8916 9983 |
| 1279 2186 3977 5479 7320 8738 | 1050 2219 4333 6294 7390 8967 |
| 1371 2223 4042 5543 7362 8924 | 1117 2387 4345 6392 7433 9190 |
| 1538 2559 4084 5550 7428 9017 | 1395 2790 4516 6509 7460 9328 |
| 1607 2889 4201 5619 7483 9032 | 1426 2867 4555 6514 7514 9447 |
| 1613 2983 4401 5701 7595 9056 | 1435 3185 4765 6740 7760 9481 |

## SWARNALAXMI LION GOLD SATURDAY

DrawDate on:29/06/24

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:245 | DAY - LION SERIES Dr No:104 |
| 1st Prize Rs.50000/- 169718 | 1st Prize Rs.50000/- 768958 |
| 2nd Prize Rs.7000/- 58238 | 2nd Prize Rs.7000/- 81414 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14362 25566 36850 47495 58708 | 13207 13755 24557 24938 35598 |
| 69506 71171 71971 82831 93284 | 46859 57833 57951 68407 79977 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1069 1651 1909 1943 3309 4080 4225 | 0774 2325 4268 4318 5063 5359 5712 |
| 4420 9584 9971 | 6515 9326 9443 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2252 3136 3247 3271 3313 4279 6386 | 0215 0263 0556 1093 1665 5604 5927 |
| 8197 8472 9823 | 7067 8611 8871 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1415 2596 4126 6187 7356 9048 | 0046 1684 3292 5159 6983 8111 9044 |
| 0068 1629 2620 4238 6244 7436 9123 | 0261 1702 3468 5213 7003 8191 9138 |
| 0086 1632 2890 4361 6357 7460 9163 | 0525 1729 3530 5515 7004 8219 9154 |
| 0278 1634 2898 4372 6399 7699 9195 | 0555 1892 3692 5699 7043 8245 9359 |
| 0312 1654 3024 4417 6486 7840 9213 | 0653 1923 3749 5730 7063 8280 9365 |
| 0330 1705 3045 4434 6530 7913 9238 | 0688 1929 3847 5795 7072 8282 9370 |
| 0374 1764 3302 4547 6584 7929 9756 | 0998 1976 3953 5983 7300 8336 9629 |
| 0402 1778 3352 4593 6624 8221 9804 | 1005 2358 4059 6060 7542 8576 9654 |
| 0437 1855 3469 4662 6670 8307 9826 | 1041 2417 4263 6138 7546 8637 9668 |
| 0446 1902 3619 4858 6877 8330 9839 | 1072 2508 4482 6166 7624 8728 9902 |
| 0599 2093 3796 5065 6913 8416 | 1221 2542 4545 6373 7723 8729 |
| 0908 2352 3945 5236 6940 8554 | 1472 2715 4741 6444 7800 8860 |
| 0935 2473 3977 5414 7007 8692 | 1585 2724 4763 6691 7916 8865 |
| 1027 2487 4061 5727 7142 8705 | 1600 2854 4920 6783 7917 8976 |
| 1170 2500 4115 6032 7200 8746 | 1621 2955 5024 6907 7995 9028 |

# రూ.50 కోట్లతో ప్రత్యేక డ్రైవ్

>>72 మున్సిపాలిటీలు ఉన్నట్లు తెలిపారు. 17 కార్పొరేషన్ల కమిషనర్లతో సమీక్షించి, వారికి స్పెషల్ డ్రైవ్ విషయంలో పలు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. జూలై 1వ తేదిన నగర పంచాయితీల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. నేడు కమిషనర్‌తో జరిగిన సమీక్షా సమావేశంలో మున్సిపల్ ప్రాంతాల్లో త్రాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకై పైపుల లీకేజీని 24 గంటల్లో అరికట్టాలని కాలువల్లో చెత్తా చెదారాన్ని జులై మాసాంతానికల్లా తొలగించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు త్రాగు నీరు అందించడంతో పాటు, ముగునీటి పారుదల పైపులు, ముగురు నీటిశుద్ధి ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీనికోసం ఏషియన్ ఇన్ ఫ్రాస్టక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా రూ.5,350 కోట్లు కేటాయించామన్నారు.

# డిఎస్ కన్నుమూత

>> పార్థివదేహాన్ని బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసానికి తరలించారు. డిఎస్‌కు ఇద్దరు కుమారులు, వారిలో చిన్నకుమారుడు ధర్మపురి అర్వింద్ ప్రస్తుతం బిజెపి తరఫున నిజామాబాద్ ఎంపీగా ఉన్నారు. పెద్దకుమారుడు సంజయ్ గతంలో నిజామాబాద్ మేయర్‌గా పనిచేశారు. డి.శ్రీనివాస్ రెండు సార్లు పిసిసి చీఫ్‌గా, ముగ్గురు సిఎంల వద్ద మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

**అధికార లాంఛనాలతో నేడు అంత్యక్రియలు**

నిజామాబాద్‌కు డిఎస్ పార్థివ దేహాన్ని తరలించారు. ఆదివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కాగా, డిఎస్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం నిజామాబాద్ వెళ్లనున్నారు.

# భవనాలకు 1575 ఎకరాలు

>> న్నారు. అమరావతిని రాజధానిగా సుస్థిరపరచాలని రైతులు కోరుతు న్నారు. ఆచరణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకొని, తన హయంలోనే అందరి ఆశలను నెరవూరస్తూ మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వాల్సిన బృహత్తర బాధ్యత మన ప్రభుత్వం భుజస్కందాలపై ఉంది. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అపార్ట్‌మెంట్లు 72శాతం, ఎన్జీవోల నివాస సముదాయాలు, 62శాతం గెజిటెడ్ అధికారుల క్వార్టర్లు 65శాతం మేరకు పూర్తయ్యాయి, ఇక్కడ మనం వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది. గతంలో మనంచేపట్టిన పనులు ఎక్కడ ఆగిపోయాయో గమనిస్తే మనం ప్రారంభించిన ఆయా డిపార్డుల అధికారుల, సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు అయిదేళ్లు నీటిలో నానుతున్నాయి. ఈనిర్మాణాల పటిష్టతకు సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపట్టాలి. ఈ అయిదేళ్లలో వీటిని పూర్తయేలా చూడాలన్నారు. ఇందుకోసం కాంట్రాక్టర్లుకు పెండింగ్ బిల్లుల చెల్లింపు, మొబిలై జేషన్ అడ్వాన్సులు, గడవు పొడిగింపు ప్రస్తుత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలా మళ్లీ టెండర్లు పిలవాలా అన్న అంశాలపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు.

పెండింగ్ భూ సేకరణ, ఈ ప్రాంతంలో రైతులకు కేటాయించిన ప్లాట్లు వాటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. అనంతరం భూములను సీఆర్డీఏ పరిధిలోకి చేర్చి, ముందుకు నడపాలనిఆదేశించారు. రాజధాని ప్రాంతంలో చేపట్టనున్న ప్రభుత్వ భవన సము దాయాలను నోటిఫై చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# పూర్తి స్థాయిలో ఎయిమ్స్ అభివృద్ధి

>> కోట్ల కేంద్ర నిధులతో ఎయిమ్స్ ఏర్పాటు అయ్యిందన్నారు. అప్పట్లో ఎయిమ్స్‌ను అభివృద్ధి చేయడంలో తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందన్నారు. ఎయిమ్స్ నిర్మాణానికి అవసరమైన భూములు, అనుమతులు ఇచ్చి నాటి తెలుగుదేశం ప్రభుత్వం వేగంగా పనులు పూర్తి చేసింది. అయితే 2019లో వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ ప్రతిష్టాత్మక సంస్థను సమస్యలు చుట్టుముట్టాయి. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన చేయూత ఇవ్వకపోవడం మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఎయిమ్స్ సమస్యల భారిన పడింది. ముఖ్యంగా తీవ్ర నీటి సమస్య పరిష్కారం కోసం తలపెట్టిన పైప్ లైన్ పనులుకూడా ఆగిపోయాయని తెలిపారు. రోజుకు 7ఎంఎల్‌డి నీరు అవసరం పడగా. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా కేవలం 2 ఎంఎల్‌డి నీరు మాత్రమే అందుబాటులో ఉంటుందని డైరెక్టర్ వివరించారు.

ఈ విషయంలో ఎటువంటి ఇబ్బంది పడవద్దని తమ ప్రభుత్వం ఎయిమ్స్ జాతీయ స్థాయిలోనే అత్యుత్తమ వైద్యసంస్థగా రూపొందించేందుకు సహకరిస్తామని సిఎం చంద్రబాబు ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్‌కు వాగ్దానం చేసారు. ఇప్పటికిప్పుడు తమ దృష్టిలో ఉంచిన మంచినీటి సరఫరా, స్థల సేకరణ వంటి సమస్యలపై దృష్టి పెట్టి చేస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 30-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
నవమి మ.12.20,
రేవతి ఉ.7.33,
వర్జ్యం రా.2.37-4.08,
దు.సా.5.04-5.57
రాహుకాలం : సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యం దాలుస్తాయి. ప్రముఖుల కలయిక. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. మిత్రుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**మిథునం:** ముఖ్యమైన పనులు ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. భూవివాదాలు పరిష్కరించుకుంటారు.

**సింహం:** బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** కొత్త మిత్రులు పరిచయమై సహాయసహకారాలు అందుతాయి. వాహన కొనుగోలు

**తుల :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** అనుకోని ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఎంతకష్టపడ్డా ఫలితం ఉండదు.

**ధనుస్సు:** నూతన వ్యాపారాలు చేపడతారు. ఆకస్మిక ధనలాభం. విద్యార్థులకు అనుకోనిఅవకాశాలు లభిస్తాయి.

**మకరం:** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** కొత్త ప్రయత్నాలు కలిసి వస్తాయి. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** ప్రయాణాలు లాభిస్తాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-6Pg3exHMNWJQE.qxd:30-6Pg3exHMNWJQE.qxd 01/01/01 7:33 AM Page 1



# 'విజిలెన్స్' విచారణ జరిపించాలి

## అలసత్వం, నిర్లక్ష్యం సహించేది లేదు

## జిజిహెచ్‌లో కాంట్రాక్టుల నిర్వహణ తీరుపై ఆగ్రహం

## విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని గుంటూరు జిల్లా కలెక్టర్‌కు ఆదేశం



శనివారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో పలువిభాగాలను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల ప్రాం గణంలో జరుగుతున్న నిర్మాణాలు, తదితర కాంట్రాక్టులపై విజిలెన్స్ విచారణ జరగాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్లశాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి సూచించారు. ఏ స్థాయిలోన తప్పు జరిగిందనేది వెలికి తీయాలన్నారు. ఆసుపత్రిలో సౌకర్యాలు, పార్కింగ్, సిటి స్కాన్ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. శనివారం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో గల సమావేశ మం దిరంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, అధికారులతో కేంద్ర మంత్రి పెమ్మ సాని సమావేశం అయ్యారు. కార్యక్రమంలో ముందుగా ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, క్యాజువాలిటీ, ఎంఆర్ఐ విభాగం, ఐసియు, అడ్వాన్స్ ఐసియు విభాగాలను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడి సౌకర్యాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డు రీస్ట్రక్చర్, ఈసిజీ యంత్రాల అదనపు అవసరాలను వైద్యులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురువైద్యులు మాట్లా డుతూ, పార్కింగ్ ప్రాంగణంవిస్తరించాలని, రోగుల రాకపోకలకు మార్గంసుగమంచేయాలని కోరారు.

**ఏడాదిగా మూలనబడ్డ సి.టి స్కాన్ యంత్రం : కేంద్ర మంత్రి విస్మయం:** సమావేశంలో భాగంగా పలు సౌకర్యాల గురించి మంత్రి మాట్లాడుతూ, సిటి స్కాన్ పనితీరుపై వైద్యులనుకేంద్ర సహాయ మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా గడచిన ఏడాది కాలంగా సిటి స్కాన్ పనిచేయటం లేదని, సంబంధిత వ్యక్తులకు సమాచారం అందించినా స్పందించటం లేదని సూపరిం టెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి పెమ్మసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది నుంచి సిటి స్కాన్ పనిచేయకపోతే, నేటికీ కారణాలు చెబు తున్న అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. తక్షణమే సిటి స్కాన్ యాంత్రాలకు మరమ్మతులు పూర్తి చేయించాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.

**ఆరకొర నిర్మాణాలు:** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మితమవుతున్న నిర్మాణాలకు సంబంధించి సమావేశంలో ఆయన అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్ భవనం నిర్మించాలని గతంలో నిర్ణయాలు జరిగాయి. అందుకు తగ్గట్టుగానే మాజీఎంపి గల్లా జయదేవ్, దాతల నిధులను సమకూర్చారు.. అయితే ఎన్నిక ఏళ్లు గడుస్తున్నా. ఆ నిర్మాణాలు నేటికీ పూర్తికాకపోవటంపై సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని విస్మయం వ్యక్తంచేశారు. అప్పటి డిపిఆర్‌లకు అనువుగా నిధులు విడుదలై ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవటం, అందుకు అధికారులు చెప్పిన సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవటంతో నిర్మాణాల కాంట్రాక్టులపై విజిలెన్స్ విచారణకు కలెక్టర్‌కు ఆయన ఆదేశించారు. తప్పుడ చేసింది నిజమే అయితే కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ స్థాయిలో తప్పు జరిగిందో పూర్తివివరాలను వెలికి తీయాలని కలెక్టర్‌కు కేంద్ర మంత్రి సూచించారు. హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీని త్వరలోనే ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఆధ్వర్యంలో జిజిహెచ్‌లో సౌకర్యాలలేమి, లోపాలు, సమస్యలపై విచారణ జరిపించాలని అధికారలకు స్పష్టం చేశారు.

**అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలు**

ప్రభుత్వా సుపత్రిలో సౌకర్యాల లేమి, నిర్వహణ లోపాలపై పలు పత్రికల్లో వచ్చిన కథనాలపై వైద్యాధి కారులను కేంద్ర మంత్రి ప్రశ్నించారు. ఏసీలు, రోగులకు ఉపయోగపడే లిఫ్టులు పనిచేయక పోవటం వంటి సమస్యలకు గల కారణాపై వివరాలు అడిగారు. తక్షణమే సమస్యలకు పరిష్కారంచూపాలని ఆదేశించారు. పలు ఘట నల్లో వైద్యులపై ఆసుపత్రి సిబ్బందిపై జరుగు తున్న దాడులను కూడా నియంత్రించాలన్నారు. అవసరమైతే భద్రతా సిబ్బందిని మరింత పెం చుకోవాలని సూచించారు. అలాగే మహాప్రస్థానం వాహనాలను రాత్రివేళలో కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరిన అధికారుల వినతులపై కేంద్ర మంత్రి పెమ్మసాని సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఎమ్మె ల్యేలు మొహమ్మద్ నశీర్, పిడుగురాళ్ల మాధవి, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్‌తోపాటు ఆసుపత్రి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగ్గురు ఐఎఎస్ అధికారులను జిఎడికి రిపోర్టు చేయాలని ఆదేశించిన ప్రభుత్వం

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ముగ్గురు అఖిలభారత సర్వీసు అధికారులను సాధారణపరిపాలన శాఖ(జీఏడీ)కు రిపోర్టు చేయాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో పలు ఆరోపణలు ఎదుర్కొన్న అధికారులపై చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దశల వారిగా చర్యలు చేపట్టింది. అప్పట్లో అత్యుత్సాహం చూపించిన అధికారులందరిపైన చర్యలుం టాయని ఆయన స్పష్టం చేసారు. ఇప్పటికే తాజా ప్రభుత్వం పలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై బదిలీ వేటువేసింది. పలువురు అధికారులను సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో మరో ముగ్గురు ఐఎఎస్ అధికారులకు తాజాగా జీఏడీకి రిపోర్టు చేయాలని కోరింది. పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఓఎస్డీ బి.అనిల్‌కుమార్, ఏపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషపన్ ఇన్కాప్ ఎండీ నీలకంఠారెడ్డి, సంప్రదాయేతర ఇంధన వనరులు కార్పొరేషన్ ఎండీ నందకిశోర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ ముగ్గురు వెంటనే జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇరిగేషన్, రెవెన్యూ పరిధిలోని మరోనలుగురు అధికారులను జీఏడీకి రిపోర్టు చేయాలనే దిశలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయనున్నట్లు సమాచారం.

# 1 నుండి ఇంజినీరింగ్ ప్రవేశాలు

## 19 నుండి రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్ధేశించిన ఎపి ఈఎపిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియ జులై 1నుండి ప్రారంభం అవుతుందని సాంకేతిక విద్యాశాఖ సంచాలకులు, ప్రవేశాలు కన్వీనర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ప్రక్రియను విద్యార్థులు జులై ఒకటి నుండి జులై ఏడవ తేదీ లోపు పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. జులై 4నుండి 10వ తేదీ వరకు సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఉంటుందని 8నుండి 12 వరకు 5రోజుల పాటు అప్షన్ల ఎంపిక పూర్తి చేసుకోవాలని కన్వీనర్ స్పష్టం చేశారు. ఇచ్చికాల మార్పుకు 13వ తేదీ నిర్దేశించామని 16వ తేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని తెలిపారు. సెల్ఫ్ జాయినింగ్, కళాశాలలో రిపోర్టింగ్ కోసం జులై 17నుండి 22 వరకు ఆరురోజుల పాటు అవకాశం ఉంటుందని అయితే జులై 19వ తేదీ నుండే తరగతులు ప్రారంభం అవుతాయని డాక్టర్ నవ్య వివరించారు. బి ఫార్మసీ అడ్మిషన్లకు సంబంధించి ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల కానుంది.

# సీనియర్ కాంగ్రెస్ నేత ధర్మపురి శ్రీనివాస్ మృతికి సిఎం చంద్రబాబు సహా పలువురి సంతాపం

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ కాంగ్రెస్ నేత,మాజీ ఎంపీ,ఉమ్మడి ఏపీ పీసీసీ చీఫ్ ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ధర్మపురి నిబద్ధత కలిగిన రాజకీయనాయకుడుని సీఎం చంద్రబాబు అన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి కొలసు పార్ధసారధి, పీసీసీ నాయకులు నరహరశెట్టి నరసింహరావు, సుంకర పద్మశ్రీ, మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్, మాజీ మంత్రి మల్లాది విష్ణు తదితరులు ధర్మపురి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు.

# మాజీ ఎంపి రమేష్ రాథోడ్ మృతికి సిఎం సంతాపం

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ మాజీ ఎంపి రమేష్ రాథోడ్ మృతిపట్ల ఎపి సిఎం చంద్రబాబునాయుడు సంతాపం తెలిపారు. రమేష్ రాథోడ్ అకాల మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. తెలుదేశం పార్టీతో రమేష్ రాథోడనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ఆదిలాబాద్ ఎంపీగా, జడ్పీచైర్మన్‌గా, ఖానాపూర్ ఎమ్మె ల్యేగా గిరిజన ప్రజలకు రమేష్ రాథోడ్ విశేష సేవలందించారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు సిఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తిరుమల సమాచారం

# గోవిందుని 'లడ్డూ'నాణ్యత పెంపునకు చర్యలు

## దిట్టం ప్రామాణిక విలువలతో తయారీ



నాణ్యమైన నెయ్యిని ఎలా తయారుచేస్తున్నారు, ఫుడ్‌సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా అగ్‌మార్క్, టిటిడి నిబంధనల మేరకు నెయ్యినాణ్యత తదితర అంశాలపై సూచనలు చేశారు. త్వరలో లడ్డూ నాణ్యత మరింత పెంచడానికి అవస రమైన నెయ్యి, ముడిపదార్థాలు సమకూర్చుకో వాలన్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనం తరు వాత అంతటి పవిత్రమైన లడ్డూ ప్రసాదం నాణ్యతపై కొంతకాలంగా భక్తుల నుండి విని పిస్తున్న విమర్శలకు చెక్‌పెట్టే దిశగా ఇఒ శ్యామ లరావు అడుగులు వేస్తున్నారు.

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాలు మరింత రుచిగా, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకో వాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికా రులను ఆదేశించారు. ఇందుకు మరింత నాణ్య మైన నెయ్యిని కొనుగోలుచేయాలని, కొనుగోలు చేసిన నెయ్యిని ప్రస్తుతం పరీక్షిస్తున్న విధంగా గాకుండా మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో ఎలా పరీక్షించాలి తదితర అంశాలపై, తీసుకోవాల్సి న మార్పులను తెలియజేయాలని నిపుణులను కోరారు. వారంరోజులక్రిందట వార్తదినపత్రికలో ప్రచురితమైన గోవిందుని 'లడ్డు'నాణ్యత మెరుగయ్యేనా!?జీడిపప్పు, ఎండుద్రాక్ష దిట్టం సరిచేస్తారా??"అనే ప్రత్యేక కథనంపై తరచూ ఇఒ శ్యామలరావు సమీక్షించారు. దీనిపై శనివారం మధ్యాహ్నం డైరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డి, సురేంద్రనాథ్ లడ్డూ నాణ్య త పెంచేందుకు ఎస్ఎస్ఐ నిబంధనల ప్రకారం

# తిరుమల ఆర్జితం ఇడిపి కార్యాలయంలో మంటలు

## ఏసి గ్యాస్‌లో లీకేజీ కారణమని నిర్ధారణ

## మంటలు అదుపుతో తప్పిన ప్రమాదం

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆర్జితసేవలకు సంబంధించి భక్తులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో జారీచేసే సేవాటిక్కెట్లు వివరాలు రికార్డుచేసే ఆర్జితం ఈడిపి కార్యాలయంలో శనివారం ఉదయం మంటలు వ్యాపించాయి. తిరుమలలో వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న ఈ కార్యాలయంలోని ఏసి కంప్రెజర్‌పైపునుండి మంటలు రేగడంతో ఫైర్‌అలారమ్ మోగింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలను అదుపుచేయడంతో కంప్యూటర్లకు పెద్దప్రమాదం తప్పింది. భక్తులకు కేటాయించిన, జారీచేసే అన్ని ఆర్జి తసేవలకు సంబంధించిన ఈడిపి కార్యాలయం ఉన్నచోట అకస్మాత్తుగా ఏసిలో మంటలు లేవడంతో ఆర్జితం కార్యాలయంలో కలకలం రేగింది. టిటిడిలో పలు అక్రమాలపై, ఇంజనీరింగ్ పనులకు సంబంధించిన నిధులు వ్యయంపై ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభా గం అధికారులు తనిఖీలుచేసి విచారణ చేపట్టిన సమయంలో ఈ మంటలు లేవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏదేని రికార్డులను కనిపించకుండా డాటాను దాచేయడానికి ఇలా చేశారా?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సంవత్సరాల క్రిందట నుండి పూర్తి సేవా టిక్కెట్‌వివరాలు, భక్తుల దర్శనాల సమాచారం ఈడిపిలో నిక్షిప్తమైంది. ప్రస్తుత తరుణంలో ఈడిపిలో మంటలు రేగడంమాత్రం సంచలనంగా మారింది. అయితే ఈ ఏసిలో మంటలుపై మాత్రం తిరుమల అగ్నిమాపకశాఖ అధికారులు పెద్ద ప్రమాదంలేదని, మంటలు అదుపు చేయడంతో రికార్డులు, డాటా సురక్షితమని తెలిపారు.

# తిరుమలలో విశాఖ శారదా పీఠంకు 30 సంవత్సరాలు స్థలంలీజు: టిటిడి

**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో మఠం నిర్మించడానికి విశాఖ శారదాపీఠంకు 5వేల చదరపు అడుగులు స్థలం టిటిడి లీజుకు ఇచ్చిందని టిటిడి పేర్కొంది. తిరుమలకు వచ్చే యాత్రికులకు సేవలందించేందుకు 2005 ఫిబ్రవరిలో 30 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వడానికి టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయించింది. శారదాపీఠం మఠం పక్కనే ఉన్న 4,817 చదరపు అడుగుల స్థలాన్ని మఠం అధికారులు వినియోగించుకుంటున్నారు. 2019లో ఈ అదనపు స్థలాన్ని క్రమబద్దీకరించి ,అదనపు గదులు నిర్మించడానికి అనుమతించబడిన అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైందని తెలిపింది. మఠంకు లీజుకు ఇవ్వబడిన స్థలం విషయంగా



ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయస్థానం హైకోర్టుపరిధిలో ఉందని టిటిడి పేర్కొంది.

# రేషన్ బియ్యం పంపిణీలో జరుగుతున్న లోపాలను సిఐడితో దర్యాప్తు చేయిస్తాం

## రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త :** కాకినాడ ఎంకరేజ్ పోర్ట్‌లో భాజీలలో లోడ్ అవుతున్న బ్రోకెన్ రైసును రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదలకు పంపిణీ చేయవలసిన రేషన్ బియ్యం పంపిణీలో జరుగుతున్న లోపాలను సిఐడితో దర్యాప్తు చేయిస్తామని దోషులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బ్రోకెన్ రైస్‌లో పిడిఎస్ రైస్‌ను ఏమైనా కలిపి రవాణా చేస్తున్నారా అని మంత్రి నాదెండ్ల పరిశీలించారు.

చంద్ర షిప్పింగ్ ఏజెన్సీ, హెచ్ 1 గోడౌన్ పరిశీలించారు. గోడౌన్‌లో స్టాక్ ఎంత ఉందని ప్రశ్నించగా స్టాక్ రిజిస్టార్ లేకపో వడంతో అధికారులపై మంత్రి నాదెండ్ల మండి పడ్డారు. ఈ రోజు ఎంకరేజ్ పోర్ట్‌లో ఎగుమతి అయ్యే బ్రోకెన్ రైస్ క్వాలిటీ చూస్తే దేశమే సిగ్గు పడేలా ఉందని ద్వారంపూడి కుటుంబం పోర్ట్‌ను ఆక్రమించి అన్యాయాలు చేస్తున్నారని ఇకపై వారి దోపిడీలు చెల్లవని హెచ్చరించారు. చంద్ర షిప్పింగ్ ఏజెన్సీ, హెచ్ 1 గోడౌన్ 5300 మెట్రిక్ టన్నులు సీజ్ చేశామన్నారు. ఎండి, జాయింట్ కలెక్టర్‌తో ఒక టీం వేస్తామని పేద ప్రజల కోసం ఖర్చు చేసే పిడిఎస్ రైస్ ఏ గోడౌన్‌లో ఉన్న తనిఖీలు చేసి సీజ్ చేస్తామని, పోర్ట్ అధికారులు అప్రమత్తం అవ్వాలని అందరూ కలిసి పనిచేయాలని సమగ్ర రిపోర్ట్ వచ్చిన తర్వాత ఈ కేసును సిఐడికి అప్పజెప్పుతామన్నారు. నూటికి నూరుశాతం వీరిపై క్రిమినల్ కేసులు పెడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.



శనివారం గోడౌన్‌లోని రేషన్ బియ్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

# బుర్రిపాలెంలో కేంద్రమంత్రి 'పెమ్మసాని'కి ఘన స్వాగతం

## డంపింగ్‌యార్డు సమస్యలపై స్థానికుల వినతి

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం తన స్వగ్రామం తెనాలికి సమీపంలోని బుర్రిపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఆత్మీయులను ఆయన కలుసు కున్నారు. తొలుత సంగంజాగర్లమూడి గ్రామం నుంచి బుర్రిపాలెం గ్రామం వరకు దారిపొడవునా 'కూటమి' నాయకులు స్వాగతం పలికారు. బుర్రి పాలెం రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డు వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మునిసిపల్ అధికారులను కేంద్రమంత్రి పెమ్మసాని సూచించారు. కాగా కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు తీసు కున్న తర్వాత తొలిసారిగా తన స్వగ్రామమైన బుర్రిపాలెం వెళ్తూ మార్గం మధ్యలో తండ్రి పెమ్మసాని సాంబశివరావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



శనివారం సాయంత్రం బుర్రిపాలెంకు సమీపంలో తన తండ్రి పెమ్మసాని సాంబశివరావు విగ్రహానికి నివాళులర్పించిన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

# సిఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై గుంటూరు జిల్లా కలెక్టర్ సమీక్ష

## పెనుమాకలో పింఛన్ల పంపిణీ అనంతరం ప్రజలతో సిఎం ముఖాముఖి



శనివారం రాత్రి అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడేపల్లి మండలం పెనుమాకలో జూలై1 తేదీన ఉదయం 6 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నందున అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శనివారం రాత్రి కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో సిఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెసి రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్, డిఆర్వో పెదినద రోజాలతో కలిసి అధికారులతోసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, జూలై 1వ తేదీ ఉదయం 6 గంటలకు తాడేపల్లి మండలం పెనుమాకలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు స్వయంగా పాల్గొననున్నారని తెలిపారు. అనంతరం జరిగే 'ప్రజావేదిక' కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులు, ప్రజలతో సిఎం ముఖాముఖీ మాట్లాడతారని అన్నారు. కార్యక్రమంలోపాల్గొనే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, మంచినీరు అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ్యఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖాధికారుల బందోబస్తు ఏర్పాట్లు, ఆర్అండ్‌బి అధికారులు బారికేడింగ్ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. నిరంతర విద్యుత్‌సరఫరా జరిగేట్టు విద్యుత్ శాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరూ తమకు కేటాయించిన విధులను తప్పకుండా పాటించి సిఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పి.శ్రీఖర్, పీడి డిఆర్డీఏ హరిహరనాథ్, సిపిఓ శేషశ్రీ, డిఇఒ శైలజ, డిఎస్ఓ కోమలి పద్మ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే మరికొన్ని రైళ్లు సెప్టెంబర్ దాకా పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 29 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న మరికొన్ని రైలు సర్వీసులను, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి అగర్తలకు బయల్దేరే నెంబర్07030 ఎక్స్‌ప్రెస్‌ను జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం అగర్తల నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07029 ఎక్స్‌ప్రెస్‌ను జులై 5 నుంచి అక్టోబర్ 4 వరకు, ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్ 07115 ఎక్స్‌ప్రెస్‌ను జులై 5 నుంచి సెప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారం జైపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07116 ఎక్స్‌ప్రెస్‌ను జులై 7 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతి శనివారం కాచిగూడ నుంచి లాల్‌ఘర్‌కు బయల్దేరే నెంబర్ 07053 ఎక్స్‌ప్రెస్‌ను జులై 6 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి మంగళశారం లాల్ ఘర్ ను ంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07054 ఎక్స్‌ప్రెస్‌ను జులై 9 నుంచి అక్టోబర్ 1 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి గోరఖ్ పూర్‌కు బయల్దేరే నెంబర్ 02575 ఎక్స్‌ప్రెస్ జులై 5 నుంచి సె ప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారం గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 02576 ఎక్స్‌ప్రెస్‌ను జులై7 నుంచి సెప్టెంబర్ 29 వరకు, ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రామనాథాపురంకు బయల్దేరే నెంబర్ 07695 ఎక్స్‌ప్రెస్‌ను జులై 3 నుంచి 17 వరకు, ప్రతి శుక్రవారం రామనాథపురం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07696 ఎక్స్‌ప్రెస్‌ను జులై 5 నుంచి 19 వరకు ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191 ఎక్స్‌ప్రెస్‌ను జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు, ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07192 ఎక్స్‌ప్రెస్‌ను జులై 3 నుంచి అక్టోబర్ 02 వరకు, ప్రతి శుక్రవారం నాందేడ్ నుంచి ఈరోడ్‌కు బయల్దేరే నెంబర్ 07189 ఎక్స్‌ప్రెస్‌ను జులై 05 నుంచి సెప్టెంబర్ 27 వరకు ప్రతి ఆదివారం ఈరోడ్ నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 07190 ఎక్స్‌ప్రెస్‌ను జులై 7 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్‌కోయిల్‌కు బయల్దేరే నెంబర్ 07435 ఎక్స్‌ప్రెస్‌ను జులై 5 నుంచి సెప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారం నాగర్ కో యిల్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07436 ఎక్స్‌ప్రెస్‌ను జులై7 నుంచి సెప్టెంబర్ 29 వరకు పొడిగించారు. ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి రాక్జువల్‌కు బయల్దేరే నెంబర్ 07051 ఎక్స్‌ప్రెస్‌ను జులై6 నుంచి సెప్టెంబర్ 28 వరకు, ప్రతి మంగళవారం రాక్జువల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07052 ఎక్స్‌ప్రెస్‌ను జులై9 నుంచి అక్టోబర్1 వరకు, ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రాక్జువల్‌కు బయల్దేరే నెంబర్ 07007 ఎక్స్‌ప్రెస్‌ను జులై 10 నుంచి సె ప్టెంబర్ 25 వరకు, ప్రతి శుక్రవారం రాక్జువల్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07008 ఎ క్స్‌ప్రెస్‌ను జులై 12 నుంచి సెప్టెంబర్ 27వరకు, ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి రాక్జువల్‌కు బయల్దేరే నెంబర్ 07005 ఎక్స్‌ప్రెస్‌ను జులై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు, ప్రతి గురువారం రాక్జువల్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07006 ఎక్స్‌ప్రెస్‌ను జులై 4 నుంచి అక్టోబర్ 3 వరకు, ప్రతి శనివారం సికింద్రాబాద్ నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07647 ఎక్స్‌ప్రెస్‌ను జులై 6 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి సోమవారం దానాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07648 ఎక్స్‌ప్రెస్‌ను జులై 8 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రతి శనివారం సికింద్రాబాద్ ను ంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07419 ఎ క్స్‌ప్రెస్‌ను జులై 6 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి సోమవారం దానాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07420 ఎక్స్‌ప్రెస్‌ను జులై 08 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం జాల్నా నుంచి ఛాప్రాకు బయల్దేరే నెంబర్ 07651 ఎక్స్‌ప్రెస్‌ను జులై 3 నుంచి సెప్టెంబర్ 25 వరకు సెప్టెంబర్ 27 వరకు, ప్రతి ఆదివారం సికింద్రాబాద్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 07031 ఎక్స్‌ప్రెస్‌ను జులై 7 నుంచి సెప్టెంబర్ 29 వరకు, ప్రతి మంగళవారం హజరత్ నిజాముద్దీన్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07032 ఎక్స్‌ప్రెస్‌ను జులై9 నుంచి అక్టోబర్ 1 వరకు, ప్రతి మంగళ, శనివారాల్లో సికింద్రాబాద్ నుంచి శాంత్రగచ్చికు బయల్దేరే నెంబర్ 07221 ఎక్స్‌ప్రెస్‌ను జులై2 నుంచి సెప్టెంబర్ 28 వంకు, ప్రతి బుధవారం, ఆదివారాల్లో శాంత్రగచ్చి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07222 ఎక్స్‌ప్రెస్‌ను జులై 3 నుంచి సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి షోలాపూర్‌కు బయల్దేరే నెంబర్ 01438 ఎక్స్‌ప్రెస్‌ను జులై5 నుంచి సెప్టెంబర్ 27 వరకు ప్రతి గురువారం షోలాపూర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 01437 ఎక్స్‌ప్రెస్‌ను జులై 4 నుంచి సెప్టెంబర్ 26వరకు పొడిగించామన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి: జిల్లా కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జూలై 1 నుండి మూడు రోజుల పాటు జిల్లాలో జరుపనున్న పర్యటనలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శని వారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షాన్ మో హన్ వివిశ శాఖల అధికారు ల తో ప్రత్యేక సమ న్వయ సమావేశం నిర్వ హించి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పర్య టనకు చేపట్ట వలసి న ఏర్పాట్లపై సమీక్షించారు. ఆయన మాట్లా డుతూ ఉప ముఖ్య మంత్రి జూలై 1 నుండి 3వ తేదీ వరకూ పిఠాపురం నియో జక వర్గం లోనూ, కాకినాడ లో నూ పర్యటిస్తారని తెలిపారు.


సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్
(భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రోత్సాహంతో)
15-A, సెక్టార్-07, ద్వారక, న్యూఢిల్లీ-110075
ప్రకటన సం: CCRT/11011/02/2024/03
విషయం : CCRT లో గ్రూప్-A ఉద్యోగాల నియామకం గురించి

సాంస్కృతిక వనరులు మరియు శిక్షణా కేంద్రం న్యూఢిల్లీలో క్రింద పేర్కొన్న ఉద్యోగాలకు అర్హత మరియు ఉద్దేశం వున్న అభ్యర్థుల నుండి డిప్యూటేషన్‌పై (సంక్షిప్త గడువు కాంట్రాక్ట్ కలిపి) CCRT నియామక నిబంధనల ప్రకారం దరఖాస్తులు కోరబడుతున్నవి. ఉద్యోగ ఖాళీల వివరాలు ఈ క్రింది విధంగా :-

| క్ర. సం. | ఉద్యోగం పేరు | ఉద్యోగాల సంఖ్య | పే లెవెల్ | నియామకం యొక్క పద్ధతి |
|---|---|---|---|---|
| 1. | డైరెక్టర్ | 01 | పే లెవెల్-12 (రూ.78,800-2,09,200) 7వ CPC ప్రకారం | డిప్యూటేషన్ (ISTC) |
| 2. | డిప్యూటీ డైరెక్టర్ (ఫైనాన్స్) | 01 | పే లెవెల్-11 (రూ.67,700-2,08,700) 7వ CPC ప్రకారం | |

గమనిక : తేది: 23-29 డిసెంబర్, 2023 ఎంప్లాయిమెంట్ న్యూస్‌లోని ప్రకటనకు స్పందించి ఈ కార్యాలయానికి డైరెక్టర్ ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకొన్న అభ్యర్థులు మళ్ళీ దరఖాస్తు పెట్టుకోనక్కర్లేదు.

వివరమైన ప్రకటన, నిర్దేశిత దరఖాస్తు నమూనా మరియు సాధారణ సూచనలు CCRT వెబ్‌సైట్ https://ccrtindia.gov.in/ పై అందుబాటులో ఉన్నాయి. మరియు ఆసక్తి గల/అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను నిర్దేశిత నమూనాలో సంబంధిత అన్ని డాక్యుమెంట్‌లతో దాఖలు చేయవచ్చును. సక్రమంగా నింపబడిన దరఖాస్తు ఫారాల స్వీకరణకు చివరి తేదీ ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులు. ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణకు వారాంతపు తేదీ వర్తిస్తుంది.

డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్),
CCRT, న్యూఢిల్లీ.
CBC 09127/12/0003/2425

దేశ వ్యాప్తంగా ఈసారి సాధారణ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ విభాగం వేసిన అంచనాలు తలకిందులయ్యాయి. ఐఎండీ ఆశించిన విధంగా రుతుపవనాలు ముందుకు కదలడంలేదు. దేశంలోని అన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించినా వాటిప్రభావం అంతంత మాత్రంగానే ఉంటోంది.దీంతో ఈనెలలో దేశ వ్యాప్తంగా సగటు వర్షపాతం ఐఎండీ అంచనాల కంటే 19శాతం తగ్గుతోంది. దేశంలో రుతుపవనాల మందగమనం కారణంగా వర్షపాతం లోటు కన్పిస్తోంది. ప్రతీ ఏటా జూన్‌లో నమోదయ్యే వర్షపాతంలో ఈసారి ఏకంగా 19 శాతం తగ్గుదల నమోదైంది. జూన్ 12 తర్వాతరుతుపవనాల మందగమనం కారణంగా దేశంలోని మొత్తం 36 సబ్ డివిజన్లలో ఏకంగా21చోట్ల వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉన్నట్లు ఐఎండి చెబుతోంది.జూన్ నెలలో నమోదవుతుందని భావించిన దీర్ఘకాలసగటు వర్షపాతం (ఎల్పీఏ)ను సాధారణం కంటేతక్కువగా అంటేఏకంగా 92శాతం తగ్గించుకోవాల్సి వచ్చింది. మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా వాతావరణ శాఖ తమ అంచనాలను మారుస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. జూన్‌లో దక్షిణ ద్వీపకల్పం, ఈశాన్యరాష్ట్రాల్లో భారీవర్షాలు కురుస్తాయని, వాయువ్య భారతదేశంలో సాధారణం కంటేకొంత తక్కువ వర్షపాతం ఉంటుందని అంచనా వేసిన ఐఎండి, రుతుపవనాలకు పురోగమనానికి అనుకూల పరిస్థితులు లేకపోవడతో వాటిని మార్చుకుంది. దీంతో ఇప్పటి వరకూ 19శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, పలుచోట్ల 47డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది.తూర్పు, ఈశాన్య భారతదేశంలో 16 శాతం,మధ్య భారతదేశంలో 23శాతం వర్షాలు నమోదయ్యాయి. దక్షిణ ద్వీపకల్పంలో మాత్రమే కాస్త అధికంగా ఉన్నట్లు ఐఎండి చెబుతోంది.తాజాగా వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి.

# ఖరీఫ్‌పై చిగురిస్తున్న ఆశలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఖరీఫ్ సీజనులో ముందస్తు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే వీటిని తల్లకిందులు చేస్తూ జూన్ నెల ప్రారంభంలో అడపాదడపా వర్షాలు పడినా, తదుపరి నెలాఖరు వరకూ మొహం చాటేశాయి. దీంతో తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడి ఖరీఫ్ సాగు ముందుకు సాగలేదు. వేసిన విత్తనాలు మొలకలు రాకపోగా, కొన్నిచోట్ల వచ్చిన వాటికి నీరు లేక ఎండిపోయాయి. అయితే అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తుండటంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. ఖరీఫ్ సీజన్ దేశవ్యాప్తంగా గత సంవత్సరం 124.69లక్షల హెక్టార్ల కంటే ఈ ఖరీఫ్ సీజనులో తగ్గుముఖం పట్టింది. తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ సీజను ప్రారంభమైనా నిన్నమొన్నటి వరకూ వర్షాలు లేకపోవడంతో సాగు ఒకింత వెనుకబడింది. అయితే రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్ సాగు వేగం అందుకుంది. నిన్న మొన్నటి వరకూ వర్షాల కోసం రైతన్నలు నిత్యం ఆకాశంవైపు ఎదురు చూశారు. మృగశిరకార్తె పోయి పదిరోజులు కావస్తున్నా వానలుపడక రైతులు తీవ్ర ఆందోళనలు చెందారు. ఈ సీజనులో ఈ నెలలో మూడు వారాల వరకూ లోటు వర్షపాతమే నమోదైంది. ఈ నెల మొదటి వారంలో కురిసిన తొలకరి వర్షాలకు కొన్ని జిల్లాల్లో రైతులు వరి,పత్తి, మొక్కజొన్న, పెసరతదితర పంటల సాగు మొదలు పెట్టారు. తర్వాత వానలు ముఖం చాటేయడం, మరో పక్క ఎండలు మండుతుండటంతో భూములు ఎండిపోయి విత్తనాలు మొలకెత్తే పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో గత 26 రోజులుగా ఒక్క చుక్క కూడా వర్షం కురవలేదు. దీంతో వరి నారుమళ్లు, పొలాల్లో వెదజల్లిన వరి విత్తనాలకు తేమ లేక కొన్ని మొలకలు రాకపోగా, వచ్చినవి ఎండిపోతున్నాయి. పలుప్రాంతాల్లో పొడి దుక్కిలోనే విత్తనాలు నాటగా, చిన్న వానలకు కొన్ని విత్తనాలు మొలకెత్తగా, దాదాపు 70 శాతంగింజలు భూమిలోనే పాడయ్యాయి. ఇక మొలకెత్తిన విత్తనాలు, నాటిన విత్తనాలను కాపాడుకునేందుకురైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు స్ప్రింక్లర్లు ఉపయోగిస్తుండగా, మరికొందరు బిందెలతో నీళ్ల చల్లుతున్నారు. అదును దాటితే విత్తనాలు మొలకెత్తడం కష్టమవుతుందని రైతాంగం ఒకింత మనస్థాపానికి గురైంది.వానాకాలంలో రుతుపవనాలు ముందుగానే వస్తాయనే ప్రచారం జరగడంతో పలు జిల్లాల్లో రైతులు ముందుగానే దుక్కిలు



దున్ని, వరి,పత్తి, మొక్కజొన్న తదితర విత్తులు పెట్టారు. కొందరు రైతులు ఈ నెల మొదటివారంలోనే పొడి దుక్కుల్లో విత్తనాలు నాటారు. ఇంకొందరు రైతులు చిన్నపాటి వర్షాలు పడగానే భూమి పూర్తిగా తడవక ముందే విత్తనాలు నాటారు. ఇందుకు రైతులు ఇప్పటికే ఎకరానికి దాదాపు 10వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. ఈ ఖరీఫ్ సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 1 కోటి 51 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందుకు దాదాపు 19.50లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుందని లెక్కకట్టింది. రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో అన్ని పంటల్లోకెల్లా ప్రధానంగా 80 శాతానికి పైగా వరి, పత్తిదేఅగ్రస్థానం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తం మీద 66లక్షల ఎకరాల్లో వరి నాట్లు, మరో 55 లక్షల ఎకరాల్లో పత్తి, 6 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేస్తారని అంచనాలు వేసింది. అలాగే కంది పంను 5.65 లక్షల ఎకరాలు, పెసర్లు 56 వేల ఎకరాలు, మినుములు 20 వేల ఎకరాలు, సోయాబీన్ 4.96 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. దీంతో వరి విత్తనాలకు సంబంధించి 16.50 లక్షల క్వింటాళ్లు, పత్తి విత్తనాలు 121 లక్షల ప్యాకెట్లను అందుబాటులో ఉంచింది. ఇక మొక్కజొన్న 48 వేల క్వింటాళ్లు అవసరం అవుతాయి. వీటితో పాటు ఆయిల్ పంట అయిన వేరుశనగ 23 వేల ఎకరాలు, నువ్వులు 500ఎకరాలు, కుసుమలు 3,500 ఎకరాల్లో సాగవుతుందని లెక్కవేసింది. అయితే మూడు రోజుల ముందు వరకూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల సాగు ఆశాజనకంగా సాగలేదు. వరంగల్, భూపాలపల్లి, రంగారెడ్డి మంచిర్యాల, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, కామారెడ్డి, నల్లగొండ తదితర జిల్లాల్లో క్రమేపీ వర్షాభావ పరిస్థితులుఎదురయ్యాయి. ఈ నెల ప్రారంభం నుండి మొన్నటి వరకూ రాష్ట్రంలోని 14 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. భూపాలపల్లి తదితర జిల్లాలో రోహిణీ కార్తెలో దాదాపు 15వేల రూపాయలు ఖర్చు చేసి పత్తి గింజలు నాటారు. గింజలు నాటి 10 రోజులు దాటినా వర్షాలు లేక పెట్టిన విత్తులు అక్కరకు రాకుండా పోయాయి. రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో ఈ నెలలో రెండు రోజుల క్రితం వరకూ అసలు వర్షం చినుకులే పడలేదు. అంతకు ముందు కురిసిన వర్షాలకు గ్రామాల్లో పత్తిని విస్తారంగా నాటారు. అయితే వర్షాలు కురియక భూమిలో తేమ లేక పత్తి, మొక్కజొన్న తదితర విత్తనాలు భూమిలోనే ఉండిపోయాయి. మొలిచిన మొలకలు వాడిపోయాయి. వరంగల్ తదితర జిల్లాల్లో వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో బావులు, చెరువులు, కుంటల వద్ద రైతులు వరి నారు పోశారు. అయితే వర్షాలు ముఖం చాటేయడంతో వరి నారు ఎండిపోతుండటంతో జీర్ణించుకోలేకపోతున్నారు. బిందెలతో నీళ్ల చల్లి వాటిని కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో వరి, వేరుశెనగ, సన్‌ఫ్లవర్, సోయాబీన్, మినుము తదితర పంటల సాగు అంతంత మాత్రంగానే జరిగింది అయితే ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా వానాకాలం సాగు జోరుగా సాగుతోంది. ఇప్పటి వరకూ 29 శాతం మేర సాగైంది. ఇప్పటి వరకూ 38లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో పోయిన ఏడాదితో పోలిస్తే ఈ ఖరీఫ్ సీజనులో సాగు దిగుబడితో పాటు, సాగు విస్తీర్ణం కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ చెబుతోంది. గతఏడాది కంటే ఈ సీజనులో మరో 4లక్షల ఎకరాల్లో అదనంగా సాగవుతుందని అంచనా. ఈ నేపథ్యంలోఈ ఖరీఫ్ సీజనులో మొత్తం 85.65 లక్షల ఎకరాల్లో పంటలు వేస్తారని, తద్వారా 167.15 లక్షల టన్నుల ఆహార ఉత్పత్తి జరుగుతుందని వ్యవసాయ శాఖ ఖరీఫ్ ప్రణాళికలో పేర్కొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ విరివిగా సాగు చేసే పంటల్లో వరిఒకటి. ఈసీజన్‌లో కూడా అధిక విస్తీర్ణంలో వరి సాగుచేస్తారని భావిస్తోంది.రాష్ట్రం మొత్తంమీద కనీసం 39 లక్షల ఎకరాలలో వరి సాగవుతుందని అంచనా. దీని ప్రకారం ఒక హెక్టారులో 5.470 కేజీల దిగుబడి పొందగలిగితే రాష్ట్రం మొత్తం 85.47 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి జరుగుతుందని లెక్క వేసింది. వరి పంటతో పాటు మిగిలిన పంటలకూ కూడా అధికారులు యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 24 రకాల పంటలకు ఈ యాక్షన్ ప్లాన్‌లో పొందుపరచగా, అన్ని వరి, గోధుమలు తదితర ఆహార ధాన్యాలు 50.05 లక్షల ఎకరాలలోను, నూనె గింజల పంటలు 16.45 లక్షల ఎకరాల్లో, 8.35 లక్షల ఎకరాల్లో తృణధాన్యాలు, 2.19 లక్షల హెక్టార్లలో చిరు ధాన్యాల పంట సాగు కానుంది. మిగిలిన పొగాకు, పత్తి తదితర వాణిజ్య పంటల సాగు 16.25 లక్షల ఎకరాల్లో జరగొచ్చని వ్యవసాయ శాఖ లెక్కలు వేసింది.

రాష్ట్రం

కర్ణాటక

# రెండో 'కృష్ణుడు' రెడీ!

**ఎ.వి.వి ప్రసాద్**

కన్నడ కాంగ్రెస్‌లో మళ్లీ కుర్చీలాట మొదలయింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ మధ్య ప్రచ్ఛన్నపోరు తీవ్రరూపం దాల్చినట్లుగానే కనిపిస్తోంది. లోక్‌సభకు జరిగిన ఎన్నికలు, ఫలితాల వేడి తగ్గడంతో రాష్ట్ర రాజకీయ వేడి మళ్లీ ఎక్కువవుతోంది. సిద్ధరామయ్య ఇక ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగి శివకుమార్‌కు పీఠం అప్పగించాలనే డిమాండ్ అధికమవడంతో దానిని దీటుగా ఎదుర్కొనడానికి సిద్దూవర్గం కూడా పాచికలు కదుపుతోంది. ప్రజా సమస్యలను పక్కనపెట్టి, కుర్చీకోసం వ్యూహ ప్రతి వ్యూహాలతోనే అగ్రనేతలు కాలం వెళ్లబుచ్చడంతో రాష్ట్రం అనేక సంక్షోభాలను ఎదుర్కొనవలసి వస్తోంది. ముఖ్యంగా మంచినీటి సమస్య బెంగళూరుతోపాటు రాష్ట్రమంతా తాండవిస్తున్నా అధికార గణం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శాంతిభద్రతల సమస్య, నిరుద్యోగం కూడా అధికమయ్యాయి. ప్రభుత్వంలోని అగ్రనేతలిద్దరు తమ ఉనికిని కాపాడుకొనే యత్నంలో ప్రజాసమస్యలను పూర్తిగా వదలివేశారనే అపవాదు అధికంగా వినిపిస్తోంది. సిఎం సీటు కాపాడుకొనేందుకు సిద్దరామయ్య, ఆ సీటులో తానుకూర్చొనేందుకు శివకుమార్ పావులు కదుపుతున్నారు. ఇద్దరు నేతలు 'హైకమాండ్'దే తుది నిర్ణయం అని చెబుతున్నా, ఆ నిర్ణయాన్ని ప్రభావితం చేయడానికి ఇద్దరూ విశ్వప్రయత్నం చేస్తున్నారు. తాజా లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌కు జాతీయ స్థాయిలో సీట్లు బాగా పెరగడంతో దాని వెనుక తన కృషి చాలా ఉన్నట్లు డికె చెప్పుకొంటున్నారు. ఆ విషయం అధిష్టానం కూడా గ్రహించిందనీ, తనకు న్యాయం చేయడానికి పార్టీ హైకమాండ్ త్వరలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకొన బోతున్నదనీ డికె ప్రచారం చేసుకుంటున్నారు. ఆయన వ్యూహాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు సిద్దరామయ్య కూడా ఓ కొత్త ప్రతిపాదన తెరపైకి తెచ్చారు. ఇటీవల హైకమాండ్ తనతో మాట్లాడినప్పుడు మరో ముగ్గురు డిప్యూటీ సిఎంలను నియమించుకొనడానికి అంగీకరించిందనీ, అందువల్ల అతి త్వరలో మరో ముగ్గురు డిప్యూటీ సిఎం లు కేబినెట్‌లోకి వస్తారనీ అంటున్నారు. అయితే డికె వ్యూహాన్ని తిప్పికొట్టడానికే సిద్దరామయ్య అటువంటి ప్రచారం చేస్తున్నారని కొందరంటున్నారు. రెండు రోజుల క్రితం బెంగళూరులో కెంపెగౌడ జయంతి ఘనంగా జరపడంతో వొక్క లిగలు కీలక పాత్రనే పోషించారు. డికె వొక్కళిగ వర్గానికి చెందిన వారు కావడంతో ఆ కార్యక్రమం లో వొక్కళిగ సామాజిక వర్గం వారంతా ఆయనకు పెద్దపీట వేసి 'డికె సిఎం కావా' లంటూ నినాదాలు చేశారు. సిద్దరామయ్య కుర్చీ దిగి, ఆ కుర్చీని డికెకు ఇవ్వాలని భారీగానే డిమాండ్లు వినిపించారు.



డికె శివకుమార్

దాని తో కర్ణాటక కాంగ్రెస్ కూడా రెండు వర్గాలుగా చీలిపోయినట్లు కనిపించింది. ప్రస్తుతం కర్ణాటకలో డికె ఒక్కరే డిప్యూటీ సిఎంగా ఉన్నారు. ఆయనతోపాటు లింగాయత్‌లకు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల నుంచి కూడా ఒక్కొక్కరు చొప్పున మరో ముగ్గురిని డి. సిఎంలుగా నియ మించాలని మంత్రి కెఎన్ రాజన్న అదే వేదికపై డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లో ఒకరికి ఒకే పోస్టు విధానం అమలులో ఉందనీ, దాని ప్రకారం డికె తన పిసిసి అధ్యక్ష పదవి వదులుకోవాలనీ, ఆ చోటులో కొత్త నేతను నియమించాలనీ డిమాండ్ చేశారు. డికెకు చెక్ పెట్టడానికి సిఎం సిద్దరామయ్య వర్గం బాహాటంగానే పావులు కదపడంతో విభేదాలు రచ్చకెక్కి ఏ నిముషంలో ఏం జరుగుతుందో! అనే అనుమానం అంతా వ్యక్తం చేస్తున్నారు. సిద్దరామయ్య సిఎం పదవిని వదులుకొని డికెకు అప్పగించాలని చెన్నగిరి ఎమ్మెల్యే బసవరాజు డిమాండ్ చేశారు. విశ్వ వొక్కళిగ మహా సంస్థాన మఠాధిపతి కుమార చంద్రశేఖరనాథ స్వామిజీ చేసిన మరో వ్యాఖ్య అగ్నిలో ఆజ్యం పోసినట్లు కావడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. కెంపెగౌడ జయంతి కార్యక్రమంలోనే స్వామిజీ కూడా మాట్లాడుతూ 'మన డికె ఇంకా సిఎం కాలేదు. మీరు తలచుకొంటే అయిపోతుంది' అని సిద్ధరామయ్యతో అనడం వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. దానికి వెంటనే సిద్దరామయ్య అందుకొని పార్టీ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే కాంగ్రెస్‌లో ఏదైనా జరుగుతుంది. స్వామిజీకి ఆ విషయం తెలియదు అనడంతో ఇరువర్గాల మధ్య మాటల తూటాలు పేలడం ఆరంభించాయి. స్వామిజీ అంటే అక్కడకు వచ్చిన అందరికి అపారమైన భక్తి ప్రపత్తులుండడంతో పైకి ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడలేకపోయారు. అయితే సిద్దరామయ్య వదనంలో మాత్రం ఆగ్రహం కట్టలు తెంచుకున్నట్లే కనిపించింది. అదే సమయంలో డికె పిసిసి పీఠం వదులుకోవాలనే డిమాండ్ కూడా అధికంగానే వినిపించింది. సిద్దరామయ్య గతంలో ఐదేళ్లు, ప్రస్తుతం యేడాదిన్నరగా అధికారంలో ఉన్నారు. డికె పిసిసి అధ్యక్షుడుగా కూడా ఉన్నందున ఆయన ఏదో ఒకటి వదులుకోవాలనే డిమాండ్ కూడా ఉంది. అయితే అధిష్టానం ఆశీస్సులు లభించడంతో రెండు పదవుల్లోను ఆయన కొనసాగుతున్నారు. యేడాదిన్నర క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం చక్కని మెజారిటీతో ఏర్పడినప్పుడు సిఎం పదవి కోసం సిద్దరామయ్య, డికె మధ్య గట్టిపోటీ ఏర్పడింది. ఒబిసి వర్గానికి చెందిన సిద్దూను అధిష్టానం ప్రకటించడంతో, డికె వర్గం అప్పటికి ఊరుకున్నా, ఇప్పుడు మళ్లీ అదే డిమాండ్‌ను లేవనెత్తింది. సిఎం మార్పు, కేబినెట్ మార్పులపై ఊహాగానాలు పెరిగిపోయాయి. కేబినెట్‌లో డికె కంటె సిద్దరామయ్యకు ఎక్కువ అనుచరగణం ఉండడంతో ఆయన తరచుగా అధిష్టానాన్ని సంప్రదిస్తూ తనకు అనుకూలమైన వాతావరణం పెంచుకుంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో డికె కీలకపాత్ర వహించడంతో ఆయనకు సిఎం సీటు ఇవ్వడానికే అధిష్టానం మొగ్గుచూపుతున్నదనీ, సిద్దరామయ్య కంటె డికె రాహుల్‌కు దగ్గరయ్యారనీ అందువల్ల అతి త్వరలోనే కన్నడ నాయకత్వం మార్పు తథ్యమనీ వినిపిస్తోంది. ఏమైనా కర్ణాటకలో తుఫాను ముందటి ప్రశాంతత నెలకొన్నట్లుగా కనిపిస్తోంది. ఎవరి వ్యూహం ఫలిస్తుందో చూడాలి.

విదేశం

బొలీవియా

# తిరుగుబాటు తిప్పికొట్టిన బొలీవియా!

**గన్ని మోహన్**

పోరాటాలు, తిరుగుబాట్లకు పుట్టిందిపేరుగా మారిన బొలీవియాలో మరోసారి తిరుగుబాటు జరిగింది. అయితే సాయుధ పోరాటంలో అధికారిక మిలిటరీ ఈ తిరుగుబాటును అణిచివేసింది. దక్షిణ అమెరికాదేశాల్లో చిన్నదైన అభివృద్ధి చెందుతున్న దేశంగా భాసిల్లుతున్న బొలీవియాలో తిరుగుబాటు అనేవి సహజంగానే మారిపోయాయి. మిలిటరీ, పౌరప్రభుత్వాలు నడిచిన బొలీవియాలో మొట్టమొ దటిసారి 1971లో అమెరికా సిఐఎ మద్దతుతో హుగోబాంజర్ మిలిటరీ ప్రభుత్వం ఏర్పాటుచేసారు. ఆనాటి జువాన్‌జోస్ టొర్రెస్ సోషలిస్టు ప్రభుత్వంస్థానంలో తిరుగుబాటు చేసి మిలిటరీ నియంతృత్వం అధికారంలోకి వచ్చింది. అతని హయాంలోనే లెక్కలేనన్ని అమాయక ప్రజల హత్యలు జరిగాయన్న ఆందోళనతో బాంజర్‌ను 1978లో పదవి నుంచి తొలగించారు.20ఏళ్ల తర్వాత ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యయుతంగా మళ్లీ బొలీవియా అధ్యక్షుడుగా వచ్చారు. ఆ తర్వాత 2006నుంచి ఈవో మోరెల్స్ అధ్యక్షతన వచ్చిన ప్రభుత్వం చెప్పుకోదగిన ఆర్థికవృద్ధి, రాజకీయ స్థిరత్వాన్ని సాధించింది. అయితే ప్రజలు అప్పటికీ ప్రజాస్వామ్యం లేదన్న భావనతోనే ఉన్నారు. ఐక్యరాజ్య సమితి, ఐఎంఎఫ్, నామ్, బ్యాంక్ ఆఫ్ దిసౌత్ వంటి వాటిలో సభ్యత్వం ఉన్న బొలీవియాలో గనులు, లిథియం, వ్యవసాయం, రాగి అన్నింటి కంటే కోకోసాగు విస్తారంగా ఉంటుంది. కొకైన్ ఉత్పత్తి 317మెట్రిక్ టన్నులవరకూ ఉంటుందని అంచనాలున్నాయి. మళ్లీ అదేస్థాయిలో దేశరాజధాని లాపాజ్‌లో సైనిక తిరుగుబాటు జరిగింది. అయితే ఆ కుట్రను సమర్థవంతంగా సైనికులు తిప్పికొట్టారు. తిరుగుబాటునేత సైనిక నాయకుడు జనరల్ జువాన్‌జోస్ జునిగాను అరెస్టుచేసారు. నగరంలోని మురిల్లో స్క్వేర్ ప్రాంతంలోకి సాయుధ వాహనాలు దళాలు దూసుకొచ్చాయి. తర్వాత సైనిక ప్రతిఘటనతో వెనక్కి మళ్లాయి. దీనితోప్రజలు సంబరాలు చేసుకున్నారు. బొలీవియన్ల ప్రాణాలను తీసే తిరుగుబాటు ప్రయత్నాలను ఎప్పటికీ అనుమతించబోమని శాంతియుత సహజీవనం కోరుతున్న బొలీవియాలో తిరుగుబాటు పదం అనేదే కనిపించకూడదంటూ ప్రసంగించారు. తిరుగుబాటుసైనిక నేత జనరల్ జునిగాను తొలగించి వెంటనే కొత్త మిలిటరి కమాండర్లను నియమించారు తిరుగుబాటునేత ఆయన అనుచరులపై నేరాభియోగాలు నమోదు చేస్తున్నట్లుకూడా లూయిస్ ఆర్సే ప్రకటించారు. వాస్తవానికి పాలనాపరంగా బొలీవియా ప్రభుత్వం బలహీనంగానే ఉంది. ఇతరులు మిలిటరీ చర్యలతోకాకపోయినా రాజకీయాలతో అయినా అర్సే ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తుంటారు.



జువాన్‌జోస్ జునిగా


అన్నింటికంటే బొలీవియా వామపక్షనేత మాజీ అధ్యక్షుడైన ఎవో మోరెల్స్ మద్దతుపైనే ఆర్సే ఎక్కువ ఆధారపడాల్సిన అనివార్య పరిస్థితులు అక్కడ ఉన్నాయి. అంతేకాకుండా మోరెల్స్ కూడా తిరుగుబాటు కుట్రలకు ముగింపు పలకాలని కోరుతూ వీధుల్లోకి రావాలని తన మద్దతు దారులకు మోరెల్స్ పిలుపునిచ్చారు. దీనితో అర్సేకు కొంతమేరఊరట లభించింది. బొలీవియా మాజీనాయకుడు జినిన్ అనెజ్‌తో పాటు రాజకీయ ఖైదీలను విడుదల చేయాలన్న డిమాండ్‌తో సహా జనరల్‌జునిగా కుట్రలకు వ్యతిరేకంగా ప్రజాప్రదర్శనలు చేయాలని ప్రజలు వీధుల్లోకివచ్చి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పిలుపు నివ్వడంతో బొలీవియాకు మరోసారి తిరుగుబాటు సమస్యతప్పింది. మురిల్లో స్క్వేర్‌ను చుట్టుముట్టిన తర్వాత తిరుగుబాటు నేత దేశాన్ని ఒక ఉన్నతవర్గం ఆక్రమించింది. దుర్మార్గులు దేశాన్ని నాశనంచేసారని, మళ్లీ మేం మా మాతృభూమిని స్వాధీనం చేసుకుంటున్నామంటూ ప్రకటించారు. వచ్చేఏడాదిఎన్నికల్లో మోరెల్స్ మళ్లీ పోటీచేస్తే అరెస్టుతప్పదని కూడా జునిగా హెచ్చరించారు. అయితే ఆయన ప్రకటించిన కొద్దిక్షణాల్లోనే ప్రభుత్వ సైన్యం తిరుగుబాటును అణిచివేసి జునిగానను అదుపులోకి తీసుకుంది. గతంలో మిత్రులుగా ఉన్న ఆర్సే మోరెల్స్ ఇటీవలికాలంలో ఎదురుకాకపోయినా తాజాగా జరిగిన సైనిక తిరుగుబాటును మాత్రం ఇద్దరూ సంయుక్తంగా ఖండించడం విశేషం.2019లో ఎన్నికల్లో ఫలితాలను తారుమారు చేసారన్న అభియోగంతో సైనికాధికారులు అధ్యక్షుడుగా ఉన్నమోరెల్స్‌ను బలవంతంగా పదవీచ్యుతుడిని చేసి మెక్సికోకు పంపించేసారు. ఎవో మోరెల్స్ 2005లో అధికారంలోకి వచ్చేంతవరకూ కూడా రాజకీయ అస్థిరత ఉన్నదేశాల్లో బొలీవియా ఒకటిగా కొనసాగింది. మోరెల్స్ అధికారంలోకి వచ్చాక రాజకీయ స్థిరత్వం వచ్చింది. దక్షిణ అమెరికాలోరెండో పేదదేశంగాను, ప్రపంచదేశాల్లో 27వపెద్దదేశంగా ఉన్న బొలీవియాకు సరిహద్దుల్లో బ్రెజిల్, పరాగ్వే, అర్జెంటీనా, చిలీ, పెరూ దేశాలున్నాయి. పశ్చిమ భాగంలో అత్యంత ఎత్తయిన ఆండెస్ పర్వతశ్రేణులు కనిపిస్తాయి. 93శాతం జనాభా క్రైస్తవ మతం స్వీకరిస్తారు. 81శాతం కేథలిక్కులు, 12శాతం ఇతర క్రైస్తవ మతాలతో ఉన్నారు మరో 6.5శాతంమందికి ఎలాంటి మతం లేదు. మిశ్ర మంగా కొనసాగుతున్నారు. 1825లోనే స్పెయిన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన బొలీవియా 1847లో స్వతంత్ర దేశంగా గుర్తింపునకు వచ్చింది. ప్రస్తుతం2009 ఫిబ్రవరినుంచి ప్రత్యేక రాజ్యాంగంతో నడుస్తోంది. జనాభా పరంగా 122 కోట్ల మందికిమాత్రమే పరిమితమైన దేశజిడిపి 47బిలి యన్ డాలర్లుగాఉంటే తలసరి ఆదాయం కూడా 3857డాలర్లుగా ఉంది. ఒకవిధంగా అభివృద్ధి చెందుతున్న దేశంగానే చెప్పవచ్చు. అయితే ఆ దేశాన్ని స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తర్వాత కూడా తిరుగుబాట్లు చుట్టుముట్టాయి. స్వతంత్ర దేశంగా భాసిల్లుతున్న బొలీవియాలో తిరుగుబాటును సమర్థవంతంగా అణిచివేసినఎవో మోరెల్స్ భవిష్యత్తులో ప్రజల మద్దతును మరింతగా కూడగట్టుకోవడంతోపాటు సైనిక దళాలపై మరింత పట్టుసాధించకపోతే భవిష్యత్తులోమరిన్ని తిరుగుబాట్లు తప్పవనే ప్రస్తుత తిరుగుబాటు సంకేతాలు పంపించిందని చెప్పుకోవాల్సిందే.

# విద్యావ్యవస్థ బలోపేతంపై ప్రభుత్వం దృష్టి సారించాలి



బోరెడ్డి అయోధ్యరెడ్డి

స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో అక్షరాస్యత 12శాతం మాత్రమే. దేశం అన్నిరంగాల్లో వృద్ధి సాధించాలంటే విద్య అత్యంత అవశ్యకమని నాటి నేతలు భావించి దేశవ్యాప్తంగా విస్తృతంగా పాఠశాలలు నెలకొల్పారు. కాలక్రమేణా ప్రైవేట్ రంగంలో కూడావిపరీతంగా పాఠశాలలు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు సైతం విద్యవిలువలు గుర్తించి తమ పిల్లలను విద్యావంతులుగా చేయాలనే సంకల్పంతో ముందడుగు వేయడంతో నేటికీ దేశవ్యాప్తంగా అక్షరాస్యత 77శాతానికి చేరింది. కానీ ఈ విషయంలో తెలంగాణ ఇంకా వెనుకబడే ఉంది. తెలంగాణలో ప్రస్తుతం అక్షరాస్యత శాతం 66.54గా ఉంది. కనుకనే ఇటీవల అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాస్యతను మరింత పెంచడంపై దృష్టి సారించింది. ప్రాథమిక స్థాయిలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి అనేక కార్యక్రమాలను చేపట్టింది. జూన్ నెలలో ప్రారంభమైన విద్యాసంవత్సరంలో విద్యార్థులను పాఠశాలలకు భారీగా ఆకర్షించడానికి ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ప్రైవేట్ పాఠశాలలో చేరితే యాభైవేల నుంచి లక్షన్నర వరకు ఖర్చవుతుందని కనుక మీ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్చి ఈడబ్బును మీ పిల్లల ఉన్నత చదువుకు పొదుపు చేయండని ప్రచారం చేశారు. ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్, ఆరోగ్య పరీక్షలు, ఉదయం రాగిజావ, మధ్యాహ్నం భోజనం, డిజిటల్ తరగతి గదుల సౌకర్యం వంటి వాటిని పోస్టర్లుగా ముద్రించి ప్రచారం చేశారు. పాఠశాలలు తెరిచిన రోజే పిల్లలకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. మొదటి రోజే 21,19,439 మంది విద్యార్థులకు ఒక జత యూనిఫామ్‌ను అందించారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు 1,11,97,976 నోట్ బుక్స్‌ను సిద్ధం చేశారు. ఈసంవత్సరం 25,80,291 మంది విద్యార్థులకు 1,50,17,812 పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. 1నుంచి 5వ తరగతి చదివే 10,09,464 మంది విద్యార్థులకు వర్క్‌బుక్స్ అందించనున్నారు. ప్రభుత్వ పరిధిలో నడిచే సర్కారు, లోకల్‌బడి, ఎయిడెడ్, వివిధ మేనేజ్‌మెంట్ల పరిధిలోని గురుకులాలు, కేజీబివిలు, మోడల్ స్కూళ్లలోని వారందరికీ వీటినేప్రభుత్వం అందించింది. పాఠశాలల ప్రారంభం రోజే యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలన్నీ అందించడంతో విద్యార్థులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలోనూ విద్యాసంవత్సరం ముగిసిపోతున్నా పాఠ్యపుస్తకాలు అందించని పరిస్థితి నెలకొన్నది. ఈ యూనిఫామ్స్ కుట్టే బాధ్యతలను ఈసారి ప్రభుత్వం మహిళ సంఘాలకు అప్పగించింది. దీని ద్వారా సుమారు 30వేల సంఘాలకు ఉపాధి లభించింది. ఈ విద్యాసంవత్సరంలో పాఠశాలల పునఃప్రారంభం పండుగ వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. పలు ప్రభుత్వపాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న రీతిలో విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థులకు బొట్టుపెట్టి పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఆహ్వానించారు. పునః ప్రారంభం సందర్భంగా వివిధ జిల్లాల్లో ప్రభుత్వ బడులను మామిడి తోరణాలు, అరిటాకులతో ముస్తాబుచేశారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు ఎక్కువ సంఖ్యలో ఆహ్వానించడం కోసం ప్రభుత్వం పాఠశాలలో పండుగ వాతావరణం కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వ పాఠశాలలకు హాజరై వారు స్వయంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ అందచేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఒకే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలలను, విద్యార్థులు రావడం లేదన్న కారణంతో మూసివేయవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలను మూసివేస్తే అనేకమంది పేద పిల్లలు విద్యకు దూరమవుతారన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల భవనాలను పునర్నిర్మించేందుకు రూ.2వేల కోట్లతో పనులను ప్రారంభించినట్లు ఆయనతెలిపారు. అదే విధంగా విద్యార్థుల ఆరోగ్యా



న్ని కాపాడటం కోసం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్కూల్ పిల్లలకు నులిపురుగుల నివారణకు పాఠశాలల్లో మాత్రలు పంపిణీ చేశారు. స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ లేని కారణంగా గతంలో అనేక ప్రమాదాలు జరిగాయి. కనుక దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో పాఠశాల బస్సులకు రవాణా శాఖ అధికారులు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించారు. ఫిట్‌నెస్ లేని అనేక బస్సులను సీజ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అరకొర వసతులు, అద్దె భవనాలు, శిథిలావస్థలో కొనసాగుతున్న గురుకులాల స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం సమీకృత గురుకులాల విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సాధారణ గురుకులాలన్నింటినీ ఒకే చోట ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఈ గురుకులాలను ఏర్పాటు చేయనున్నది. ఒక్కొక్కటిసుమారు 20 నుంచి 25 ఎకరాల్లో దాదాపు 22 కోట్లతో కార్పొరేట్ తరహాలోభవనాలనునిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. జీ ప్లస్ 3 అంతస్తుల్లో తరగతి గదులు, జీప్లస్ 3 అంతస్తులతో మరో భవనంలో కల్చరల్ సెంటర్, జీ ప్లస్ 8అంతస్తుల్లో హాస్టల్ మెస్సు, క్రీడామైదానం సహా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగించేలా ఈ భవన సముదాయాలను నిర్మించనున్నారు. ఈ విధంగా గురుకులాలు నిర్మిస్తే ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు ధీటైన పాఠశాలలు నెలకొని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదవర్గాలకు 200యూనిట్ల దాకా ఉచిత విద్యుత్ అందిస్తున్నది. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య, వైద్య సంస్థలన్నింటికీ త్వరలో ఉచితవిద్యుత్ అందించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్నిప్రభుత్వ పాఠశాలలతో పాటు జూనియర్ కాలేజీలు, ఐటిఐలు, డిగ్రీ, పీజీ కాలేజీలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, విశ్వవిద్యాలయాలు, గురుకులాలు, హాస్టళ్లకు కూడా ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కారణంగా స్కూళ్లకు విద్యుత్ బిల్లులు కట్టే భారం తగ్గిపోతుంది. ఉచితంగా కరెంట్ ఇవ్వడంవలన విద్యాలయాల్లో కంప్యూటర్ తరగతులు, క్లాస్ రూమ్‌లలో విద్యార్థులకు ఫ్యాన్లు, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలు కల్పించే అవకాశం కలుగుతుంది. పాఠశాల విద్యను బలోపేతం చేయడంలో భాగంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం మెగా డిఎస్సీ 2024నోటిఫికేషన్‌ను గత మార్చిలో ప్రభుత్వం విడుదల చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 11,062 టీచర్‌పోస్టుల భర్తీ కోసం డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క డిఎస్సీ నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేయలేదు. ఒక్క టీచర్‌పోస్టు కూడా భర్తీ చేయలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిరుద్యోగులు డిఎస్సీపై భారీగాఆశలు పెట్టుకున్నారని, వాటిని సాకారం చేద్దామన్నారు. ప్రతీపాఠశాలకు ఉపాధ్యాయులు, ప్రతీ తరగతికి 35 మంది విద్యార్థులే లక్ష్యంగా పనిచేయాలనే విద్యాశాఖను ఆయనకోరారు. రెండు దశాబ్దాలుగా ప్రమోషన్ల కోసంఎదురుచూస్తున్న టీచర్లకలనుకాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది. రాష్ట్రచరిత్రలో ఎన్నడూలేనివిధంగా పెద్దసంఖ్యలో ప్రమోషన్లను రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లోని చట్టపరమైన సమస్యలను పరిష్కరించి 10,851 మందికి పదోన్నతులు కల్పించింది. ఈ నిర్ణయం తాము మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి కారణమవుతుందని టీచర్లు తెలుపుతున్నారు. పేదింటి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. లేకపోతే వారు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నది. వారు విద్యకుదూరమైతే సమాజంలో మరింత వెనుకబడిపోయే ప్రమాదమున్నది. పిల్లలు స్కూళ్లకు దూరమైతే ఎన్నటికీ వృద్ధిలోకి వచ్చే అవకాశం ఉండదు. కనుక ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, మంచి తరగతి గదులు, పౌష్టికాహారం వంటి సౌకర్యాలు కల్పిస్తూ పిల్లలనుబడిబాట పట్టించవచ్చనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నది. దీని కారణంగా పేద పిల్లలు మరింత నాణ్యమైన విద్యను నేర్చుకునే అవకాశం కలుగుతుంది.

june30MN 5 PG -BZZZZZ.qxd:june30MN 5 PG -BZZZZZ.qxd 01/01/01 8:55 AM Page 1



విజయవాడ వార్త



## అలరించిన సప్తస్వరాల భక్తి గీతాలాపన



గుంటూరు కల్చరల్, జూన్ 29, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై శనివారం సాయంత్రం విశ్వశాంతి ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారి భక్తి సంగీత విభావరీ ప్రేక్షకులను ఆలరించింది. తొలుత ఆలయ అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాయనీ గాయకులు గాదె రత్నారెడ్డి, పెళ్లూరు కృష్ణారావు, ఎం. ఘనశ్యామ్, బి.ఎస్. పోతురాజు, ఎం. నాగేశ్వరరావు, రవికిరణ్, సన్‌సన్ శ్రీనివాస్, విజయలక్ష్మి, వెంకటరమణలు తమ గాత్రధారణలో సినీ, భక్తి గీతాలను శ్రావ్యంగా ఆలాపించారు. తబలపై బాలాజి, కీబోర్డుపై ఆదాము, ప్యాడ్స్‌పై రాజు చక్కటి వాయిద్య సహకారం అందించారు. సంస్థ కార్యదర్శి ఆట్ల



శనివారం గుంటూరు జిజిహెచ్‌ను పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని, చిత్రంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యేలు నశీర్, మాధవి తదితరులు

# ఇకపై నెలనెలా రూ.4వేల పింఛన్

### -ఎన్నికల సమయంలో పింఛన్‌దారులను క్షోభపెట్టిన అప్పటి వైకాపా ప్రభుత్వం
### -దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా జూలై 1వ తేదీన రూ.4,408 కోట్ల పింఛన్ల పంపిణీ
### -రాష్ట్రంలోని పింఛన్‌దారులకు సిఎం చంద్రబాబు బహిరంగ లేఖ

అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో పింఛన్ల లబ్దిదారులకు సిఎం చంద్రబాబునాయుడు శనివారం బహిరంగ లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. మీ అందరి మద్దతుతో మీకు అండగా నిలిచి...మీ సంక్షేమం చూసేందుకు ప్రజా ప్రభుత్వం ఏర్పాటైందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏ ఆశలు, ఆకాంక్షలతో అయితే మీరు ఓట్లు వేసి గెలిపించారో వాటిని నెరవేర్చటమే తక్షణ, ప్రథమ కర్తవ్యంగా మీ ఈ ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇందులో భాగంగా మ్యానిఫెస్టోలో చెప్పినట్టు పింఛన్ ఒకేసారి రూ.1000 పెంచి, ఇకపై నెలనెలా రూ.4వేలు ఇస్తున్నామని తెలిపారు. అలాగే దివ్యాంగులకు రూ.3వేలకు పెంచి, ఇక నుంచి రూ.6వేలు ఇస్తున్నామని చెప్పటానికి తాను చాలా సంతోషిస్తున్నానని చంద్రబాబు తన బహిరంగలేఖలో పేర్కొన్నారు. రాష్ట్వవ్యాప్తంగా 28 వార్గాలకు చెందిన 65,18,496 మంది పింఛన్ లబ్దిదారులకు జూలై 1వ తేదీ నుంచే పెంచిన పింఛన్లు ఇంటి ఇద్దనే అందిస్తున్నామని తెలిపారు. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ.. మీ సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచే మీకు మంచి చేసే నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో వికృత రాజకీయాల కోసం, నాటి అధికార పక్షం మిమ్మల్ని పింఛన్ విషయంలో ఎంతో క్షోభ పెట్టిందన్నారు. ఆ మూడు నెలలపాటు మీరు పింఛన్ అందుకోవటానికి పడిన కష్టాలు చూసి నేను చలించిపోయానని పేర్కొన్నారు. మండుటెండలో, వడగాల్పుల మధ్య మీరు పడిన అగచాట్లు చూసి.. ఏప్రిల్ నెల నుంచే పింఛన్ పెంపును వర్తింపజేస్తానని మాటిచ్చారు. అందులో భాగంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు కూడా ఈ పెంపును వర్తింపజేసి మీకు అందిస్తున్నామని తెలిపారు. మూడు నెలలకు పెంచిన రూ.3వేలు, జూలై నెల పింఛన్ రూ.4వేలు కలిపి మొత్తం రూ.7,000 మీ ఇంటికి తెచ్చి ఇస్తున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు. పింఛన్ల పెంపు పట్ల ప్రభుత్వంపై ఇకపై నెలకు అదనంగా రూ.819 కోట్ల భారం పడుతుందన్నారు. గడిచిన మూడు నెలలకు పెంచిన పింఛన్ ఇస్తాను. అన్న హామీని నెరవేర్చేందుకు మరో రూ.1650 కోట్లుఅదనంగా ఖర్చుచేస్తున్నామని తెలిపారు. మీ శ్రేయస్సు కోసం ఆలోచించే మీ ప్రజా ప్రభుత్వం.. దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా జూలై 1వ తేదీన రూ.4,408 కోట్లను పింఛన్ల రూపంలో మీకు అందిస్తోందని తెలిపారు. సంక్షేమ పాలకుడు, సామాజిక పింఛన్ విధానానికి ఆద్యుడు అయిన ఎన్టీఆర్‌పేరుతో ఎన్టీఆర్ భరోసీ సామాజిక పింఛన్లు.. ఇకపై మీ ఇంటి వద్దకే పంపిణీ చేయబడతాయని అన్నారు. పెరిగిన పింఛన్లతో మీకు ఆర్థిక స్వావలంబన, భరోసా లభిస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు. మీరు, మీ కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తూ మీకు ఎపుడూ మంచి చేయాలని చూసే ఈ ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించమని కోరుతున్నానని సిఎం చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.



శనివారం సాయంత్రం సిఎం చంద్రబాబును కలిసి వినతిపత్రాలు అందజేస్తున్న ప్రజలు



సిఎం చంద్రబాబుకు తన సమస్య చెబుతున్న మహిళ

## ప్రమాదంలో తండ్రి, కొడుకుల మృతి

నందిగామ, జూన్ 29, ప్రభాతవార్త: ప్రమాదంలో తండ్రి కొడుకులు ఒక్క సారిగా మృతి చెందిన ఘటన నందిగామ మండల పరిధిలోని ఐతవరం గ్రామ శనివారం అర్ధరాత్రి జరిగినది. సేకరించిన సమాచారం మేరకు మండల పరిధిలోని రైతుల గ్రామంలో వద్ద పెద్ద శబ్దం రావడంతో ఇంట్లో నిద్రిస్తున్న తండ్రి కొడుకులు రోడ్డు మీదకు వచ్చి ఏం జరిగిందని చూస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని గమనించిన అదే గ్రామానికి చెందిన వ్యక్తి కంచికచర్ల మండలం కీసర గ్రామంలో ఉన్నటువంటి టోల్ ప్లాజా పెట్రోలింగ్ సూపర్వైజర్ గా విధులు నిర్వహించే సంకురామరాజు లారీ రోడ్డుకడ్డంగా ఉండటం వల్ల ప్లాజాకి సమాచారం తెలిపేందుకు లారీ ముందు నుంచుని టోల్ ప్లాజాకి ఫోన్ చేస్తున్న సమయంలో యాక్సిడెంట్ అయిన లారీని వెనకనుంచి కంటైనర్ బలంగా ఢీ కొట్టింది. అదే సమయంలో లారీ ఎదురుగా ఉన్న తండ్రి కొడుకులు మీద అక్కడికక్కడే సంకు రామ రాజుతోపాటు తండ్రి సంకుమాధవరావు కూడా మృతి చెందారు. ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచిన తండ్రి కొడుకులు ఒకేసారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు ఆ గ్రామం అంతా విషాదం అలుముకున్నది.



## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ

నందిగామ, జూన్ 29, ప్రభాతవార్త: మృతుల కుటుంబాలకు టిడిపి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలియజేశారు. తెల్లవారుజామున మృతి చెందిన టీడీపీ క్రియాశీల కార్యకర్తలు సంకు రామరాజు, సంకు మాధవరావుల కుటుంబ సభ్యులను నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం పరామర్శించారు. రాత్రి ఐతవరం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామరాజు, మాధవరావుల భౌతికకాయలను నందిగామ మార్చురీ నందు సందర్శించి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి, మనోధైర్యాన్ని ఎమ్మెల్యే కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక, మండల తెదేపా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## లోక్‌అదాలత్‌లో పలు కేసుల పరిష్కారం

నందిగామ, జూన్ 29, ప్రభాతవార్త: కేసులనుత్వరతి గతిన పరిష్కరించుకునేందుకు ఈ లోక ఆదాలతు ఎంతగానో దోహదపడతాయని సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ రాజ్యం శనివారం పేర్కొన్నారు. లోక్ అదాలత్ లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ ఇరు వర్గాలకు పరిష్కార కాని పలుకేసులు ఈ లోక అదాలతు ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆమె అన్నారు. లోక్ అదాలత్ వలన ప్రశాంత వాతావరణంలో ఇరు వార్గల వారు రాజు చేసుకుంటే సమయం, ఖర్చులు, ఇరు వర్గాల మధ్య సత్యంబంధాలు మెరుగుపడతాయిన జడ్జీలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతురావు జిల్లా కోర్టు గవర్నమెంట్ లీడర్ దర్శి అర్జున్ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెం నారాయణరావు బండి మల్లికార్జునరావు మాజీ ఏజీపే బొందల పాటి రామకృష్ణ షేక్ సైదా, కొమ్మినేని మౌళేశ్వరరావు, మండల న్యాయ సేవాధికారి సంస్థ క్లర్క్ శివాని తరితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## ఏఓఐలో చికిత్స విజయవంతం

విజయవాడ, జూన్ 29, ప్రభాతవార్త : గుంటూరుకు చెందిన 42ఏళ్ళ మహిళ తీవ్రస్థాయి రొమ్ము క్యాన్సర్‌తో తమను సంప్రదించగా విజయవంతంగా చికిత్సనందించినట్లు ఏఓఐ మంగళగిరిలోని అమెరికన్ అంకాలజి ఇన్స్టిట్యూట్ (ఏఓఐ) మెడికల్ అంకాలజిస్ట్ డా సృజన జోగా, ఆర్పివోవో మహేందర్‌రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించారు. రోగి ప్రస్తుతం అడ్జువాంట్ రేడియేషన్ థెరపీని అందిస్తున్నామన్నారు.

## నేడు మద్దలమ్మ తల్లి వరద పాశం



కంచికచర్ల ,జూన్ 29, ప్రభాతవార్త: కంచికచర్ల మండల పరిధిలోని గొట్టుముక్కల అడవిలో వేంచేసి ఉన్న వర్ష ప్రధాయిని శ్రీ మద్దులమ్మ తల్లికి ఆదివారం మధ్యాహ్నం వరద పాశం మరియు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా కంచికచర్ల ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ముద్దులమ్మ తల్లికి వరద పాశం పోస్తే వెంటనే వర్షాలు కురుస్తాయని ఈ ప్రాంత ప్రజల నమ్మకం. అందుకే గొట్టుముక్కల గ్రామ ప్రజల ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మద్దులమ్మ తల్లికి వరద పాశం పోస్తున్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వాహణకు ఇందుకోసం శనివారం ట్రాక్టర్లతో కొండపైకి సామాన్లను ఆలయనిర్వాహకులు తరలించారు. ఈ కార్యక్రమానికి ఆదివారం వేలాదిగా భక్తులు తరలివచ్చి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని అనంతరం అన్నదాన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగినది.

## 'కూటమి' విజయంతో ఆంజనేయ స్వామి ఆలయం దాకా పాదయాత్ర

కంచికచర్ల ,జూన్ 29, ప్రభాతవార్త: కూటమి సభ్యులు మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయం సాధించడంతో కంచికచర్ల మండల పరిధిలోని గని ఆత్కూరు తెదేపా ఆధ్వర్యంలో గని ఆత్కూరు నుంచి పరిటాల ఆంజనేయ స్వామి గుడి వరకు పెద్ద ఎత్తున తెదేపా నాయకులు కార్యకర్త పాటు మహిళలు పాదయాత్రను శనివారం సందర్భంగా మహిళలు మ్రొక్కులు చెల్లించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని



నందిగామ శాసనసభ్యులుగా తంగిరాల సౌమ్య విజయం సాధించాలని ఎన్నికల ముందు మ్రొక్కుకున్న మహిళలు నేడు గని ఆత్కూరు గ్రామం నుండి పాదయాత్రగా బయలుదేరి వెళ్లి కొత్తపేట గ్రామంలో దేవాలయాలలో విశేష పూజలు నిర్వహించి భారీ ర్యాలీతో ఆంజనేయ స్వామి గుడి వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు. ఎంపీటీసీ సభ్యులు వెంపరాల వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్ షేక్ ఇబ్రహీం, ఉప సర్పంచ్ మూరకొండ ఏడుకొండలు వెంపరాల అంజి షేక్ ఇమాంసా, గుదే నరేష్, పొన్నం లక్ష్మణ, భాస్కరరావు, విప్పర్ల ఆంజనేయులు, అంజలి, రజనీ, మూరకొండ పాప వెంపరాల శివమ్మ, దొండపాటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 'వత్సవాయి జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి కృషి'


వత్సవాయి, జూన్ 29, ప్రభాతవార్త: వత్సవాయి జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధికి విశేష కృషి జరుగుతుందని రాష్ట్ర తెలుగుదేవం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్ తెలిపారు. శనివారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య మాజీ మంత్రి నెట్టేం రఘురాంతో కలిసి జయప్రద ఫౌండేషన్ మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ పునరుద్ధరణ విద్యార్థులకు మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు తాను ఇదే స్కూల్లో పూర్వ విద్యార్థిని అని, గతంలో పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షునిగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. ఇకపై కూడా ఈ స్కూల్ విద్యార్థులకు అవసరమయ్యే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. జయప్రద ఫౌండేషన్ ఎండి గౌతమి సరోజ సీఈవో చాముండేశ్వరి అమరా హాస్పటల్ ఎండి డాక్టర్ గవర్నేని రమాదేవి రోటరీ క్లబ్ లేడీస్ క్లబ్ ఆఫ్ ఇండియా, రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన కళ్లజోళ్లు పంపిణీ చేశారు. హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయలు అశోక్, ప్రవాస భారతీయులు చిరుమామిళ్ల రాంబాబు వడ్లమూడి రాంబాబు, పెద్ది రామారావు తదితరులు పాల్గొన్నారు.



## లబ్దిదారుల ఇళ్లవద్దే పింఛన్ల పంపిణీ

ఎ కొండూరు, జూన్ 29, ప్రభాతవార్త : సిఎం చంద్రబాబు జులై 1న తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో సిఎం చంద్రబాబు స్వయంగా లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్‌లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెన్షన్‌ల పంపిణీకి రంగం సిద్దం చేశారు.

## ఎంఎస్ఎంఈలకు సన్మానం



విజయవాడ, జూన్ 29, ప్రభాతవార్త : అంతర్జాతీయ ఎంఎస్ఎంఇ దినోత్సవం సందర్భంగా ఏపి వ్యాప్తంగా 250 మంది ఎంఎస్ఎంఇలను యాక్సిస్‌బ్యాంక్ సన్మానించింది. గుంటూరు, విజయవాడ, విశాఖ, తిరుపతి, కాకినాడ, నెల్లూరు, కర్నూలు, రాజమండ్రి, అమలాపురం, అనంతపురం తదితర ప్రదేశాల్లో యాక్సిస్‌బ్యాంక్ శాఖల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ అర్నికా దీక్షిత్ పాల్గొన్నారు.

## విద్యార్థి తేజేశ్వర్‌కు రూ.కోటి ఆరవై లక్షలు రివార్డు



విజయవాడ, జూన్ 29, ప్రభాతవార్త : ఐఐటి అడ్వాన్స్ 2024 ఫలితాల్లో అత్యంత ప్రతిభను కనబర్చిన విద్యార్ధులకు విజయవాడ ఫిట్జి కళాశాల రివార్డులను అందించింది ఇందులో భాగంగా శనివారం విజయవాడ కళాశాల క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపి ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న విద్యార్థులకు ఈ రివార్డులు అందించారు. ఈ సందర్భంగా దేశస్థాయిలో 8వ ర్యాంక్ సాధించిన కోదూరు తేజేశ్వర్‌కు రు.1కోటి 60 లక్షల రివార్డును అందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పిన్నెపు రమేష్‌బాబు, అధ్యాపకబృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగాలపాడులో పారిశుద్ధ్యం అధ్వానం

నందిగామ, జూన్ 29, ప్రభాతవార్త: నందిగామ మండలం లింగాలపాడు గ్రామంలో పారిశుద్యం అధ్యాన్నంగా వుంది. ముఖ్యంగా హరిజనవాడలో మండల పరిషత్ పాఠశాల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా వున్నాయి. రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు, గేదెలు కట్టి వేయడంతో దుర్వాసన వెదజల్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డయేరియా విజృంభిస్తున్నందున నందిగామ ప్రజలు అవస్థలు పడుతున్నారు. నందిగామ మండలంలో పలు గ్రామాలలో పారిశుద్యం ఆధ్వాన్నంగా వుంది. గ్రామాలలో పారిశుద్యం అధ్వాన్నంగా వున్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదు.



## ఎన్‌హెచ్-30పై కళేబరాలతో దుర్గంధం

ఎ కొండూరు, జూన్ 29, ప్రభాతవార్త : విజయవాడ-తిరువూరు జాతీయ రహదారిపై ఎ కొండూరు మండలం కంభంపాడు, జీళ్లకుంట, గోపాలపురం గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన (గేదెల) పశు కళేబరాలు కుళ్లిపోయి దుర్గందం వెదజలుతుండడంతో పలువురు ప్రయాణీకులు ద్విచక్రవాహనదారులు సైక్లిస్టులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ రహదారిపై తరచూ రాత్రి సమయాల్లో జాతీయ రహదారిపై సంచరించే ఒక్కోటి లక్ష ఖరీదు చేసే గేదెలను వాహనదారులు ఢీకొట్టి వెళుతుండంతో కళేబరాలను సంబంధిత మైలవరం మండలం బాడవ ఎన్‌హెచ్-30 టోల్ ప్లాజా అధికారులు నిర్వాహణ బాధ్యతరాహిత్యం వల్ల రహదారిపై పశు కళేబరాలు కుళ్లిపోయి దుర్గందం వెదజల్లుతున్నా తొలగించకపోవడం ఎన్‌హెచ్-30 టోల్‌ప్లాజా అధికారులు ప్రతిరోజు టోల్‌ఫీజు ఫాస్ట్‌ట్రాక్ పేరుతో వేలాది రూపాయలు వాహనదారుల నుండి ప్రతిరోజు ముక్కుపిండి వసూలు చేస్తూ రహదారి నిర్వాహణ విషయంలో ఏమాత్రం పనులు చేరకుండా కళేబరాలను తొలగించకపోవడాన్ని ఈ ప్రాంత ప్రజలు అధికారులను ఆక్షేపించారు. ఇకనైనా ఈ జాతీయ రహదారి విస్తరణ పనులు నిలిచిన రామచంద్రాపురం గ్రామంలో అలాగే అస్థవ్యస్త నిర్వాహణ పనులపై నిర్లక్ష్య అధికారులపై చర్యలు తీసుకొని తమ కష్టాలను ఇబ్బందులను తొగించాలని ఈ ప్రాంత ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్‌కు ఎన్‌హెచ్-30 విజయవాడ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.



## ధ్వంసమైన కట్టలేరు బ్రిడ్జి పరిశీలన

గంపలగూడెం, జూన్ 29, ప్రభాతవార్త : గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు ధ్వంసమైన బ్రిడ్జి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కట్టలేరు బ్రిడ్జి నిర్మాణం చేపడతానని ప్రగల్బాలు పలికి కట్టలేరు కట్టకుండానే పాతళంలోకి కట్టకట్టుకుపోయిందన్నారు. అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనుల ప్రారంబానికి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.



## హ్యుమన్‌రైట్స్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా ఏపి ఆత్మీయ సమ్మేళన సభ

విజయవాడ, జూన్ 29, ప్రభాతవార్త : హ్యుమన్‌రైట్స్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మీయ సమ్మేళన సభ విజయవాడలో నిర్వహించారు. ఏపి జనరల్ సెక్రటరీ రంగయ్యనాయుడు మాట్లాడుతూ మా సంస్థలో జాయిన్ అవ్వడానికి రు.500 ఫీజు వుంటుందని, సభ్యత్వం పొందినవారికి గుర్తింపు కార్డు ఇస్తామన్నారు. బ్యాంక్‌లోన్లు కావాలన్నా, ఆరోగ్య సమస్యలు ఎదురైనా మా హ్యుమన్‌రైట్స్ కౌన్సెల్ సహాయ పడుతుందన్నారు. డిసెంబర్ 10న మానవహక్కుల గురించి సదస్సును విజయవాడలో నిర్వహిస్తామన్నారు. ఏపి పొలిటికల్ ప్రొటెక్షన్ ప్రెసిడెంట్ ఎస్‌వి కోటేశ్వరరావు, సెక్రటరీ వై రంగారావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## తండ్రిగా నా కల నెరవేరింది: కోసూరు

విజయవాడ, జూన్ 29, ప్రభాతవార్త : ఒక తండ్రిగా నా కల నెరవేరిందని కోసూరు జాహ్నవి తండ్రి కోసూరు కోటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. శనివారం విజయవాడ వెలగపూడి లా కాలేజ్‌లో లా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్‌లో లా డిగ్రీ పూర్తి చేసుకున్న కోసూరు జాహ్నవి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హైకోర్టు జడ్జి జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ చేతుల మీదుగా పట్టాను అందుకున్నారు.



## మహానగరాలకు ధీటుగా డయాగ్నోస్టిక్స్



విజయవాడ, జూన్ 29, ప్రభాతవార్త: మహానగరాలకు ధీటుగా, డయాగ్నోస్టిక్స్ సేవలందించేందుకు నీజెన్ డయాగ్నోస్టిక్స్ రూపుదిద్దుకుంటుందని సంస్థ ఎండి డా రామ్ ప్రకాష్ తెలిపారు. విజయవాడలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 30న ఆదివారం విజయవాడ ప్రకాశంరోడ్డులో పవర్ మెక్ ప్రాజెక్ట్ సిఎండి సజ్జా కిషోర్‌బాబు, రెయిన్‌బో హాస్పటల్ సిఎండి రమేష్ కంచర్ల ప్రారంభిస్తారన్నారు.

june30MN 6 PG -GNTfffffffff.qxd:june30MN 6 PG -GNTfffffffff.qxd 01/01/01 8:07 AM Page 1



## వినుకొండ పట్టణాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే జీవి



వినుకొండ, జూన్ 29,(ప్రభాతవార్త): వినుకొండ పట్టణాన్ని అభివృద్ధి పదంలో నడిపించి రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో చైర్మన్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే జీ.వీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. 29 అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. అనంతరం ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ పట్టణ శాశ్వత తాగునీటి పథకానికి రూ. 161 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని తదనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా కక్షతో నిర్లక్ష్యంగా వ్యవహరించి పథకం పూర్తి చేయకపోవడంతో నేటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పథకం పూర్తి చేసి శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. నాడు ఎన్ఎస్పిలో 22 ఎకరాలు మున్సిపాలిటీకి అప్పగిస్తే ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధి చేయకుండా అసత్య వాగ్దానాలతో ప్రజలను మోసం చేశారన్నారు. తనపై ఎంతో నమ్మకంతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన వినుకొండ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్ని విధాలుగా పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. 146 జీవో ప్రకారం ఎన్ఎస్పి స్థలంలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. పుర ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. పారిశుధ్యం మెరుగ్గా ఉండాలని, దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పట్టణంలో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేని డంపింగ్‌యార్డును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యుత్ లో ఓల్టేజీ సమస్య, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి సమస్యలపై అధికారులు త్వరితగతిన తగు చర్యలు తీసుకుని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని అందరు కలిసి వినుకొండ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గరం జడ్పీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



ఈపూరు, జూన్29,(ప్రభాతవార్త): ఈపూరు మండలం బొగ్గరం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల 60 వసంతాల వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'అనర్హుల పించన్లు తొలగించాలి'



వినుకొండ, జూన్ 29,(ప్రభాతవార్త): మండలంలోని అనర్హుల పింఛన్లు తొలగించాలని మండల తెదేపా అధ్యక్షులు మడినేని ఆంజనేయులు నాయకత్వంలో తెదేపా నాయకులు మండల అభివృద్ధి అధికారి వినతిపత్రం అందజేశారు. మండలంలో సుమారు 700 మంది అర్హత లేకపోయినా దొంగ సర్టిఫికెట్లు ఏర్పాటు చేసుకొని గత వైకాపా ప్రభుత్వంలో పొందారన్నారు. అనర్హులను గుర్తించి తొలగించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మక్కెన కొండలు, బ్రహ్మం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఫాదర్, ప్రిన్సిపాల్‌కు అభినందన

కారంపూడి, జూన్ 29 ప్రభాతవార్త: కారంపూడి స్థానిక సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నూతన బాధ్యతలు చేపట్టిన రెవరెండ్ ఫాదర్ అనిల్‌కుమార్, ప్రిన్సిపల్ బి.నోమను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం అభినందనలు తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరంలో పాఠశాల అభివృద్ధికి కృషి చేసి మంచి ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. కారంపూడి సెయింట్ జాన్స్ స్కూల్ బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని ఫాదర్ అనిల్‌కుమార్ అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు నిత్యం అందుబాటులో ఉంటూ పాఠశాలకు మంచి గుర్తింపు తెస్తామని అన్నారు. ప్రిన్సిపల్ బి.నోమను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫొటో రైటప్: 3కెపిడి29.జెపీజీ : బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

## సాగర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



విజయపురిసౌత్, జూన్ 29 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ పోలీసు స్టేషన్ పరిధిలో కృష్ణానదిపై కొత్తవంతెన ఏపీ వైపు నుంచి 4వ పిల్లర్ పక్కన తక్కువ నీరు గల గుంతలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వెలుగుచూసింది. సుమారు 65-70 ఏళ్ల వయసుగల వ్యక్తి రెండు కాళ్లు విరిగిపోయి పడి ఉన్నాడు. శరీరంపై ముదురు ఆకుపచ్చ రంగు టీషర్టు, నీలిరంగు కాఫీ రంగు గళ్ల లుంగీ, కాఫీ రంగు యువరాజ్ కంపెనీకి చెందిన ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడు. మెడకు తెల్లని కట్టు కట్టబడి ఉంది. శవం ఆచూకీ తెలిసిన వారు నాగార్జునసాగర్ ఎస్సై 9440900884, నాగార్జునసాగర్ పోలీసు స్టేషన్ 08642 278219, మాచర్ల రూరల్ సీఐ 9440796229 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## శ్రీశైలంకు టీడీపీ కార్యకర్తల సైకిల్ యాత్ర



మాచర్ల, జూన్ 29 ప్రభాతవార్త: మాచర్ల పట్టణం నుంచి శ్రీశైలంకు టీడీపీ కార్యకర్తలు కంభంపాటి చంటి, గోపవరపు కేశవ, గాడిపర్తి సాయిలు సైకిల్ యాత్ర చేపట్టారు. వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మొక్కుకున్నట్లు చెప్పారు. బ్రహ్మానందరెడ్డి 33318 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడంతో పాటు చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. అందుకే మొక్కు తీర్చుకునేందుకు సైకిల్ యాత్ర చేపట్టామన్నారు. పట్టణంలోని రింగురోడ్డు సమీపంలో గల ఆంజనేయస్వామి ఆలయం నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు సాగుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా మెగా డీఎస్సీ, పింఛన్ పెంపు, స్కిల్ డెవలప్‌మెంట్‌లపై ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకాలు చేశారన్నారు. మాచర్ల మంచి రోజులు వచ్చాయని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. టీడీపీ కార్యకర్తలు చేపట్టిన సైకిల్ యాత్ర విజయవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డయేరియాపై అధికారులకు అవగాహన సదస్సు

సత్తెనపల్లి, జూన్ 29 ప్రభాతవార్త : మున్సిపల్ కార్యాలయంలో శనివారం డయేరియాపై అధికారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. మున్సిపల్ డిఈ మధుసూదనరావు ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. డయేరియా రాకుండా తీసుకోవాల్సిన చర్యలను అధికారులు వివరించారు. అదే విధంగా డయేరియాను నిర్మూలించేందుకు అవలంభించాల్సిన పద్ధతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మసింగ్ శాస్త్రీ, డాక్టర్ ఎం.డి.ఆసియా, డాక్టర్ భానుప్రకాష్, మండలస్థాయి అధికారులు ఎ.శ్రీనివాసరావు, రాఘవేంద్రరావు, సాగర్, ప్రమీల, గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

## 'లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు అంతిమతీర్పు'

సత్తెనపల్లి, జూన్ 29 ప్రభాతవార్త : లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు అంతిమతీర్పు అని సత్తెనపల్లి సివిల్ జడ్జి నాగ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను న్యాయస్థానాల ఆవరణలో నిర్వహించారు. మొత్తం మూడు బెంచీలుగా నిర్ణయించారు. సి.హెచ్. వెంకట నాగ శ్రీనివాసరావు, తౌషిద్‌హుస్సేన్, మహ్మద్ గౌస్‌లు మూడు బెంచీలకు సంబంధించి తీర్పులను ప్రకటించారు. వారితో పాటు కక్షిదారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## 'ఆశ్రమ ఆస్థుల అక్రమ రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోవాలి'

సత్తెనపల్లి, జూన్ 29 ప్రభాతవార్త : ఆశ్రమ ఆస్థుల అక్రమ రిజిస్ట్రేషన్‌లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆశ్రమ బాధ్యులు కోరారు. శనివారం వారు తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో సిఎం చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందజేశారు. 1939లో దాతలు ఆశ్రమానికి ఇచ్చిన స్థలంలో కొంతమంది రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 48 సెంట్లు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. అంతేగాక ఆశ్రమ బాధ్యులపై వారు దాడులకు పాల్పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి న్యాయం చేయాలని వేద పాఠశాల విద్యార్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఆర్టీసీ బస్టాండ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు ఆకస్మిక తనిఖీ



నరసరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త : ఆర్టీసీ బస్టాండ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ ఆవరణలోని అపరిశుభ్రమైన వాతావరణం, అధ్వాన్నమైన పరిస్థితులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్టాండ్ ఆవరణ ఇంత దారుణంగా ఉంటే ప్రయాణికులు ఏ విధంగా వినియోగించుకుంటారని ఆర్టీసీ అధికారులను ప్రశ్నించారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు బస్టాండ్ ఆవరణ మొత్తం బురదమయంగా మారిందన్నారు. దుర్వాసనతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికే తాము నాలుగు సార్లు బస్టాండ్ ఆవరణను పరిశీలన చేశానన్నారు. స్వయంగా తానే బస్టాండ్‌లోని కాలువలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేస్తున్న పెట్రోల్ బంక్‌కు సంబంధించిన అనుమతులను ప్రభుత్వం రద్దు చేస్తుందన్నారు. వైకాపా పాలనలో వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. ప్రజా పరిపాలనకు అధికారులు తమవంతు సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం బత్తుల వీరాస్వామి, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**టిడిపి రాష్ట్ర బిసి అధ్యక్షునికి ఎమ్మెల్యే సత్కారం...**

తెలుగుదేశంపార్టీ రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాస యాదవ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సత్కరించారు. తెలుగుదేశం పార్టీలో బిసిలకు ఇచ్చే ప్రాధాన్యతను శ్రీనివాసరావు నియామకం తెలియజేస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలను సాధిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## విద్యావ్యవస్థను సరైన గాడిలో పెట్టనున్న 'కూటమి' ప్రభుత్వం



నరసరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త : విద్యా వ్యవస్థను సరైన దిశలో తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో నడిపిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని తిలక్ మున్సిపల్ హైస్కూల్‌ను ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులను కలిసి వారితో ముచ్చటించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రిజిస్ట్రర్‌లు చెక్ చేసి హాజరు శాతాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. గత పాలకులు కనీసం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను సైతం భర్తీ చేయలేదన్నారు. గత ప్రభుత్వ విధానాల వలన పూర్తిగా విద్యావ్యవస్థ కుంటుపడిందన్నారు. విద్యావ్యవస్థ బాగుపడాలని సిఎం నారా చంద్రబాబునాయుడు ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను భర్తీ చేసేందుకు ఇప్పటికే మెగా డిఎస్సీపై సంతకం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్కూళ్ళకు కొత్త వెలుగులు తీసుకువచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**టిడిపి శ్రేణులపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు...**

టిడిపి శ్రేణులపై వైకాపా వారు దాడి చేయడాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఖండించారు. దాడిలో గాయపడిన కుంపటి రవిని ఆయన హాస్పటల్‌లో పరామర్శించారు. దాడుల సంస్కృతిని ఉపేక్షించేది లేదన్నారు. వైకాపా నాయకులు పద్ధతులు మార్చుకోవాలన్నారు. దౌర్జన్యాలను, దాడులను నమ్ముకున్న వైకాపాకు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా వారి వైఖరి మారడం లేదని ఈ సందర్భంగా తెలిపారు. దాడి విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్ళి నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

## వైద్య ఆరోగ్యశాఖా మంత్రికి వినతి



నరసరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రిని శనివారం రాష్ట్ర బెలియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ వైద్యశాలలకు సంబంధించిన వివిధ అంశాలను వారిరువురు మంత్రితో చర్చించారు. ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేయడంతో పాటు గత ప్రభుత్వ హయాంలో ఆగినటువంటి ఆరోగ్యశ్రీ బిల్లులను విడుదల చేయాలన్నారు. గాడితప్పిన వైద్యఆరోగ్యశాఖను సక్రమంగా నడిపించాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వపరంగా ఆరోగ్యశాఖ తీసుకోవాల్సిన చర్యలను చేపట్టాలన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్యసేవ ద్వారా మెరుగైన వైద్యసేవలు అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్‌లు కోరారు.

## డిజిపిని కలిసిన జనసేన ఇన్‌ఛార్జి జిలానీ



నరసరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును శనివారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలుతో పాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఉన్నారు. డిజిపితో వారు కొద్దిసేపు సమావేశమయ్యారు. అనంతరం సయ్యద్ జిలానీ మాట్లాడుతూ రాష్ట్ర డిజిపిని మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. అదే విధంగా పల్నాడు జిల్లాలో ఎన్నికల సమయంలో జరిగిన సంఘటనలకు సంబంధించి ప్రస్తుతం ఉన్నటువంటి శాంతిభద్రతలపై చర్చించామని ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ తెలియజేశారు.

## ఎంఏఎం లా కళాశాలలో ఉచిత న్యాయ సలహా సహాయ వేదిక




నరసరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త : ఎంఏఎం లా కళాశాలలో శనివారం ఉచిత న్యాయ సలహా సహాయ వేదికను నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ప్రిన్సిపాల్ వీరబ్రహ్మం, అధ్యాపకులు సుబ్బారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, సెక్రటరీ ఏడుకొండలు, మాజీ అధ్యక్షులు కె.విజయ్‌కుమార్, న్యాయవాది ఆరోగ్యం చౌదరి పాల్గొని మాట్లాడారు. చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ కాంతారావు, విఆర్ఓ మురళీకృష్ణ, గ్రామ పెద్దలు, లా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీలో శ్రీకాకుళం జట్టు విజేత


నరసరావుపేట టౌన్, జూన్ 29 ప్రభాతవార్త : స్థానిక ఏసిఏ ఎస్ఆర్ఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో శనివారం శ్రీకాకుళం, వెస్ట్ గోదావరి జిల్లా జట్ల మధ్య పోటీ జరిగింది. అండర్-16 బాలుర విభాగంలో ఈ పోటీలను నిర్వహించారు. మొదట బ్యాటింగ్ చేసిన వెస్ట్ గోదావరి జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో పది వికెట్లు కోల్పోయి 57 పరుగులు మాత్రమే చేయగల్గింది. ప్రత్యర్థి జట్టు శ్రీకాకుళం మొదటి ఇన్నింగ్స్‌లో 10 వికెట్ల నష్టానికి 309 పరుగులు చేసింది. వెస్ట్ గోదావరి తమ రెండవ ఇన్నింగ్స్‌లో 109 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో శ్రీకాకుళం జట్టు 143 పరుగుల ఆధిక్యంతో ఇన్నింగ్స్ విజయాన్ని కైవసం చేసుకుంది. శ్రీకాకుళం జట్టుకు ఏడు పాయింట్లు లభించాయి. పోటీలను ఏసిఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ ఇన్‌చార్జి ఎన్.సీతాపతిరావులు పర్యవేక్షించారు.

## పాతపల్నాడు బస్టాండ్‌ను పునరుద్ధరించాలి : సిపిఐ

రొంపిచర్ల, జూన్ 29 ప్రభాతవార్త : పాత పల్నాడు బస్టాండ్‌ను తిరిగి పునరుద్ధరించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి పాత పల్నాడు బస్టాండ్ ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు కాసా రాంబాబుతో పాటు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, ఎస్.కె. చిన్నసైదా, గోపి, ఆనంద్, శ్రీను కార్యక్రమంలో పాల్గొన్నారు. గతంలో బస్టాండ్ ఉన్న ప్రాంతం ప్రస్తుతం పూర్తిగా శిధిలావస్థలో ఉందన్నారు. అక్కడ ఉన్న వ్యర్థాలను, చెత్తాచెదారాలను తొలగించాలన్నారు. అదే విధంగా రైతు బజార్‌ను పునరుద్ధరించాలని సిపిఐ నాయకులు కోరారు.

## ఎటిఎంలో మాయమాటలు చెప్పి కార్డు దొంగిలించిన వైనం

### ..రూ.40వేల దాకా చోరీ



యడ్లపాడు, జూన్ 29, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని యూనియన్ బ్యాంకులో ఏటిఎమ్ నుండి డబ్బులు డ్రాచేయుటకు వెళ్లిన వ్యక్తికి మాయమాటలు చెప్పి పిన్ తెల్సుకొని కార్డు దొంగిలించిన వైనం చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి బాధితుడు కారుచోల సత్యనారాయణ యడ్లపాడు గ్రామంలో నివాసం ఉంటున్నాడని, గురువారం ఉదయం సుమారు 9.30గంటల ప్రాంతములో యూనియన్ బ్యాంకు వద్దనున్న ఏటిఎమ్‌లో నగదు డ్రాచేయుటకు వెళ్ళి అక్కడ డ్రాచేస్తున్న సమయంలో ఒక వ్యక్తి లోపలికి వచ్చాడని, డ్రాచేస్తున్న సమయంలో వెనుకనుండి పిన్ పరిశీలించి తదుపరి నగదు బయటకు వచ్చిన తదుపరి వాటిని లెక్కించుకోండి అంటూ మాటలు కలిపి ఇంతలో ఏటిఎమ్‌లో ఉన్న కార్డును తీసి తన వద్ద నున్న నకిలీ కార్డును బాదిత సత్యనారాయణకు ఇవ్వటం జరిగింది. అయితే అది గుర్తించని అయన వెళ్లిపోగా తదుపరి అదే రోజు ఉదయం పదిగంటల సమయంలో వేరే చోట నగదు డ్రాచేయటం జరిగిందని, మెసేజ్ రావటంతో అనుమానం వ్యక్త పరిచి పిల్లలకు చూపగా వారు తన తండ్రిని అడుగగా నాకు తెలియదని చెప్పటంతో శనివారం ఉదయం బ్యాంకుకు వెళ్లి చెప్పగా వారు వారికి సరిఅయిన సమాదానం రాలేదని వారు ఎంతకీ కూర్చొండి అంటూ సాయంత్రం అయిదు గంటల ప్రాంతములో తమగోడు పట్టించుకొని అప్పుడు సీసీ కెమెరాలు పరిశీలించి తదుపరి కార్డు బ్లాక్‌చేయటం జరిగిందని, ఇంతలోనే మూడు గంటల ప్రాంతములో మరలా నగదు డ్రాఅయిందన్నారు. మొత్తం 40వేల రూపాయలు చోరీ జరిగిందన్నారు. బ్యాంకు అధికారులు సకాలంలో స్పందించితే 25వేల వరకు సేవ్ అయ్యేవని వారు అవేదన వ్యక్తపరిచారు. జరిగిన సంఘటనపై సైబర్ క్రైమ్‌కు తెలపగా వారు మాపరిధికాదని, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయమనటంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. తగు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

## 75 తాళ్ళూరు హైస్కూల్‌కు 'స్వచ్ఛభారత్' రిక్షా బహూకరణ



పెదకూరపాడు, జూన్ 29 ప్రభాతవార్త : మండలంలోని 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్లో పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణకు రూ.27 వేల విలువ గల రిక్షాను ప్రముఖ దాతలు మైత్రి బ్రదర్స్ జొన్నల శ్రీరామ్ పాపిరెడ్డి, గుత్తికొండ శివసుందర్‌రెడ్డిల తరపున వారి సోదరుడు శివనాగిరెడ్డి శనివారం పాఠశాలకు అందజేశారు. స్వచ్ఛ పాఠశాల నిర్వహణలో తడి చెత్త, పొడి చెత్త డంపింగ్‌యార్డుకు చేర్చడానికి ఇది ఉపయోగపడుతుంది. దాతలకు హెచ్‌ఎం ఎ.శ్రీనివాసరెడ్డి, పిసి ఛైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## 7,818 మందికి 'ఎన్టీఆర్ భరోసా' పించన్లు

పెదకూరపాడు, జూన్ 29 ప్రభాతవార్త : జూన్ 29 ప్రభాతవార్త : మండల నందు 7818 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయనున్నామని ఎంపిడిఓ మల్లేశ్వరి తెలిపారు. దీని నిమిత్తం మండలంలో ఉన్న 14 సచివాలయాలకు రూ.5 కోట్ల 36 లక్షల 20 వేల 500లు ప్రభుత్వం వారు జమ చేశారన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జూలై 1వతేదీన అన్ని గ్రామాల్లో ఉదయం 6 నుంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పింఛన్‌ను ఇంటి వద్దకే అందిస్తామని అధైర్యపడవద్దని తెలిపారు.

## యధేచ్ఛంగా ఇసుక అక్రమ రవాణా: పట్టించుకోని పోలీసులు



పెదకూరపాడు, జూన్ 29 ప్రభాతవార్త : సమాజంలో చెడును నియంత్రించాల్సిన పోలీస్ యంత్రాంగం నెలవారి మామూళ్ళకు కక్కుర్తి పడి అక్రమ ఇసుక రవాణా, అక్రమ రేషన్ బియ్యం, అనధికార బెల్టుషాపులకు కొమ్ముకాస్తూ మామూళ్ళ మత్తులో మునిగిపోయారని మండల ప్రజలు, నిపుణులు తెలిపారు. పోలీస్ యంత్రాంగం స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు విజిలెన్స్ అధికారులు అనధికారికంగా జరిగే ప్రతి కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారు అనే విమర్శలు నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండా వస్తున్న కస్తాల, కోనూరు, మల్లాది ఇసుక ట్రాక్టర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ముడుపుల మత్తులో పోలీస్ యంత్రాంగం తేలాడుతున్నారని మండల ప్రజలు తెలిపారు. రోజు నిత్యం పదుల సంఖ్యలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని నెలలో ఒకటో తారీకు నుంచి 15వ తారీకు వరకు రేషన్ అక్రమ రవాణా జరుగుతున్నా ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మద్యం ఏరులై పారుతున్నా పట్టి పట్టనట్లు పోలీస్ యంత్రాంగం వ్యవహరిస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండికొడుతూ దళారులు అక్రమాలకు పాల్పడుతూ నెలవారి మామూళ్ళకు అలవాటు పడిన పోలీస్ యంత్రాంగం అక్రమ రవాణాలకు అండగా ఉంటూ దాచుకో దోచుకో అన్న చందన మండల ప్రజలను నదీ భూగర్భజలాలను పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని దోచుకుంటున్నారని ప్రజలు అన్నారు.

**పెదకూరపాడు సి.ఐ. వివరణ...**

ఇసుక ట్రాక్టర్లు వెళ్తున్నాయని సమాచారం వచ్చిందని, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉద్యోగ విరమణ సత్కారం



దుర్గి, జూన్ 29, ప్రభాతవార్త :దుర్గి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయితీరాజ్ ఎఈగా పనిచేస్తున్న వెలుగొండారెడ్డికి శనివారం ఘన సత్కారం జరిగింది. మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అధ్యక్షతన మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది వెలుగొండారెడ్డి దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆయన 36 సంవత్సరాల ఉద్యోగ కాలంలో అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఒ గుప్తా, వ్యవసాయశాఖాధికారి అమీర్‌రెడ్డి, మండల పరిషత్ ఎవో శివ ప్రసాద్, ఎపివో వెంకటేశ్వర్లు, రాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆదర్శ, కస్తూరిబా ప్రిన్సిపాల్




కారంపూడి, జూన్ 29 ప్రభాతవార్త: మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డిని స్థానిక ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలకు కావలసిన వసతులు ఏర్పాటు చేయాలని బ్రహ్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య, ఆదర్శపాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ బి.రవికుమార్, కస్తూరిబాగాంధీ పాఠశాల ప్రిన్సిపల్ ఆఫ్రిన్, నయోమి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

కారంపూడి, జూన్ 29 ప్రభాతవార్త: అతిసార వ్యాధిపై విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా జలజీవన్ మిషన్ మేనేజరు పి.కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎస్.కుమార్‌రాజా ఉన్నారు. శనివారం కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అతిసారపై అవగాహన కల్పించారు. వర్షాలు కురుస్తున్న కారణంగా కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు చేతులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎఫ్‌టీకే ద్వారా నీటి నాణ్యత గురించి వివరించారు. మండల విస్తరణ అధికారి సత్యప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వి.వెంకటేష్, జిల్లా కోఆర్డినేటర్ తేజ్ సంగీత్ రమేష్, మండల కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్, ఆరోగ్య సిబ్బంది సీహెచ్‌ఓ మల్లయ్య, లాలునాయక్, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## వైఎస్ విగ్రహం ధ్వంసంపై 'వరికూటి' నిరసన

### పోలీసుస్టేషన్ ఎదుట కళ్లకుగంతలు కట్టుకుని బైఠాయింపు



రేపల్లె, జూన్ 29, ప్రభాతవార్త : భట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామంలో వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని టిడిపి శ్రేణులు పెట్రోల్ పోసి తగలబెట్టంతో వేమూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు నిరసన వ్యక్తం చేశారు. వైఎస్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకుని రేపల్లె డీఎస్పీ కార్యాలయానికి తరలించారు. తదుపరి అశోక్‌బాబుకు రేపల్లె సర్కిల్ కార్యాలయానికి తరలించగా, కార్యాలయం ఎదుట శనివారం అర్ధరాత్రి కళ్లకు గంతలు కట్టుకుని బైఠాయించారు. డీఎస్పీ, సిఐ , పోలీసు సిబ్బంది బలవంతంగా పోలీసు వాహనంలోఎక్కించుకుని నియోజకవర్గంలోని కూచిపూడి వైకాపా కార్యాలయానికి తరలించారు. కాగా అక్కడ వైఎస్ విగ్రహం ఏర్పాటు చేసేదాకా దీక్ష విరమించని అశోక్‌బాబు తెలిపారు.

june30MN 7 PG - GNT.qxd:june30MN 7 PG - GNT.qxd 01/01/01 8:09 AM Page 1



## మాచర్ల నుంచి శ్రీశైలంకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసు

మాచర్ల, జూన్ 29 ప్రభాతవార్త: మాచర్ల నుంచి శ్రీశైలంకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీఎం పిచ్చయ్య తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఈ బస్సు మాచర్ల డిపో నుంచి బయలుదేరి ఉదయం 11:15 గంటలకు శ్రీశైలంకు చేరుకుంటుందన్నారు. అక్కడి నుంచి 11:45 గంటలకు తిరిగి బయలుదేరి రాత్రి 7:30 గంటలకు పిడుగురాళ్లకు చేరుకుంటుందని డీఎం పిచ్చయ్య చెప్పారు.

## లోక్ అదాలత్‌లో 54 కేసులు పరిష్కారం

మాచర్ల, జూన్ 29 ప్రభాతవార్త: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో శనివారం మండల న్యాయ సేవా కమిటి ఆధ్వర్యాన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. చైర్మన్ శ్రీనివాస




కల్యాణ్ ఆధ్వర్యాన మొత్తం 54 కేసులను పరిష్కరించారు. వీటిలో 38 క్రిమినల్ కేసులు, 8 సివిల్ కేసులు, 8 టెలిఫోన్ (బీఎస్ఎన్ఎల్) కేసులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, సత్యనారాయణరెడ్డి, కెనడి, జి శ్రీనివాసరావు, ఎ శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు, ఏపీపీ రవీంద్ర, మెట్టు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌తో 48 కేసులు పరిష్కారం

గురజాల, జూన్ 29 ప్రభాతవార్త: స్థానిక కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు




అధ్యక్షతన మొత్తం 48 కేసులను పరిష్కరించారు. వీటిలో సివిల్ 5, భరణం 9, క్రిమినల్ 33, బీఎస్ఎన్ఎల్‌కు సంబంధించి ఒక కేసు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## 'వ్యక్తిగత, పంట రుణాలకు సంప్రదించండి'



రెంటచింతల, జూన్ 29 ప్రభాతవార్త: వ్యక్తిగత, పంట రుణాల కోసం స్థానిక యూనియన్ బ్యాంక్‌ను సంప్రదించాలని బ్యాంక్ మేనేజర్ కె శ్రీను కోరారు. రెంటచింతల యూనియన్ బ్యాంక్ నూతన మేనేజర్‌గా శ్రీనును నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈయన అచ్చంపేట నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి దాకా ఇక్కడ పనిచేసిన విశాల్‌ను హైదరాబాద్ బదిలీ చేశారు.

## మీ పనితీరే ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతుంది: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

రెంటచింతల, జూన్ 29 ప్రభాతవార్త: మీ పనితీరు ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతుందని, కార్యనిర్వాహక శాఖలో రెవెన్యూ అత్యంత కీలకమైందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి తహసీల్దార్ రామమోహన్‌రావుతోపాటు ఉద్యోగులంతా వెల్దుర్తి వెళ్లి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రభుత్వ భూములను బినామీల పేరున రాబంధులకు కట్టబెట్టారని దుయ్యబట్టారు. చంద్రబాబు హయాంలో అటువంటి ఆగడాలకు అవకాశం లేదని పేర్కొంటూ వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ బ్రహ్మయ్య, వీఆర్వోలు పల్లా రామకృష్ణ, మల్లికార్జునరెడ్డి, బాలయ్య, లింగయ్య, పాపారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర లేక మిర్చి రైతు విలవిల

రెంటచింతల, జూన్ 29 ప్రభాతవార్త: మిర్చి పంట రైతుల కంట కన్నీరు పెట్టిస్తోంది. అహర్నిశలు శ్రమించి మిరప సాగు చేసిన అన్నదాతలకు కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రస్తుతం మార్కెట్లో మిర్చి ధర నేలచూపులు చూస్తుండటంతో రైతులు అప్పుల్లో మిగులుతున్నారు. ఎప్పటికైనా



మంచి ధర వస్తుందనే ఆశతో ఆర్థికంగా భారమైనా శీతల గిడ్డంగుల్లో భద్రపరిచారు. సీజన్ మొదట్లో ఆశాజనకంగా ఉన్న మిర్చి ధరలు అమాంతం పడిపోయాయి. గతేడాది మిర్చి పంటకు మంచి ధర వచ్చిందని, ఇంకా ధరలు పెరుగుతాయనే ఆశతో మిర్చి రైతులు నిల్వలను కోల్డ్ స్టోరేజీకు తరలించారు. అంతేకాకుండా మండల వ్యాప్తంగా 7 వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేశారు. అయితే రైతుల ఆశలను తలకిందులను చేస్తూ మిర్చి ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్వింటా మిర్చి గతేడాది రూ. 9 వేల నుంచి రూ. 27 వేలకు ఉంటే ఈ యేడాది ధరలు తగ్గడంతో క్వింటా కనిష ధర రూ. 8 వేల నుంచి రూ. 14 వేలకు పడిపోయింది. తేజ వంటి మేలు రకం మిర్చి రూ. 16 వేలు పలుకుతోంది. గతేడాదితో పోల్చితే అన్ని రకాల మిర్చి ధరలు తగ్గుముఖం పట్టాయి. ధరల్లో కదలిక వస్తుందని వ్యాపారులు ఎదురుచూస్తున్నారు. అయితే ఉత్పత్తి పెరగడం వలన ధర తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుల వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎగుమతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## 'హుస్సేన్‌రెడ్డి సేవలు మరువలేనివి'

గురజాల, జూన్ 29 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే దివంగత మందపాటి నాగిరెడ్డి రెండో కుమారుడు హుస్సేన్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు.



శనివారం పట్టణంలో హుస్సేన్‌రెడ్డి భౌతికకాయం వద్ద నాగేశ్వరరావు నివాళులర్పించి మాట్లాడారు. హుస్సేన్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, కామ్రేడ్ వెంకట రావు, బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, వేముల వెంకటరెడ్డి, మందపాటి రమణారెడ్డి, తంగెళ్ళ శ్రీను, శ్రీరాములు, భాస్కర్, గాలిపా, రమేష్‌రెడ్డి, బుర్రి విజయకుమార్‌రెడ్డి, కొప్పుల సాంబయ్య, జానీ హుస్సేన్, ఎం సర్వయ్య, ఆకారి వెంకటరెడ్డి, డాక్టర్ క్రాంతికుమార్, డాక్టర్ విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 'రుణాలను చెల్లించి...తిరిగి అధిక రుణం పొందండి'

కొల్లిపర,జూన్ 29 ప్రభాతవార్త: డ్వాక్రా గ్రూపు సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తే తిరిగి మరలా ఎక్కువ రుణం పొందగలుగుతారని డీఆర్డీఏ పీఏం ప్రియదర్శిని అన్నారు. శనివారం మండల పరిధిలోని వల్లభాపురం,పిడపర్తిపాలెం,కొల్లిపర గ్రామాల్లో డ్వాక్రా



మహిళలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రియదర్శిని మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు సభ్యులు నెల నెల సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. గ్రూపుల్లో సభ్యులకు సమస్యలుంటే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. వల్లభాపురం బ్యాంకు మేనేజరు ఏపీఎం ప్రియదర్శిని కలిసి పొదుపుకు సంబంధించిన నగదును కూడా గ్రూపు సభ్యులకు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీసీలు నాంచారయ్య, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి: 'జక్కా'



పొన్నూరు,జూన్ 29 ప్రభాతవార్త: ఖరీఫ్ వేళ రైతులకు సబ్సిడీ విత్తనాలు అందించి మార్కెట్‌ను ముంచెత్తే న కల్తీ విత్తనాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్ అన్నారు. ఖరీఫ్ సాగు రైతులు వ్యవసాయపనులు ప్రారంభించిన నేపధ్యంలో రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్నద్ధత లోపించిన కారణంగా గతేడాది రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎన్నడూ లేనంతగా నష్టాలు చూసారని ఈ ఏడాది వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపధ్యంలో రైతులకు ప్రభుత్వం భరోసాగా నిలవాలన్నారు

## అత్యాచారం కేసులో ఐదుగురు నిందితుల అరెస్టు

రేపల్లె (బాపట్ల) .జూన్29,ప్రభాతవార్త: మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని రేపల్లె డిఎస్పీ టి.మురళీకృష్ణ తెలిపారు.స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ



సందర్భంగా డిఎస్పీ టి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదిన మైనర్‌బాలిక పై ఆత్యాచారం జరిగిందని బాదితురాలి తల్లిదండ్రుల పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో మైనర్ బాలికను ఇ రువురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై ఊరు బయటకు తీసుకువెళ్ళి అత్యాచారం చేశారన్నారు. వీరితో పాటు వారి స్నేహితులు మరో ముగ్గురు కూడా మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో ఈ విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు తెలియజేసింది.విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రుల పిర్యాదు మేరకు అడవుల దీవి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సిబ్బంది ముద్దాల కోసం గాలిస్తుండగా సజ్జవారిపాలెం వద్ద పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న ముద్దాయిలను అదుపులోకి తసీఉకుని అరెస్టు చేశామన్నారు. ముద్దాయిలు అందరూ మైనర్ లే నన్నారు. ముద్దాయిలు పద్యాల చైతన్య,ఎడాలి పవన్ కుమార్,జొన్నకూటి వెంకటేశ్వరరావు,వీరంకి సతీష్,వీరంకి వేణులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నామని ఆయన తెలిపారు. ముద్దాయిలను తమ సిబ్బంది ఎంతో చాఖ చక్యంగా ముద్దాయిలను త్వరిత గతిన అరెస్టు చేసెందుకు సహకరించిన సిఐ ఏ మల్లికార్జునరావు,అడవుల దీవి ఎస్ఐ బి.వెంకటేశ్వరరావు,చెరుకుపల్లి ఎస్ఐ వై.సురేష్ సిబ్బందిని ఆయన అభినందించారు.

## చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడవద్దు: డిఎస్పీ పి.మురళీకృష్ణ

రేపల్లె (బాపట్ల),జూన్29,ప్రభాతవార్త: భట్టిప్రోలు మండలం అద్దెపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఇరు వర్గాలను అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరగిందని డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మట్లాడుతూ అద్దేపల్లి గ్రామంలో ఈ నెల 27 వ తేది రాత్రి కొందరు వ్యక్తులు తెలుగుదేశం పార్టీకి చెందిన దిమ్మెను పగలగొట్టడంతో దానికి పర్యవస్దానంగా ఈ నెల 28వ తేది రాత్రి వైఎస్ఆర్ విగ్రహాన్ని కొందరు వ్యక్తులు పెట్రోల్ పోసి తగలబెట్టడంతో ఇరు వర్గాల పై పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు రావడంతో కొందరి పేర్లను నమోదు చేయడంతో వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరడిందన్నారు. సిఐ మల్లికార్జునరావులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే 'వేగేశన'

బాపట్ల,జూన్29,ప్రభాతవార్త: పేద విద్యార్థుల విద్యాభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. పట్టనంలో ని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగాఅందిస్తున్న స్టూడెంట్స్ కిట్స్‌లను



ఆయన పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిదిగా పాల్గొన్న శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ఉచితం బ్యాగ్,యూనిఫామ్,నోటుపుస్తకాలు,తరగతి పుస్తకాలు,షూ వంటి వి అందిస్తుందన్నారు.ప్రవేటు పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెలుతుందన్నారు. దానికి అనుగుణంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా తమ వంతు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. విద్యార్థులు సులువుగా అర్థమయ్యే రీతిలో విద్యాభోధన ఉండాలన్నారు.విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ణయించుకుని దానిని సాదించే దిశగా కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న సోషల్ ఉపాధ్యాయులు ఆకుల సత్యనారాయణను పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు నిరంజన్‌బాబు,ప్రసాద్‌బాబు,పాఠశాల హెచ్ ఎం రాజశ్రీ,ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు,అడే బుజ్జి,టిడిపి నాయకులు గొలపల శ్రీనివాస రావు,ఉప్పాల కృష్ణ,రమేష్,అంకాల శ్రీనివాసరావు యాదవ్,మందపాటి అంద్రేయ,సాంబు, ఉపాధ్యా యులు ,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## ప్రమాదాలకు నెలవుగా కర్లపాలెం-గణపవరం రహదారి

కర్లపాలెం,జూన్29,ప్రభాతవార్త: నిత్యం రద్దీగా ఉండే కర్లపాలెం గణపవరం రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది.కర్లపాలెం సెంటర్ నుంచి చింతాయపాలెం వరకు నాలుగు



చోట్ల పెద్దపెద్ద గోతులు ఉండిప్రయాణికులు నరకయాతన అనుభవిసు న్నారు. ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొం టున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో ని హాడలిపోతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి కనీసం గోతులను పూడ్చాలని కోరుతున్నారు.

## 'ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు'

కర్లపాలెం,,జూన్29,ప్రభాతవార్త: ఉపాధ్యాయులు జాతీ నిర్మాతలని మం డల పరిషత్ అధ్యక్షురాలు వై.వనజ అన్నారు. మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల కర్లపాలెం హెచ్.ఎం.బి మాధవరావు




పదవీ విరమణ కార్యక్రమాన్ని స్థానిక పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొన్న ఎంపిపి యారం వనజ మాట్లాడుతూ మాధవరావు సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మరో అతిది ఎంపిడివో నేతాజి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించడానికి ఉపాధ్యాయులు కృషి ఎంత అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎన్ విజయశ్రీ,ఉపాధ్యాయులు ఈ పోలీస్‌రావు,ఎం.ఇందుమతి,డిఎల్ ప్రసన్న లక్ష్మి,బి.రాజేష్,విద్యార్దినీ విద్యార్దులు పాల్గొన్నారు.

## 100మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

మంగళగిరి,జూన్ 29,ప్రభాతవార్త : మానవవనరులు,ఐటి,ఎలక్ట్రానిక్స్,ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం,మంగళగిరి రూరల్ మండలంలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు శనివారం టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో



ఉచితంగా కుట్టుమిషను ,,సర్టిఫికెట్లు పంపిణీచేశారు.57వ బ్యాచ్‌లో60రోజుల పాటు శిక్షణ పొందిన 100మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచేశారు. కుట్టుమిషన్లు అందుకున్న లబ్దిదారులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మంగళిరి నియోజకవర్గ మహిళల స్వయం ఉపాధే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ "స్త్రీశక్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైసీపీ పాలనలో 5ఏళ్ళు అరాచకం తప్ప అభివృద్ధి లేదన్నారు. మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి,వింజమూరి ఆశాబాల,మంచికలపూడి వైష్ణవి,ఊట్ల దుర్గా మల్లేశ్వరి,గడ్డిపాటి అపర్ణ,యలమంచిలి పద్మజ,గడ్డిపాటి తులసీ,అప్పలశాంతి,సింహాద్రి బేబిరాణి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచినీరు అందించటమే లక్ష్యం: ఎమ్మెల్యే నరేంద్ర



పొన్నూరు,జూన్ 29 ప్రభాతవార్త: పొన్నూరు పట్టణంలోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు 100 ఎకరాల విస్తీర్ణంలో మంచినీటి చెరువును ఏర్పాటు చేయటం జరిగిందని ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు.శనివారం పొన్నూరు పట్టణం నిడుబ్రోలు రక్షిత మంచినీటి పధకాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.మంచినీటి ప్లాంట్ నిర్వహణలో సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ గత కొంత కాలంగా సమ్మర్ స్టోరేజ్ పధకం నిర్వాహణలో లోపం కనిపిస్తుందన్నారు.నాణ్యమైన త్రాగునీటిని పట్టణ ప్రజలకు అందించటమే ధ్యేయంగా పనిచేయాలన్నారు.మంచి నీటి సరఫరాలో అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

## 50 శాతం రాయితీపై విత్తనాల సరఫరా

పొన్నూరు,జూన్ 29 ప్రభాతవార్త: పొన్నూరు మండలంలో ములుకుదురు గ్రామంలో 2024-25 సంవత్సరంలో వరి గ్రామీణ విత్తనోత్పత్తి పధకంలో వరి పౌండేషన్ విత్తనాలు 50 శాతం రాయితీపై ఎంపిక చేయబడిన రైతులకు సరఫరా చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వి.రామకోటేశ్వరి,వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య,బొర్రు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రసాభాసాగా తెనాలి కౌన్సిల్ సమావేశం

### - చర్చ లేకుండా అజెండా అంశాలు ఆమోదం: టిడిపి కౌన్సిలర్ల ఆందోళన

తెనాలి, జూన్ 29, ప్రభాతవార్త : అజెండా అంశాలను పూర్తిగా చర్చించకుండానే 1,2అంశాలు చదివి హడావుడిగా అజెండాలను అంశాలను ఆమోదించుకుని అర్ధంతరంగా సమావేశాని న్ని ముగించడం పట్ల ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం





శనివారం కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన ప్రారంభం కాగా 27అంశాలు ఉన్న అజెండాలో రెండు అంశాలు మాత్రమే సభ దృష్టికి వివరించారు. మిగిలిన అంశాలపై ఎటువంటి చర్చ లేకుండానే 25వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య అజెండా అంశాలన్ని ఆమోదం అని చెప్పడంతో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అజెండా అంశాలు ఆమోదింపజేసి సమావేశాన్ని ముగిసినట్లు ప్రకటించారు. ఈ క్రమంలో అధికారులకు, అధికారపక్ష కౌన్సిలర్లకు విభిన్న అంశాలపై తీవ్రమైన వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. అధికారులు బాధత్యాయుతంగా వ్యవహరించకుండా కౌన్సిల్ లేనట్లుగా భావిస్తూ ప్రత్యేకాధికారి పాలనలో ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, ఇటీవల కాలంలో తెనాలిలో వివిధ కూడళ్ళలో మురుగు కాల్వల ప్రక్షాళన పనుల విషయమై మున్సిపల్ కమీషనర్ ఛైర్‌పర్సన్ దృష్టికి, అధికార పక్ష కౌన్సిలర్ల దృష్టికి తీసుకురాకపోవడం పట్ల పలు విమర్శలు చేశారు. ఇదిలా ఉండగా ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు రణరంగచౌక్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి అనుమతులు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. రణరంగచౌక్‌లో విగ్రహం ఏర్పాటును ఆధునీకరణ పేరుతో రూ.25లక్షలు నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. అదే విధంగా కఠెవరం శివారులోని గ్రామీణ ప్రాంతంలో మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులు ఎలా చేస్తారంటూ, తెనాలి-విజయవాడ ప్రధాన రహదారిపై బారీ వినాయక విగ్రహం వద్ద నుండి దేశ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయల మేరా నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు పసుపులేటి త్రిమూర్తులు, దేసు యుగంధర్, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, అన్నం పిన్నారావు, తదితరులు సందించే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితి చోటు చేసుకున్న నేపథ్యంలో నిస్సాహాయతతో సభను అర్ధంతరంగా ముగించినట్లు ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ అంశాలను నిరశిస్తూ ప్రతిపక్ష కౌన్సిలర్లు ఛైర్‌పర్సన్ పోడియం ముందు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ విగ్రహం విషయంలో ఇచ్చిన డీసెంట్‌కు సమాధానం చెప్పకపోవడాన్ని తప్పుబట్టారు. మొత్తానికి అజెండా అంశాలు ఆమోదం పొందినా సమావేశం రసాభాసాగా ముగిసింది. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న, అసిస్టెంట్ కమీషనర్ అనూష, ఇన్‌చార్జి ఎం.ఇ.శ్రీనివాసరావు,వైస్ ఛైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## డిజిపి ద్వారకా తిరుమలరావును కలిసిన సినీదర్శకుడు దిలీప్‌రాజా

తెనాలి, జూన్ 29, ప్రభాతవార్త : నవ్యాంధ్ర నూతన డిజిపి ద్వారకా తిరుమలరావు మా ఎపి వ్యవస్థాపకులు, సినీ దర్శకులు దిలీప్‌రాజా శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మూవి ఆర్టిస్ట్స్ అసోసియేషన్ తరపున నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రాలో మా ఎపి కార్యక్రమాలను డిజిపి అడిగి తెలుసుకున్నట్లు



దిలీప్‌రాజా తెలిపారు. నిర్మాణంలో ఉన్న జగజ్జీవన్‌రామ్ సినిమా ప్రధాన భూమిక పోషిస్తున న్న మిల్టరీ ప్రసాద్, లాల్ బహదూర్ శాస్త్రిగా నటిస్తున్న ఉత్తరప్రదేశ్ నటుడు అమీర్‌చౌదరి, సహాయ దర్శకుడు వెంకిరావణ్‌లను నూతన డిజిపికి దిలీప్‌రాజా పరిచయం చేశారు. తెనాలిలో మా ఎపి కార్యాలయాన్ని సందర్శించవలసిందిగా డిజిపిని ఆహ్వానించినట్లు దిలీప్‌రాజా తెలిపారు.

## కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఘన స్వాగతం

తెనాలి, జూన్ 29, ప్రభాతవార్త : కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం తొలిసారిగా తన జన్మస్థమైన తెనాలి మండలంలోని బుర్రిపాలెం గ్రామానికి వేంచేశారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులు మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఘన స్వాగతం పలికారు. సంగంజాగర్లమూడి నుండి భారీ ర్యాలీగా బుర్రిపాలెం



గ్రామానికి తోడ్కని వెళ్ళారు. దారి పొడవునా వివిధ కూడళ్ళలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. బుర్రిపాలెం రోడ్డులోని ఖాళీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగలకుదురు ఎన్టీఆర్ బొమ్మ సెంటర్‌లో గణేష్‌యూత్ ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం లభించింది. గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణంలు గజమాలతో సత్కరించారు. బుర్రిపాలెం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండల వేసిన మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మున్సిపల్ డంపింగ్ యార్డు వద్ద ఆ ప్రాంత ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అనంతరం వెస్ట్‌బెర్రీ స్కూల్‌లోని తన తండ్రి విగ్రహానికి పూలదండలు వేసి పెమ్మసాని చంద్రశేఖర్ బుర్రిపాలెం గ్రామ శివారులో రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం బుర్రిపాలెం గ్రామంలోని కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధికారులు, పలువురు కూటమి నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్‌కు పూలబొకేలు, దుశ్శాలువాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ తనపై ఎంతో అభిమానంతో అత్యధిక మెజార్టీతో గెలిపించిన తెనాలి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎంతో ఇష్టంగా గ్రామీణాభివృద్ధి శాఖను ఎంచుకున్నానని, గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

## 'విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలి'

తెనాలి, జూన్ 29, ప్రభాతవార్త : చిన న్న నాటి నుండి నైతిక విలువలను పెంపొందించేందుకునే దిశగా విద్యార్థులు విద్యను అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు రాంబాబు పేర్కొన్నారు. మండల గ్రామమైన బుర్రిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీ సర్వదేవ పరంజ్యోతి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో జామెంట్రీ బాక్సులను సమితి సభ్యులు ఉచితంగా




అందజేశారు. సమితి సభ్యులు పాఠశాల ఉపాధ్యాయుల్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సంగీతోత్సవం

తెనాలి, జూన్ 29, ప్రభాతవార్త : స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో శనివారం రాత్రి హేమాద్రిమ్యూజిక్ అకాడమీ నిర్వహణలో గాన విదుషి గద్దే వెంకట రామకుమారి నవమ వర్ధంతి సంగీత ఉత్సవాలు ఆద్యంతం సభికులను అలరించాయి. ఈ సందర్భంగా తొలత బి.కనకదుర్గ శిష్య బృందం వీణకచేరి విశేషంగా ఆకట్టుకుంది. కె.వి.రామకృష్ణ మృదంగ సహకారం



అందించారు. అనంతరం శాస్త్రీయ సంగీత సభ ద్వారా పాటిబండ్ల జానకి, బి.వి.దుర్గా భవానిలకు గద్దే వెంకట రామకుమారి స్మారక పురస్కారాన్ని ప్రముఖ సంగీత విధ్వాంసులు డాక్టర్ అన్నవరపు రామస్వామి, గాయత్రి మహిళా సంగీత సమ్మండలి కార్యదర్శి శేషరాణి చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. అనంతరం దుర్గాభవాని గాత్రకచేరి శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. సంస్థ కార్యదర్శి వి.ఎల్.సుజాత తదితర సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## 'పోలీసు వ్యవస్థలో సంస్కరణల తర్వాతే నూతన న్యాయచట్టాలు అమలు చేయాలి'

తెనాలి, జూన్ 29, ప్రభాతవార్త :కేంద్ర ప్రభుత్వం జులై 1నుండి అమలు చేయనున న్న నూతన న్యాయ చట్టాలు వలన పూర్తి స్థాయి ప్రయోజనం కలగాలంటే పోలీసు వ్యవస్థలో సంస్కరణలు జరగాలని, అలా జరిగిన తరువాతే నూతన న్యాయ చట్టాలను అమలు చేయాలని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు సీనియర్ న్యాయవాది దర్శి శివకోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం



తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో దర్శి శివకోటేశ్వరరావు మాట్లాడుతూ ఇండియన్ ఎవిడెన్స్ యాక్టుల పేర్లు మార్చి కొత్తగా ఐపిసిని భారతీయ న్యాయసంహిత అని, సిఆర్‌పిసిని భారతీయ నాగరిక సురక్ష సంహిత అని, ఇండియన్ ఎవిడెన్స్ యాక్టును భారతీయ సాక్ష్య అధినీయం అని మార్పులు చేసినట్లు ఈ కొత్త చట్టాలు జులై 1నుండి అమలులోకి వస్తున్నట్లు తెలిపారు.

## 'గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి'

కొల్లిపర,జూన్ 29 ప్రభాతవార్త: గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని మండల వైద్యాధికారి వేముల ప్రియాంక అన్నారు.శనివారం మండల పరిధిలోని మున్నంగి ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమం నిర్వహించి గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విరించారు.ఈ



సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ గర్భిణీలు నెల నెలా వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు.వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవటం మరువద్దు అన్నారు.కార్యక్రమంలో హెల్త్ విజిటర్ కొండమ్మ,ఆరోగ్య కార్యకర్త జి.శ్రీనివాసరావు,ఆరోగ్య సిబ్బంది అన్నపూర్ణ,ప్రశాంతి,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

30-6-24 TERA PAGE 8.qxd:30-6-24 TERA PAGE 8.qxd 01/01/01 7:49 AM Page 1



# బాక్సాఫీస్ సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న ప్రభాస్

రెబల్ స్టార్ ప్రభాస్ లేటెస్ట్ మూవీ కల్కి 2898 ఎడి బాక్సాఫీస్ వద్ద సంచనాలు సృష్టిస్తోంది. లోకల్ టు గ్లోబల్ ప్రభాస్ స్టార్ డమ్ సత్తా ఏంటో ఈ సినిమా ప్రూవ్ చేస్తోంది. వైజయంతీ మూవీస్‌లో దర్శకుడు నాగ్ అశ్విన్ క్రియేట్ చేసిన ఈ సైఫై మైథాలజీలో ప్రభాస్ భైరవ, కర్ణ అనే రెండు పాత్రల్లో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చూడని ఇలాంటి కొత్త తరహా పాత్రల్లో చూడటం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. భైరవ క్యారెక్టర్‌ను ఫన్, గ్రే యాక్షన్‌తో దర్శకుడు నాగ్ అశ్విన్ డిజైన్ చేసిన విధానం హీరోయిజంలో ఒక ఫ్రెష్‌నెస్ తీసుకొచ్చింది. గత సినిమా సలార్‌తో బాక్సాఫీస్ వద్ద క్రియేట్ చేసిన రికార్డులను తన కొత్త సినిమా కల్కి 2898ఎడితోనూ కంటిన్యూ చేస్తున్నారు ప్రభాస్. ఆదిపురుష్ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోకున్నా ప్రభాస్ స్టార్ డమ్ పవర్‌లో ఏమాత్రం తేడా రాలేదని కల్కి సక్సెస్ ప్రూవ్ చేస్తోంది.



ఏడాదికి మూడు సినిమాలతో మీ ముందుకు వస్తానని ప్రభాస్ అభిమానులకు మాటిచ్చారు. ఈ మాటను నిలబెట్టుకుంటూ సలార్ తర్వాత కల్కిని తెరపైకి తీసుకొచ్చారు. స్టార్‌గా ప్రభాస్ లోని డెడికేషన్‌కు ఇది నిదర్శనం. ప్రభాస్ వరుసగా సినిమాలు చేయడం అభినమానులకే కాదు చిత్ర పరిశ్రమలోనూ వేలాదిమందికి ఉపాధి కలిగిస్తుంది. అందుకు బ్యాక్‌టుబ్యాక్ మ్యూవీస్ చేస్తూ నిరంతర శ్రమిస్తున్నారు. రెబల్ స్టార్‌ప్రభాస్. క్రేజీ పాన్‌ఇండియా మూవీస్‌తో భారీ లైనప్ కంటిన్యూ చేస్తున్నారు ప్రభాస్. ప్రస్తుతం ఆయన మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ చిత్రంలో నటిస్తున్నారు. ప్రశాంత్ నీల్‌తో త్వరలోనే సలార్2 ప్రారంభించబోతున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా ఓ చిత్రానికి సంప్రదింపులు జరుగుతున్నాయి. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది.

# అనుకున్నట్టే 'కల్కి2898 ఎడ్డి' అఖండ విజయం

## నిర్మాత సి. అశ్వనీదత్


విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన సైన్స్ ఫిక్షన్ ఎపిక్ మాగ్నం ఓపస్ 'కల్కి 2898 ఎడ్డి'. ఈ విజువల్ వండర్‌లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్‌స్టార్ అమితాబచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె లీడ్ రోల్స్‌లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత సి. అశ్వినీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మైథాలజీ ఇన్స్‌ప్సైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఎడ్డి' జూన్ 27న గ్రాండ్‌గా విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులని మహా అద్భుతంగా అలరించి, యూనానిమాస్ ఎపిక్ బ్లాక్ బస్టర్‌ని అందుకొని, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో నిర్మాత సి. అశ్వినీదత్ విలేకరుల సమావేశంలో 'కల్కి 2898ఎడ్డి' విశేషాలని పంచుకున్నారు.

**కల్కి 2998ఎడిపై మీ అంచనాలు ఏమిటి? మీ అంచనాలకి తగ్గ రిజల్ట్ ఎలా వచ్చింది? ఎంత హ్యాపీగా వున్నారు?**

చాలా హ్యాపీగా వున్నాను. నిన్న మార్నింగ్ షో నుంచే.. తెలుగు రాష్ట్రాలు, ముంబై, మద్రాస్, బెంగళూరు, ప్రపంచ వ్యాప్తంగా రెవల్యూషనరీ రిపోర్ట్ వచ్చింది. నేను ఏదైతే అనుకున్నానో అలాంటి అఖండ విజయం వచ్చింది. హాట్సప్ టు నాగ్ అశ్విన్. ఐయామ్ వెరీవెరీ హ్యాపీ.

**నాగ్ అశ్విన్ గత రెండు సినిమాలు చాలా సెన్సిబుల్‌గా వుంటాయి. తను ఇలాంటి వైల్డ్ డెప్త్ వున్న సబ్జెక్ట్‌ని హ్యాండిల్ చేయగలడనే కాన్ఫిడెన్స్ మీకు ఎప్పుడు వచ్చింది?**

-తన మొదటి సినిమా నుంచి తనతో జర్నీ చేస్తున్నాం. తను ఎంత పెద్ద సినిమా అయినా తీయగలడనే కాన్ఫిడెన్స్ నాకు మొదటి నుంచి వుంది. అదే మా అమ్మాయిలతో చెప్పాను. తను ఎ సబ్జెక్ట్ చెప్పినా వెంటనే దూకేయమని అన్నాను. ఈ శతాబ్దంలో ఒక దర్శకుడు మా ఇంట్లో దొరికాడు. నా మొదటి సినిమా ఎదురులేని మనిషి ఇప్పటి వరకు దర్శకుడు చెప్పింది వినడం, తనకు కావాల్సినది సమకూర్చడం తప్పా మరో డిస్కర్షన్ పెట్టను. ఇది అందరికీ తెలుసు. -కల్కి 2898ఎడి మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇంకా ఏం కావాలని అడగడం తప్పా నేను ఎప్పుడు ఎక్కడ ఇంటర్ఫియర్ కాలేదు.



**అమితాబ్‌ని, నాగ్‌అశ్విన్ చాలా అద్భుతంగా చూపించారు కదా.. ఆయన్ని అలాంటి పాత్రలో చూడడం మీకు ఎలా అనిపించింది?**

డైరెక్టర్ ఏం అనుకున్నారో అలానే తీస్తారని తెలుసు, అలానే తీశారు కూడా. హ్యాట్సప్ టు హిమ్.

**అమితాబ్, నిర్మాతగా మీకు గౌరవం ఇస్తూ మీ కాళ్లకి నమస్కరించినప్పుడు మీ ఫీలింగ్ ఏమిటి?**

నా తలకాయి కొట్టేసినంత పనైంది. మేము కలిసినప్పుడు పరస్పరం నమస్కరించుకుంటాం. అక్కడితో ఆగిపోతాం. అయితే స్టేజ్‌మీద మాత్రం ఆయన అలాచేయడం నేను అస్సలు ఊహించలేదు. అమితాబ్ లెజెండ్. హ్యాట్సప్ టు హిమ్.

**ఇందులో 'బుజ్జి (కారు)ని కూడా ఒక పాత్ర చేశారు. ఈ ఆలోచన చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**

ఇదంతా నాగ్ అశ్విన్ విజన్. ఈ కాన్సెప్ట్ గురించి చెప్పినప్పుడు చాలా అద్భుతంగా అనిపించింది. సినిమాలో చాలా గొప్పగా ప్రజెంట్ చేశారు.

**ఈ కథను అనుకున్నప్పుడే పార్ట్ 2 ఐడియా ఉందా?**

అవునండీ. ఈ స్టోరీ అనుకున్నప్పుడే పార్ట్ 2 థాట్ వచ్చింది. కమల్‌హాసన్ ఎంటరైన తర్వాత పార్ట్ 2 డిసడ్ అయిపోయాం. కమల్‌హాసన్‌ది అద్భుతమైన పాత్ర.

**కల్కి విషయంలో ఎలాంటి టెన్షన్ పడ్డారు?**

టెన్షన్ ఏమీ లేదండీ. మిడ్ సమ్మర్‌లో రిలీజ్ అయితే బావుంటుదని అనుకున్నాం. అయితే మే 9పోస్ట్ ఫోన్ అయ్యింది. తర్వాత జూన్ 27కరెక్ట్ అనుకోని ఆ డేట్ తీసుకొచ్చిం. నాగీ, స్వప్న, ప్రియాంక ఈ ముగ్గురే కాపీ చూశారు. దేవుడి దయ సినిమా అద్భుతమైన విజయం సాధించింది. ఈ సినిమా అఖండ విజయం సాధిస్తుందనే ఉద్దేశంతో తీశాం. ఆ ఉద్దేశం నెరవేరింది.

**పార్ట్ 2రిలీజ్ ఎప్పుడు?**

ఇప్పుడే ఏం తెలీదండి. నెక్ట్స్ ఇయర్ సమ్మేర్ ఈ టైంలోనే రావచ్చు.

గతంలో శక్తిపీఠాలు నేపథ్యంలో శక్తి లాంటి సినిమా చేసినప్పుడు అలాంటి సబ్జెక్ట్ ఎందుకని కొందరు చెప్పారని అన్నారు.

**స్వప్న రికార్డ్స్ గురించి అడిగితే సినిమాపై ప్రేమతో చేశామని అన్నారు? మీరు ఏం చేప్తారు?**

రికార్డ్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయండి. కానీ ఈ సారి వస్తున్న రికార్డ్స్ చాలా అద్భుతం. ప్రభాస్, అమితాబచ్చన్, కమల్ హాసన్, నాగ్ అశ్విన్ ఈ అద్భుతాన్ని చేశారు. ఈ విజయాన్ని అస్వాదిస్తున్నాం.

**ప్రభాస్ కోపరేషన్ ఎలా వుంది?** చాలా బావుంది అండీ, ప్రభాస్ కోపరేషన్ లేకపోతే అసలు బయటికి రాదు. డార్లింగ్ నిజంగా డార్లిర్‌లానే పనిచేశారు.

**రాజమౌళి- ప్రభాస్ ఎపిసోడ్ గురించి?**

రాజమౌళి, ప్రభాస్ ఎపిసోడ్ ఫన్నీగా పెట్టిందే. బ్రహ్మానందం, రామ్‌గోపాల్ వర్మ క్యామియోస్ ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు.




# థియేట్రికల్ రిలీజ్‌కు 'కంగువ్వ'

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ్వ' రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ మోస్ట్ అవేటెడ్ మూవీని అక్టోబర్ 10 దసరా పండగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. 'కంగువ్వ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశాపటానీ, బాబీడియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు 'కంగువ్వ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్,యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. 'కంగువ్వ' నుంచి ఇప్పటిదాకా చేసిన సిజిల్ టీజర్, పోస్టర్స్ సినిమా మీద క్యూరియాటిసీ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడిక్



యాక్షన్ జానర్‌లో ఇప్పటి దాకా తెరపైకి రాని ఒక కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది సినిమా. పదిభాషల్లో తెరకెక్కుతున్న 'కంగువ్వ' త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ నుంచి వస్తున్న మరో బిగ్గెస్ట్ మూవీ 'కంగువ్వ' సినిమాపై అటు ట్రేడ్ వర్గాల్లో, ఇటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.

నటీనటులు - సూర్య, దిశాపటాని, యోగిబాబు, బాబీడియోల్ తదితరులు.

టెక్నికల్ టీమ్: ఎడిటర్- నిశాద్ యూసుఫ్, సినిమాటోగ్రఫీ- వెట్రి పళనిస్వామి, యాక్షన్- సుప్రీమ్ సుందర్, డైలాగ్స్: మదన్‌కార్కే, కథ - శివ, ఆది నారాయణ: పాటలు - వివేక్, మదన్‌కార్కే, కాస్ట్యూమ్ డిజైనర్: అనువర్ధన్, దష్టిపిల్లై, కాస్ట్యూమ్స్: రాజన్, కొరియోగ్రఫీ: శోభి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఏ జే రాజా, కో ప్రొడ్యూసర్: నేహా జ్ఞానవేల్ రాజా, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్)

ప్రొడ్యూసర్స్: కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్

దర్వకత్వం : శివ

తదితరులు.

# 'ఓదెల2' షెడ్యూల్ ప్రారంభం

తమన్నా భాటియా, మధుక్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌తో కలసి స్టైలిష్ మాస్ డైరెక్టర్ సంపత్ నంది క్రియేట్ చేసిన 2021 హిట్ 'ఓదెల రైల్వ స్టేషన్'క్ని సీక్వెల్ అయిన 'ఓదెల -2 కోసం' చేతులు కలిపారు. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్‌లుక్, గ్లింప్స్, షెడ్యూల్డ్ వర్కింగ్ వీడియోకి ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. సీక్వెల్‌పై ఎక్సయిట్మెంట్‌ని పెంచింది.

హైబడ్జెట్, మల్టీ లాంగ్వేజ్ మూవీ ఇప్పుడు హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ షెడ్యూల్‌ని ప్రారంభించింది. సినిమాలోని కొన్ని కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. టాప్‌క్లాస్ యాక్షన్ డైరెక్టర్స్‌తో కొరియోగ్రఫీ చేస్తున్న ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు విజువల్ ట్రీట్‌గా వుంటాయి. ఇన్నోవేటివ్ స్టంట్స్, బ్రీత్ టేకింగ్ సినిమాటోగ్రఫీ ఆడియన్స్ గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించనున్నారు. ఈ సన్నివేశాలు పెర్ఫెక్షన్, రియలిజంతో అద్భుతంగా చిత్రీకరించడానికి టీం అన్ని జాగ్రత్తలు తీసుకుంది. ఈ యాక్షన్ - ప్యాక్డ్ మూవెంట్స్‌కి ప్రాణం పోసేందుకు ఎక్స్‌పర్ట్ స్టంట్ కో ఆర్డినేషన్ టీం పని చేస్తోంది. ఆడియన్స్‌కు సీట్ ఎడ్జ్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా ఈ సినిమా కోసం తమన్నా భాటియా ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఆకట్టుకునే కథాంశంతో ఇంటెన్స్ యాక్షన్ బ్లెండ్ చేయగల ఎబిలిటీ వున్న దర్శకుడు సంపద్ నంది ఈ ప్రతిష్టాత్మ ప్రాజెక్ట్‌ని సూపర్‌విజన్ చేస్తున్నారు. అతని గైడెన్స్‌లో, 'ఓదెల 2' ఎమోషన్స్, థ్రిల్స్, ఆడ్రినలిన్ - పంపింగ్ యాక్షన్ సన్నివేశాల రోలర్ -కోస్టర్ రైడ్‌ను అందించడానికి రెడీ అవుతోంది.

ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సౌందర్‌రాజన్ డీవోపీ కాగా రాజీవ్‌నాయర్ అర్ట్ డైరెక్టర్. మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

నటీనటులు : తమన్నాభాటియా, హెబ్బా పటేల్, వశిష్టఎన్‌సింహ, యువ, నాగమహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్‌రెడ్డి, భూపాల్, పూజారెడ్డి.

సాంకేతిక సిబ్బంది: నిర్మాత: డి. మధు,



క్రియేటెడ్ బై: సంపత్‌నంది, బ్యానర్లు: మధుక్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్, దర్శకత్వం: అశోక్ తేజ, డీవీపీ: సౌందర్‌రాజన్, ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, ఆర్ట్ డైరెక్టర్: రాజీవ్‌నాయర్, పీఆర్వో: వంశీ -శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో తదితరులు.

# 'డబుల్ ఇస్మార్ట్' ఫస్ట్ సింగిల్ స్టెప్పా మార్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ - ఇండియా పిల్మ్ 'డబుల్ ఇస్మార్ట్'తో మరోసారి ప్రే క్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రాన్ని పూరి జగన్నాధ్, ఛార్మికౌర్ సగర్వంగా నిర్మించారు. ఈ మూవీ ఆగస్ట్ 15, 2024న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్‌లను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. ఫస్ట్‌పార్ట్‌కి చార్ట్ - బస్టర్ ఆల్బమ్, అద్భుతమైన బీజీఎం అందించడానికి మ్యూజికల్ కంపోజర్ మణిశర్మ ఇప్పుడు మళ్లీ అదరగొట్టబోతున్నారు. ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్'ని జులై 1న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. శివుడి విగ్రహం ముందు రామ్‌పోతినేని కంప్లీట్ స్టైలిష్ వెబ్‌లో డ్యాన్స్ చేస్తున్నట్లు ప్రజెంట్ చేసిన అద్భుతమైన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఎలక్ట్రిఫైయింగ్ ట్యూన్‌గా మాస్ ప్రేక్షకులకు ఇన్స్టంట్ ఎడిక్షన్ కానుంది. రామ్ డ్యాన్స్ మూవ్స్ మెయిన్ హైలెట్‌గా ఉంటాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేయగా, భాస్కరభట్ల లిరిక్స్, అనురాగ్ కులకర్ణి వోకల్స్‌ని అందించారు. మాస్ యాక్షన్



ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీ సంజయ్‌దత్ మెయిన్ విలన్, కావ్యథాపర్ ఫిమేల్ లీడ్‌గా నటించారు. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.


నటీనటులు: రామ్‌పోతినేని, సంజయ్‌దత్, కావ్యథాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరిజగన్నాథ్, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, బ్యానర్: పూరి కనెక్ట్స్, సీఈవో: విష్, సంగీతం: మణిశర్మ, సినిమాటోగ్రఫీ: సామ్ కె.నాయుడు, జియాని జియాన్నెలి, స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్, పీఆర్వో: వంశీ -శేఖర్, మార్కెటింగ్: హ్యాష్ ట్యాగ్ మీడియా తదితరులు.

# అర్జునుడిగా మహేష్, రామ్‌చరణ్ సూట్ అవుతారు:

## ఫ్యాన్స్ టాక్

ప్రస్తుతం మన తెలుగు రాష్ట్రాల్లో అలాగే పాన్ ఇండియా వైడ్‌గా కూడా కల్కి (కల్కి2898 ఎడి) మ్యానియా ఏ రీరిలో నడుస్తుందో చూస్తున్నాం. అయితే ఈ సినిమా వచ్చాక దాదాపు అంతా మన పురాణాల కోసమే చర్చించుకుంటున్నారు. మెయిన్‌గా సోషల్ మీడియాలో యువత అంతా కల్కి మహాభారతం సీక్వెన్స్‌ల కోసమే మాట్లాడుకుంటుండగా అందులో ఒకో పాత్ర ఒకొ కరికి సెట్ అవుతుంది అని చెప్పు కుంటున్నారు. అలా కల్కిలో పవర్ఫుల్ పాత్రలు అర్జునిడిగా యంగ్ హీరో విజయ్ దేవరకొండ నటించగా ఈ రోల్‌కి గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ కూడా పర్ఫెక్ట్ సెట్





అవుతాడు. అని చరణ్ ఫ్యాన్స్ చెబుతున్నారు. ఇక అర్జునుడి రథసారథిగా అయితే సూపర్ స్టార్ మహేష్ యూనాని మస్‌గా సెట్ అవుతారని అందులో డౌట్ లేదని మహేష్ బాబు అభిమానులు మాత్రమే కాకుండా ఇతర అభిమానులు కూడా భావిస్తున్నారు. అయితే ఇవి కల్కిలో సాధ్యం అవుతాయి. అవ్వపు అనేది పక్కన పెడితే మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ ఉంది. ఆ సినిమాకి మాత్రం సాధ్యం కావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అదే దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి డ్రీం ప్రాజెక్ట్ 'మహాభారతమ్' ఈ సినిమా చేస్తానని జక్కన ఎప్పుడు నుంచో చెబుతుండగా ఈ సినిమాలో వారిని ఇలా చూడాలని అభిమానులు డిమాండ్, రిక్వెస్ట్ అన్నీ చేస్తున్నారు. మరి ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుంది అనేది ఇంకా ఆసక్తిగా మారిం ది. మరి చూడాలి జక్కన్న తన డ్రీం ప్రాజెక్ట్‌లో ఎవరె వరికి ఎలాంటి పాత్రలు ఇస్తారు అనేది.

# 'రౌతు కా రాజ్' స్ట్రీమింగ్'..

ఇండియాలో అతిపెద్దదైన ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5. ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్త ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించడంలో తన ప్రత్యేకతను జీ5 నిరూపించుకుంటూనే ఉంది. అందులో భాగంగా డైరెక్టర్ డిజిటల్ ఫిల్మ్ 'రౌతు కా రాజ్' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ఈ థ్రిల్లింగ్ మిస్టరీ ఫిల్మ్‌ను ఆనంద్ సురాపూర్‌నే దర్శకత్వంలో జీ స్టూడి యోస్, ఫాట్ ఫిష్ రికార్డ్స్ నిర్మించాయి. బాలీవుడ్ విలక్షణ నటుడు నవాజుద్దీన్ సిద్ధికీ ఇందులో సమర్థవంతమైన పోలీస్ ఆఫీసర్ దీపక్ నేగి పాత్రలో నటించారు. ఉత్తరాఖండ్‌లోని రౌతు కీ బేలి అనే పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో రాజేష్ కుమార్, అతుల్‌తివారీ, నారాయణి శాస్త్రి కీలక పాత్రలు పోషించారు. గత ఏడాది జీ5లో విడుదలైన మంచి విజయాన్ని సొంతం చేసుకున్న హడ్డీ తర్వాత జీ5, జీ స్టూడియోస్ నవాజుద్దీన్ సిద్ధికీ కలయికలో వస్తున్న చిత్రం కావడంతో 'రౌతు కా రాజ్' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పదిహేనేళ్లుగా ఒక హత్య వంటి పెద్ద నేరం జరగని ఒక పట్టణంలో అంధుల పాఠశాలలో వార్డెన్ అనుమానాస్పదంగా మరణిస్తాడు. అతన్ని ఎవరు .. ఎందుకు చంపారనే పాయింట్ మీద రౌతు కా రాజ్ సినిమాను రూపొందించారు. ఆ ప్రాంతానికి చెందిన పోలీస్ స్టేషన్‌లోని స్టేషన్ హెడ్ ఆఫీ సర్ దీపక్ నేగి (నవాజుద్దీన్ సిద్ధిఖీ), స్టేషన్‌లోని ఇన్‌స్పెక్టర్ దిమ్రి (రాజేష్‌కుమార్)తో కలిసి కేసుని ఛేధించడానికి రంగంలోకి దిగు తాడు. సినిమాలోని ప్రధాన పాత్రల మధ్య చక్కటి హాస్యం కలగలిసిన సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమాను డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కించారు. 54వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో గాలో ప్రీమియర్‌గా చిత్రాన్ని ప్రదర్శించగా ప్రేక్షకుల నుంచి చక్కటి స్పందన వచ్చింది. ఇప్పుడీ చిత్రంజీ5లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సందర్భంగా నవాజుద్దీన్ సిద్ధిఖీ మాట్లాడుతూ 'క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ చిత్రాలను ఎంజాయ్ చేసే ప్రేక్షకుల్లో నేను ఒకడిని. రౌతు కా రాజ్ సినిమా విషయానికి వస్తే ఎవరై ఊహించని ట్విస్టులతో ప్రేక్షకులకు ఇది నచ్చుతుందని గట్టి నమ్మకం ఉంది.



30-6pg5.qxd:30-6pg5.qxd 01/01/01 6:53 AM Page 1



# నెహ్రూ 'పంచశీల' ఒప్పందమే మేలు!



## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు

**బీజింగ్, జూన్ 29 :** విదేశీ విధానానికి సంబంధించి భారత్ తీసుకొచ్చిన పంచశీల ఒప్పందం మెరుగైందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అన్నారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విధానాలపై ఆయన ప్రశంసలు కురిపించాయి. వాస్తవాదీన రేఖ వెంబడి సరిహద్దు వివాదానికి సంబంధించి భారత్‌తో ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత విదేశాంగ విధానంలో ప్రధానమైన పంచశీల ఒప్పందాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న ఘర్షణలకు ముగింపు పలకడానికి ఆఐదు సూత్రాలు మెరుగ్గా పని చేస్తాయన్నారు. భారత్ - చైనా మధ్య కుదిరిన ఒప్పందాన్ని 'పంచశీల ఒప్పందాన్నికి 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిన్‌పింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఈ ఒప్పందం అనివార్యమైన చారిత్రక పరిణామం.. శాంతి, అభివృద్ధికి ఈ ఐదు సూత్రాలు సమాధానమిచ్చాయి. చైనా-భారత్, చైనా మయన్మార్‌తో సంయుక్త ప్రకటనల్లోనూ ఈ సూత్రాలను మా నాయకత్వం చేర్చింది. దేశాల మధ్య బలమైన సంబంధాలకు వీటిని ప్రాథమిక నిబంధనలుగా చేర్చాలని సంయు క్తంగా పిలుపునిచ్చింద్ధి అని జిన్‌పింగ్ గుర్తుచేశారు. మొదట ఈ పంచశీల ఒప్పందం ఆసియాలో పుట్టింది. ఆ తర్వాత ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. 1960ల్లో మొదలైన అలీనోద్యమానికీ ఈ ఐదు సూత్రాలు మార్గదర్శకంగా నిలిచాయి. అంతర్జాతీయ సంబంధాలు, అంతర్జాతీయ చట్టాలకు ఈ సూత్రాలు ఓ ప్రమాణాన్ని నిర్దేశించాయి. వర్తమాన సంఘర్షణలను అంతం చేయడంలోనూ ఇవి ఉపయోగపడతాయి. ప్రపంచ భద్రత కోసం మేం తీసుకొస్తున్న గ్లోబల్ సెక్యూరిటీ ఇనిషియేటివ్‌లోనూ ఈ విధానాలను అనుసరించాలనుకుంటున్నాం్ద అని చైనా అధినేత వెల్లడించారు. పంచశీల ఒప్పందం: పొరుగుదేశాలకు సంబంధించి ఒకరి అంతరంగిక వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదనే ఉద్దేశంతో భారత్ - చైనా మధ్య ఈ ఒప్పందం కుదిరింది. 1954లో ఇరు దేశాల అప్పటి ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, చౌ - ఎన్‌లై దీనిపై సంతకాలు చేశారు. 1960లో నెహ్రూ ప్రారంభించిన అలీనోద్యమంతో ఈ విధానాలు ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందాయి. దీనిలోని అంశాలు : సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను పరస్పరం గౌరవించడం, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం, దాడులు, అక్రమణలకు దిగకపోవడం, వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం, అంతర్జాతీయ సంబంధాల్లో పరస్పర గౌరవం, సహకారం కోసం కృషి చేయడం, పొరుగు దేశాలతో శాంతియుత సహజీవాన్ని ప్రోత్సహించడం.



## జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంజయ్ ఝా

**న్యూఢిల్లీ,జూన్ 29:** జనతాదళ్ యునైటెడ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపి సంజయ్‌ఝాను నియమించారు. ఢిల్లీలోజెడియు జాతీయ కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌పై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నో ఏళ్లుగాపెండింగ్‌లోఉన్న ప్రత్యేక హోదాను బీహార్‌కు ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్‌చేస్తూ ఆమీటింగ్‌లో బీహార్ సిఎం నితీశ్‌కుమార్ తీర్మానంచేసారు. బీహార్ రాష్ట్ర వృద్ధికి ప్రత్యేక ప్యాకేజి అవసరం అన్నారు. ఇటీవలే రిజర్వేషన్‌కోటాను 65శాతానికి పెంచుతూ బీహార్‌లో తీర్మానంచేసిన విషయం తెలిసిందే. ఆ కోటా పెంపుఅంశాన్ని రాజ్యాంగం లోనితొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలని జెడియు ప్రతిపాదించింది. అలాగేనీటిపేపర్ లీకేజిపై కఠిన చర్యలు తీసుకోవాలని పరీక్షల్లో అక్రమాలు అరికట్టేందుకు పార్లమెంట్‌లో బలమైన చట్టం ఆమోదించాలని జెడియుకోరింది. తాము ఎప్పటికీ ఎన్డీయే భాగస్వామిగానే కొనసాగుతామని జెడియు సమావేశంలో పలువురునేతలు స్పష్టంచేసారు. శనివారం నాటి సమావేశంలో సంజయ్‌ఝా నియామకం, ఎన్డీయేలోనే కొనసాగడం వంటి రెండు కీలక నిర్ణయాలను ఆమోదించారు.

# ఎమర్జెన్సీలోకూడా మమ్మల్ని దేశద్రోహులనలేదు!

## ఆర్జేడి అధినేత లాలూప్రసాద్ యాదవ్



**పాట్నా,జూన్ 29:** ఎమర్జెన్సీలో ఇందిరాగాంధీ మమ్మల్ని కూడా జైలులో పెట్టారు. కానీ మమ్మల్ని దేశద్రోహులని ఏనాడూ విమర్శించలేదని ఆర్జేడి వ్యవస్థాపక అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. కానీ ప్రధానిమోడీ ఇపుడు ఎమర్జెన్సీపై పదేపదే ప్రసంగాలుచేస్తూ విపక్ష నేతలను దేశద్రోహులుగా చిత్రిస్తున్నారని విమర్శించారు. జర్నలిస్టు నళిని వర్మతో కలిసి లాలూప్రసాద్ రాసిన ది సంఘ్ సైలెన్స్ ఇన్ 1975 పుస్తకాన్ని ఆవిష్కరించారు. వ్యాసంలో బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 1975 దేశ ప్రజాస్వామ్యంపనై మచ్చవంటిదే అయినా కూడా 2024లో దేశంలోప్రతిపక్షాలను గౌరవించని పరిస్థితిని చూస్తున్నామన్నారు. జయప్రకాష్ నారాయణ్ ఆధ్వర్యంలో ఆనాడు ఏర్పాటుచేసిన కమిటీకి తాను కన్వీనర్‌గా వ్యవహరించానని, ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం అమలుచేసిన అకృత్యాలపై పోరాడేందుకు ఈ కమిటీ ఉద్యమాన్ని నడిపిందన్నారు.

మీసా చట్టం కింద తాను 15 నెలలపాటు జైలులో ఉన్నానని గుర్తుచేస్తూ ఇపుడు ఎమర్జెన్సీపై మాట్లాడుతున్న నేతలెవ్వరూ ఆనాడు కనిపించలేదన్నారు. ఇప్పటి మోడీ, జెపి నడ్డా ప్రధాని కేబినెట్‌సహ చరులు ఇపుడు ఊకదంపుడు ప్రసంగాలు చేస్తున్నారని స్వాతంత్ర్య విలువలు అంటూ లెక్చర్లు ఇస్తున్నారన్నారు. ఆనాడు ఇందిరాగాంధీ మాలో చాలామందిని జైళ్లలో పెట్టారని కానీ ఎప్పుడూ మమ్మల్ని దూషించలేదన్నారు. ఆమె కానీ ఆమె మంత్రులు కానీ మమ్మల్ని దేశ ద్రోహులుగాను, జాతి వ్యతిరేకులని ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాం గాన్ని విస్మరించే పని ఎప్పుడూ చేయలేదన్నారు. 1975 ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యంపై మచ్చ వంటిదేనని కానీ ఇపుడు ప్రతిపక్షాన్ని గౌరవించని పరిస్థితిని 2024లోనే చూస్తున్నామన్నారు.

ఇదిలా ఉంటే పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి చేసిన ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము సైతం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎమర్జెన్సీ చీకటిరోజులని అభివర్ణించారు. దేశం మొత్తం ఎమర్జెన్సీలో హాహాకారాలుచేసిందని, అయితే దేశం రాజ్యాంగేతర శక్తులపై విజయం సాధించిందని రాష్ట్రపతి అన్నారు. రాష్ట్రపతిప్రసంగంపై విపక్షనేతలనుంచి భారీ ఎత్తున నిరసన వెల్లడయిన సంగతి తెలిసిందే. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చౌకబారుప్రశంసలు పొందాలనిచూస్తున్నారని, అందుకనే రాష్ట్రపతి ప్రసంగాన్ని కూడా అబద్ధాలతో నింపి ఇచ్చారని అన్నారు. అందువల్లనే భారతప్రజలు 2024 ఎన్నికల్లో బిజెపికి కొంత గుణపాఠం చెప్పినా ఎన్డీయే నేతలు మారలేదన్నారు.

# ఎమర్జెన్సీ అంశం ఇప్పడెందుకు?: పవార్

**న్యూఢిల్లీ, జూన్ 29 :** ప్రధాని ఇందిరాగాంధీ నాడు దేశంలో విధించిన 'ఎమర్జెన్సీపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలపై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ మండి పడ్డారు. స్థాయికి తగినట్లు ఆయన సభలో మాట్లాడలేదని విమర్శలు గుప్పించారు. శనివారం విలేకరు సమావేశంలో పాల్గొన్న పవార్. స్పీకర్ పై ఈ వ్యాఖ్యలు చేశారు.'లోక్‌సభ స్పీకర్ పదవిలో ఉన్న ఓం బిర్లా అసందర్భంగా ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించారు ఇది ఆయన స్థాయికి ఏమాత్రం తగదు. ఈ చీకటి అధ్యాయం ముగిసిన 50 ఏళ్లు కావస్తోంది. ప్రస్తుతం ఈ అంశాన్ని తెర మీదకు ఎందుకు తీసుకొస్తున్నారు? రాజకీయంగా ఇలాంటి ప్రకటనలు చేయడం స్పీకర్ విధుల్లో భాగమా? ఇది ఎంతమాత్రం ఆమోద యోగ్యంకాద్ధు అని శరద్‌పవార్ ప్రశ్నించారు?



లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఎన్నుకోవడాన్ని పవార్ స్వాగతించారు. రాహుల్ తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించగలరంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. పార్లమెంటులో బిజెపి మెజారిటీ లేదనడంలో ఏ సందేహం లేదు. బీహార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు నీతీష్ కుమార్, చంద్రబాబు మద్దతే లేకుంటే కేంద్రలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయేవారు. దీన్ని మోడీ సర్కార్ అంగీకరించకపోయినా..దేశ ప్రజలకు వాస్తవమేంటో స్పష్టం అవుతోంద్ధి అని ఆరోపించారు. కాగా .. మహారాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంపై శరద్‌పవార్ తీవ్ర విమర్శలు చేశారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలదృష్టిని ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నం మాత్రమేనని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. మన దగ్గర రూ.70 ఉన్నప్పుడు రూ.100 ఎలా ఖర్చుచేయగలమో ఆలోచించండి? అధికారం చేజిక్కించుకునేందుకు ఇదొక వ్యూహం మాత్రమే. ఈ బడ్జెట్‌ను స్వీకరించేందుకు ప్రజలు సిద్ధంగా లేర్ధు అని పేర్కొన్నారు.

## ఎఐ స్వరంతో లేడీ మాయ

### మహిళ నుంచి రూ.6 లక్షలు దోపిడి!

**ముంబయి, జూన్ 29:** ఎఐ సాంకేతిక ద్వారా ఫోన్లో పురుషుడిలా వాయిస్‌తో పొరుగింటి యువతి మోసం చేసింది ఓ మహిళ. బాధితురాలి నుంచి రూ.6 లక్షలకు పైగా కాజేసింది. ఈ సాంకేతిక ద్వారా కొందరు మోసాలకు తెరలేపుతున్నారు. తాజాగా ఓ మహిళ ఎఐ ద్వారా పురుషుడిలా వాయిస్ మార్చి మరో యువతిపై బెదిరింపులకు దిగింది. ఆమె నుంచి రూ.6 లక్షలకు పైగా కాజేసింది.ఈ ఘటన మహరాష్ట్రలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. థానే జిల్లాకు చెందిన ఓమహిళ ఎఐను ఉపయోగించి ఈ మోసానికి పాల్ప డింది. పురుషుడిలా తన పొరుగింటి యువతికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడింది. ఆమెను మానసికంగా ఇబ్బందులకు గురిచేసింది. ఈ క్రమంలో బాధితురాలి నుంచి డబ్బు డిమాండ్ చేసింది. అలా రూ. 6 లక్షలకు పైగా దోపిడీ చేసింది. వేధింపులు తాళలేని బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. ఎఐ సాంకేతికతో ఇదంతా చేసింది పొరుగింటి మహిళ అని తెలిసి అంతా షాకయ్యారు. దీనిపై కేసు నమోదు చేసి శనివారం ఆ మహిళను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

## తొలి బ్యాచ్‌ను జెండా ఊపి ప్రారంభించిన లెఫ్టినెంట్ గవర్నర్



**జమ్ము, జూన్ 29:** అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం అయిన సందర్భంగా జమ్ముకాశ్మీర్‌లో భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లుచేసారు. యాత్రీకుల భద్రతముఖ్యమని ఇటీవలి ఉగ్రవాదుల దాడులతో అటు రాష్ట్రపోలీసులు, కేంద్ర బలగాలు కూడా మరింత అప్రమత్తం అయ్యాయి. జమ్ము కాశ్మీర్‌యంత్రాంగం ఈసారి జమ్ము శ్రీనగర్ నేషనల్ హైవేపై ఉద్ధంపూర్‌జిల్లాలో భారీ ఎత్తున భద్రత ఏర్పాట్లుచేసింది. 52 రోజులపాటుసాగే అమర్‌నాథ్ యాత్రకు యాత్రీకులతోపాటే సమగ్ర భద్రతా ఏర్పాట్లు కొనసాగేలా చూస్తోంది. అమర్‌నాథ్ యాత్రకు బేస్‌క్యాంప్‌గా భావిస్తున్న టిక్రిలోని మంథాల్ ప్రాంతంవద్ద ఉన్న కాళి మాతా మందిరం వద్ద మరింత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేసారు. ముందురోజు ఉదయం నుంచే జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మొదటి బ్యాచ్ యాత్రీకులను అమర్‌నాద్ యాత్రకు జెండాఊపి ప్రారంభించారు. జమ్ములోని బేస్‌క్యాంప్‌నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. గడచిన మూడునాలుగేళ్లుగా భారీ ఏర్పాట్లుచేస్తున్నామని,జమ్ముకాశ్మీర్ యంత్రాంగం యాత్రీకుల భద్రతకోసం అన్ని ఏర్పాట్లుచేసిందన్నారు. ఉధంపూర్ డిప్యూటి కమిషనర్ సలోని రాయ్ మాట్లాడుతూ అదనంగా సిసిటివి కెమేరాలను కూడా ఏర్పాటుచేసామని, జాతీయ రహదారిపైనా ఈ కేమేరాలుపనిచేస్తాయన్నారు. సుమారు పది సిసిటివి పాయింట్లు ఉధంపూర్ నుంచి బనిహాల్‌వరకూ నిరంతరం నిఘాతో పనిచేస్తాయని అన్నారు. మార్గమ ధ్యంలో అమర్‌నాథ్‌యాత్రీలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆహారం, మంచినీరు అందిస్తారని, అలాగే వారియాత్రకు అనుగుణంగా నిరాఘాటంగా విద్యుత్‌సరఫరాకొనసాగిస్తారని చెప్పారు.

## కేరళలో అధికార సిపిఎంపై హవాలా లావాదేవీల ఆరోపణలు

**తిరువనంతపురం, జూన్ 29:** కేరళలో అధికార సిపిఐ(ఎం)కు చెందిన భూమి, బ్యాంకు డిపాజిట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) జప్తు చేసింది. కరువాన్నూర్ సర్వీస్ కోఆపరేటివ్ బ్యాంకు కుంభకోణంలో హవాలా లావాదేవీలపై ఇడి దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో సిపిఐ(ఎం) భూమి, బ్యాంకు డిపాజిట్లు జప్తు చేశామని ఇడి వర్గాలు తెలిపాయి. కానీ తాము హవాలా లావాదేవీలకు పాల్పడలేదని, తప్పు చేయలేదని సిపిఐ(ఎం) వాదిస్తోంది. సిపిఐ(ఎం) ఆస్తులను హవాలా లావాదేవీల నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద జప్తు చేశామని ఇడి వర్గాలు తెలిపాయి. త్రిసూర్ జిల్లాలో రూ. 10 లక్షల విలువైన భూమి, సిపిఎంకు చెందిన ఐదు గుర్తుతెలియని రూ. 63 లక్షల బ్యాంకు డిపాజిట్లు జప్తు చేసింది.

# అణుసామర్థ్య స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణులను తయారుచేస్తాం

## అమెరికాకు పుతిన్ హెచ్చరిక



**మాస్కో, జూన్ 29:** అణు సామర్థ్యం గల స్వల్ప, మధ్యశ్రేణి క్షిపణుల తయారీని పునః ప్రారంభిస్తామని శుక్రవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. అమెరికాను హెచ్చరించారు. ఈ క్షిపణులను ఆసియా, ఐరోపాలో అగ్రరాజ్యం మోహరించిందన్న వార్తల నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్య చేశారు. స్వల్ప, మధ్యశ్రేణి అణు క్షిపణులను ధ్వంసం చేయాలని 1987లో అమెరికా, రష్యా మధ్య ఇంటర్‌మీడియట్ రేంజ్ న్యూక్లియర్ ఫోర్సెస్ ఒప్పందం (ఐఎన్ఎఫ్) కుదిరింది. అయితే మాస్కో దీన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొంటూ 2019లో ఆ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగింది. 'ఈ క్షిపణి వ్యవస్థలను అమెరికా తయారుచేస్తోందని ఇప్పుడే మాకు తెలిసింది. ఒప్పందం నుంచి అమెరికా తొలగినా.. మేం మాత్రం వాటిని ఉత్పత్తి చేయలేదు. ఇప్పటికే డెన్మార్క్‌లో విన్యాసాల కోసం అని చెప్పి వాటిని ఐరోపాకు అమెరికా తీసుకొచ్చింది. ఇవి ఫిలిప్పీన్స్‌లోనూ ఉన్నాయని ఇటీవల ప్రకటించారు. దీన్ని బట్టి చూస్తే మేం కూడా ఈ ఆయుధ వ్యవస్థను తయారుచేసుకోవాలి' అని పుతిన్ తెలిపారు.



శనివారం న్యూఢిల్లీలో ఎన్‌డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రదర్శన తిలకిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# కేంద్రానికి నీతీష్ కుమార్ మెలిక

## 'ప్రత్యేక హోద్ధా ఇవ్వాలంటూ తీర్మానం!

**న్యూఢిల్లీ, జూన్ 29 :** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రత్యేక హోదా అంశాన్ని లేవనెత్తారు. పార్టీ సమావేశంలో దీనిపై కీలక తీర్మానం చేసింది. జనతాదళ్(యునైటెడ్) జాతీయ కార్య వర్గ సమావేశం శనివారం జరిగింది. కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామికగా ఉన్న నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూపార్టీ మోడీ సర్కారుకు మెలిక పెట్టింది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి నెలరోజులైనా కాకముందే తమ డిమాండ్లకు తెరతీసింది. తమ రాష్ట్రం బీహార్‌ప్రత్యేక హోదాఇవ్వాలని అడిగింది. ఈ మేరకు పార్టీ సమావేశంలో దీనిపై తీర్మానం చేసింది. జనతాదళ్ జాతీయ కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ఇందులో బీహార్‌ను ప్రత్యేక హోదా లేదా ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీసుకొచ్చిన తీర్మానాన్ని పార్టీ అమోదించింది. దీంతో పాటు ప్రశ్నపత్రాల లీకేజీ నిందిలకు ప్రత్యేక, కఠినశిక్ష విధించాలని డిమాండ్ చేసింది. పరీక్షల్లో అక్రమాలను నివారించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక,కఠిన చట్టం చేయాలని కోరింది. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ఓ తీర్మానాన్ని రాష్ట్ర కేబినెట్ గతేడాది నవంబరులో ఆమోదించింది. అయితే, అప్పటి నితీష్ కుమార్.. ఆర్జేడీ,కాంగ్రెస్ మద్దతుతో ఏర్పాటైన సంకీర్ణ ప్రభుత్వానికి న్యాయకత్వం వహించారు. ఈ



ఏడాది జనవరిలో ఈ కూటమికి గుడ్‌బై చెప్పిన సిఎం మళ్లీ బిజెపి గూటికి చేరిన విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే కేంద్రంలో ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా మారారు. 12 మంది సభ్యుల బలంతో కూటమిలో మూడో అతి పెద్ద పార్టీగా జేడీయే ఉంది. ఈ క్రమంలో 'ప్రత్యేక హోద్ధా అంశాన్ని నీతీష్ పార్టీ తాజాగా లేవనెత్తడం ప్రాధాన్యత సంతరించుకుంది. సమావేశం అనంతరం జెడియూ సీనియర్ నేత ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ కొత్తదేమీకాదు. రాష్ట్ర వృద్ధి పథాన్ని వేగవంతం చేయడం, సవాళ్లను పరిష్కరించడంలో ఇది కీలకమైన దక్ష అనిఅన్నారు. ఇక, ఇదే సమావేశంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సీనియర్ నేత సంజ్‌ఝాను ఎన్నుకొన్నారు.

# 'నీట్'ను రద్దు చేయండి

## ప్రధాని, 8 రాష్ట్రాల సిఎంలకు స్టాలిన్ లేఖలు



**న్యూఢిల్లీ,జూన్ 29:** విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలనుంచి తమిళనాడును మినహాయించాలని రాష్ట్రముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ ప్రధాన మంత్రి మోడీతోపాటు ఎనిమిది రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖరాసారు. వృత్తివిద్యాకోర్సుల్లో ఎంపికకోసం నిర్వహిస్తున్న ఈ ఎంపిక విధానం లోపభూయిష్టంగా ఉందని, ఈ కోర్సులు కేవలం 12వ తరగతి మార్కులు విద్యార్హతతో ఉన్నాయని దీనివల్ల విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెరిగిపోతున్నదన్నారు. అలాగే నీట్‌ను జాతీయ స్థాయిలో రద్దుచేయాలని కూడా ప్రధానినికోరారు. ప్రధానితోపాటు స్టాలిన్ ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్; జార్ఖండ్; కర్ణాటక, కేరళ, పంజాబ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా లేఖలురాసారు. తమిళనాడు అసెంబ్లీ ఇప్పటికే నీట్‌ను రద్దు చేయాలని కోరుతూ తీర్మానించిందని, అదే తరహాలో నీట్‌ను నిషేధించాలని కోరుతూ మీ అసెంబ్లీల్లోకూడా తీర్మానాలు చేయాలనికోరుతూ లేఖలు రాసారు. ఈసమస్య తీవ్రతను పరిగణనలోనికి తీసుకోవాలని మీ శాసనసభలో కూడా తమిళనాడుతరహాలో తీర్మానంచేయాలని కోరారు.

అంతేకాకుండా ఇండియా కూటమి నేత రాహుల్ గాంధీకి సైతం లేఖరాస్తూ నీట్ పరీక్ష నుంచి తమిళనాడును మినహించేటట్లు తమకు మద్దతివ్వాలని అభ్యర్థించారు. నీట్‌ను నిషేధించాలని, తమిళనాడు చేసిన తీర్మానాన్ని పార్లమెంటులోప్రస్తావించాలని ఆయన రాహుల్‌కు విజ్ఞప్తిచేసారు. ఇండియా కూటమి కూడా విద్యార్థులప్రయోజనాలను దృష్టిలోపెట్టుకుని నీట్‌ను రద్దుచేయాలని కోరుతూ తీర్మానించాలని ఆయన కోరారు. ఇటీవలినీట్‌పరీక్షలో జరిగిన అవకతవకలపై ఇతర విపక్ష పార్టీల రాష్ట్రాలు కూడా తమ వాణిని వినిపిస్తున్న అంశాన్ని గుర్తుంచుకుని నీట్‌నుంచి తమిళనాడును మినహాయించాలని, అలాగే జరిగిన నీట్‌పరీక్షను రద్దు చేయాలని ఆయన కోరారు.



# సైనిక విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు

## లడఖ్‌లో ఐదుగురు జవాన్ల మృతి!

**లాద్దాఖ్, జూన్ 29:** లడఖ్‌లో జరిగిన సైనిక విన్యాసాల్లో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు మృతి చెందారు. చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన చోటు చేసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్‌లోని వాస్తవాధీన రేఖ సమీపంలో గల న్యోమా - చుషుల్ ప్రాంతంలో భారత సైన్యం విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు సంభవించాయి ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. లేహ్‌కు 148 కిలోమీటర్ల దూరంలోని బోధి నదిలో శనివారం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విన్యాసాల్లో భాగంగా యుద్ధ ట్యాంక్‌లతో నదిని దాటుతుండగా ఈ వరదలు సంభవించాయి. దీంతో నదిలా నీటి ఉధృతి పెరిగి టీ -72 ట్యాంక్ మునిగిపోయింది. అందులోని ఐదుగురు జవాన్లు నదిలో కొట్టుకుపోయాయి. అప్రమత్తమైన సైన్యం వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. జవాన్లకోసం నదిలో గాలించింది. అయితే, దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు.

ఐదుగురి మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. మృతుల్లో జూనియర్ కమిషన్డ్ అధికారి కూడా ఉన్నారు.ప్రమాదంపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'ట్యాంక్‌తో నదిని దాటుతుండగా జరిగిన దురదృష్టకర ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం విచారకరం. దేశం కోసం మన సైనికుల అపారసేవలను ఎప్పటికీ మర్చిపోలేం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిజేస్తున్నా. ఈ క్లిష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుంద్ధి అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

30-6Pg6exHMNWJQE.qxd:30-6Pg6exHMNWJQE.qxd 01/01/01 7:44 AM Page 1



# సరాకా లేబొరెటరీలో భారీ అగ్నిప్రమాదం

### ప్రాణనష్టం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్న కార్మికులు

### ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం

### భయాందోళనలో చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు

### ప్రమాద సంఘటనను పరిశీలించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



కాలిబూడిదైన సరాకా పరిశ్రమ బ్లాక్, పరిశ్రమలో అలుకున్న దట్టమైన పొగ, పంటపొలాల్లోకి ప్రవహించిన రసాయనాలు, ప్రమాద ఘటనను పరిశీలిస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), జూన్ 29ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలంలో పారిశ్రామికవాడ పైడిభీమవరం సరాక లేబొరేటరిలో శనివారం భారీ అగ్ని ప్రమాదం సంబవించింది. పరిశ్రమలోని కేమ్ ప్రోడక్షన్ బ్లాక్‌లో తొలిత ప్రమాదం సంబవించగా ఆబ్లాక్‌లో డ్రమ్ములతో రసాయనాలను నిల్వ ఉంచడం వలన ఈ ప్రమాదాన్ని నివారించడానికి వీలు పడలేదు. దింతో ఆబ్లాక్ మొత్తం అగ్నికి ఆహుతయ్యింది. ఈ ప్రమాదం కారణంగా భారీగా ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అంచనా. ప్రమాద సమయంలో పరిశ్రమలో పొగ అల్లుకోవడంతో అసలు పరిశ్రమలో ఏమి జరుగుతుందోనని ఒక వైపు కార్మికులు, మరోవైపు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు.

**ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం**

సరాకా పరిశ్రమలో సంబవించిన ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరిశ్రమ యాజమాన్యం ఎటువంటి భద్రత నియమాలను పాటించడం లేదని అందువలన పరిశ్రమలో ఎప్పటికప్పుడు ప్రమాదాలు సంబవిస్తున్నాని కార్మికులు వాపోతున్నారు. ఇటీవల ఇదే పరిశ్రమలో పాణనష్టం కూడా జరిగింది. అయినప్పటికీ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం వీడపోవడంతో ఈ ప్రమాదం సంబవించిందని కార్మికులు చెబుతున్నారు. పరిశ్రమలో శనివారం సంబవించిన ప్రమాద సమయంలో కూడా యాజమన్యాం నిర్లక్ష్యం వహించడం వలనే స్వల్ప ప్రమాదం భారీ ప్రమాదంగా మారిందని కార్మికులు చెబుతున్నారు. ప్రమాదం జరగడంతో చుట్టుప్రక్కల ప్రాంతమంతా పొగతో అలుముకుంది. స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు, కార్మికులు ఇచ్చిన సమాచారంతో రణస్థలం ఆగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు.

**భయాందోళనలో చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు**

సరాకా పరిశ్రమలో ప్రమాదం సంబవించిందనే సమాచారం తెలియగానే చుట్టు ప్రక్కల గ్రామాలు నారువ, మెంటాడ, బోయపాలెం, అక్కయ్య పాలేం, గొల్లమెంటాడ గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు. ఒక్కసారిగా పరిశ్రమ నుంచి మంటలు వ్యాపించడంతో ప్రాణ నష్టమేమైనా జరిగిందోనని సమీప ప్రాంత ప్రజలు హాడలీపోయారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవలే ఇదే పరిశ్రమలో చోటు చేసుకున్న ప్రమాదంలో ప్రాణ నష్టం కూడా జరిగింది.

**ప్రమాద ఘటనను పరిశీలించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్:** సరాకా లేబొరేటరిలో ప్రమాదం సంబవించినట్లు సమాచారం అందడంతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హుటాహుటీనా ప్రమాద ఘటనకు చేరుకొని ప్రమాద వివరాలను యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ప్రమాదాలు జరుగకుండా ఉండే తగిన భద్రతలు పాటించాలని ఆయన యాజమాన్యానికి సూచించారు.

**పంట పొలాల్లోకి రసాయనాలు**

సరాకా పరిశ్రమలో జరిగిన ప్రమాదం కారణంగా వెలువడిన రసాయనాలు పంటపొలాల్లోకి ప్రవహించాయి. పరిశ్రమ చుట్టు వ్యవసాయ భూములు కావడంతో ప్రస్తుతం భూముల్లో రైతులు వ్యసాయాన్ని సాగు చేస్తున్నారు. పరిశ్రమలో సంబవించిన ప్రమాదం కారణంగా రసాయనాలు పంటపొలాల్లోకి ప్రవహించడంతో పంటలకు ఎటువంటి నష్టం వాటిల్లుతుందోనని రైతులు అందోళన చెందుతున్నారు.

**సంఘటనను పరిశీలించిన డిఎఫ్ఓ**

సరాకా లేబొరేటరిలో సంబవించిన ప్రమాద సంఘనను ఆగ్నిమాపక జిల్లా అధికారి జిడ్డు మోహనరావు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

# కృష్ణాట్రిబ్యునల్-2

## కౌంటర్ దాఖలుకు గడువు కోరిన ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్ 29,ప్రభాతవార్త:** కృష్ణా ట్రిబ్యునల్ -2కు కౌంటర్ దాఖలు చేయడానికి మరో నాలుగు వారాలు గడువు కావాలని ఆంధ్రప్రదేశ్ వాటర్ రీసోర్స్ డిపార్టుమెంట్ ఇంజనీర్ ఇన్ ఛీప్ కోరారు. తెలంగాణ ప్రభుత్వం కృష్ణానది జలాలు నదిపరివాహక ప్రాంతం, సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా పంపిణీ చేయాలని జస్టిస్ బ్రిజేష్ కుమార్ ముందు ప్రతిపాదనలు పెట్టింది. బ్రిజెష్‌కుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టిఎంసిలలో తెలంగాణ 789.8 టిఎంసిల నీరు కేటాయించాలని కోరింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 11లోగా తన వాదనను ఫైల్ చేయాలని ట్రిబ్యునల్ 15మే 2024 ఆదేశించారు. జూలై 15,16న విచారణ చేయాల్సి ఉండటంతో తమకు మరో నాలుగు వారాలు గడువు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం పాలనలోకి రావడడంతో అడ్వకేట్ ఆన్ రికార్డు అడ్వకేట్ మహఫూజ్ ఏ నాజిక్ , అడ్వకేట్ జనరలన దమ్మలపాటి శ్రీనివాస్ ఇరువురు రాజీనామా చేశారు. కృషానది జలాల వివాదం ట్రిబ్యునలన-2కోసం న్యాయ నిపుణులను ఎంపిక చేయాల్సి వుండటంతో ఆ పనిలో ఉన్నామని ప్రభుత్వం తెలిపింది. జూలై 15,16 విచారణను వాయిదా వేయాలని కోరారు. ఆంధ్రప్రదేవ్ తెలంగాణ ప్రభుత్వాలు ప్రస్తుతం కృష్ణాజలాలను 512 టిఎంసిలు ఎపి, 299 టిఎంసిలు తెలంగాణ పంచుకుంటున్నాయి. ట్రిబ్యునల్ తీర్పు వెలువడే వరకు 50:50శాతం చొప్పున పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం పట్టుబడుతోంది. మరోవైపు తెలంగాణలో ప్రసుతతం ఉన్న ప్రాజెక్టుకలు 299 టిఎంసిలు, ఆసీఫ్ నగర్‌కు 2.54టిఎంసిలు, నిర్మాణదశలో ఉన్న ప్రాజెక్టుకు 238.4 టిఎంసిలు, పూర్తైన ప్రాజెక్టులకు 216టిఎంసిలు, జూరాలకు 9టి ఎంసిలు, మిషన్‌భగీరథ తాగునీటికి 55.44 టిఎంసిలు,పశువలు తదితర జీవజాలం తాగు నీటికి 19.83 పారిశ్రామిక అవసరాలకు 107.54 టిఎంసిలు, థర్మల్ పవర్ స్టేషన్‌కు 6.6టిఎంసిలు మొత్తంగా 954.9 టిఎంసిలు తెలంగాణకు కృష్ణాజలాలు దక్కాల్సి ఉందని ఇప్పటికే కెటిడబ్యుటి -2 తెలంగాణ ప్రభుత్వం నివేదించింది.

# ఎస్‌బిఐ ఛైర్మన్‌గా శ్రీనివాసులుశెట్టి

### సిఫార్సు చేసిన ఎఫ్ఎస్ఐబి

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త: స్టేట్** బ్యాంక్ ఆఫ్ ఇండియా తదుపరి ఛైర్మన్‌గా చల్లా శ్రీనివాసులుశెట్టిని నియమించనున్నారు. ప్రస్తుత ఛైర్మన్ దినేష్ కుమార్ ఖారా పదవీ కాలం ఈ ఏడాది అగస్టుతో ముగియనుంది. దీంతో ఆయన తర్వాత శ్రీనివాసులసెట్టి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థలకు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను నియమించేందుకు ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇనిస్టిట్యూషన్స్ బ్యూరో (ఎఫ్ఎస్ఐబి) శ్రీనివాసులను నియామకానికి సంబంధించి సిఫార్సు చేసింది. ఛైర్మన్‌గా సిఫార్సు చేయడం తెలంగాణకే గర్వకారణం. శ్రీనివాసులకు ఎస్‌బిఐలో 36 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉంది. జనవరి 2020లో ఎస్‌బిఐ పాలకవర్గంలో మేనేజింగ్ డైరక్టరుగా చేరారు. ప్రస్తుతం ఎస్‌బిఐ అంతర్జాతీయ బ్యాంకింగ్, గ్లోబల్ మార్కెట్స్ అండ్ టెక్నాలజీ వర్టికల్స్‌కు అధిపతిగా వ్యవహరిస్తున్నారు. అంతకు ముందు రిటైల్ అండ్ డిజిటల్ బ్యాంకిర్ వర్టికల్‌కు నాయకత్వం



వహించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ టాస్క్ ఫోర్స్, కమిటీలకు కూడా నాయకత్వం వహిస్తున్నారు. కాగా వ్యవసాయంలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ గ్రాడ్యూయేట్ చేశారు. 1988లో స్టేట్ బ్యాంక్‌లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా నియామకం జరిగింది. మూడు దశాబ్దాల పాటు సాగిన కెరీర్‌లో ఆయన కార్పొరేట్ క్రెడిట్, రిటైల్, డిజిటల్, అంతర్జాతీయ బ్యాంకింగ్ తదితర విభాగాల్లో అనుభం కలిగి ఉన్నారు.

# శివయ్య దర్శనానికి పోటెత్తుతున్న భక్తజనం

### శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక శనివారం సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శని త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి విశేష పూజలు, అభిషేకాలు జరిపించారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధులతో కళ కళ లాడింది. శనివారం బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు రాహు కేతు దోష నివారణ పూజలు, శనీశ్వరాభిషేకం జరిపించుకున్నారు.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్క సారిగా శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానంఅందించిన సమాచారంమేరకు సుమారు 30వేలమంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనంచేసుకున్నారని ఆలయాధి కారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈనేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల ఆట కట్టించుటకు అధికారులు సిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు

### మాజీ మంత్రి రజనీ పీఏపై పోలీసులకు ఫిర్యాదు

# రూ.5కోట్ల లంచం కోసం బెదిరింపు

### రూ.2.20 కోట్లు తీసుకున్నారని స్టోన్ క్రషర్స్ వ్యాపారుల ఫిర్యాదు

**అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లాకు చెందిన మాజీ మంత్రి విడదల రజనీ పీఏపై యడ్లపాడు పోలీసులకు ఫిర్యాదు అందించింది. ఈ మేరకు యడ్లపాడు స్టోన్ క్రషర్ వ్యాపారులు ఫిర్యాదుచేశారు. 2020లో మంత్రి రజనీ పిఏ రామ కృష్ణ రూ.5కోట్ల లంచం కోసం తమను బెదిరించారని రూ.2.20 కోట్ల రజనీ మరిది గోపి డీల్ సెట్ చేశారని పేర్కొన్నారు. కాగా రజనీ పీఏ రామకృష్ణ దందాకు అప్పటి విజి లెన్స్ ఎస్పీ జాషువా సహకరించారని బాధితులు ఆరోపించారు. తమను బెదిరించి రూ. 2.20 కోట్లు తీసుకున్నారని వారు పేర్కొన్నారు. ఈ మేరకు పల్నాడు అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతికి ఫిర్యాదు చేశారు.

## కెఆర్ఎంబి ఛైర్మన్‌గా అతుల్‌జైన్

**హైదరాబాద్,జూన్ 29,ప్రభాతవార్త:** కృష్ణా నది యాజమాన్య బోర్డు ఛైర్మన్‌గా అతుల్ జైన్ అడహక్ ప్రాతిపదికన నియమిస్తూ భారత ప్రభుత్వం సెక్రటరీ అనీల్‌కుమార్‌శర్మ ఉత్తర్వులు జారీచేశారు. జూలై 1 నుంచి ఆయన కెఆర్ఎంబి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. సెంట్రల్ వాటర్ ఇంజినీరింగ్ (గ్రూప్ ఏ)సర్వీసులో సీనియర్ అడ్మినిస్ట్రేట్ గ్రేడ్ నుంచి ఆయనను హయ్యర్ అడ్మినిస్ట్రేషన్ గ్రేడ్ సర్వీసుకు పదోన్నతి కల్పించి ఆయనకు వేతనం 1,82,200-2,24100 చొప్పున 2024 ప్యా నల్ ఇయర్ లో చెల్లించాలని జూలై 1 నుంచి అమలు చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# తీహార్ జైలులో కవిత అప్రూవర్‌గా మారబోతున్నారు: యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** తీహార్ జైలులో ఉన్న కవిత అప్రూ వర్‌గా మారబోతున్నారని కెటిఆర్, సంతోష్ ఇతర కుటుంబసభ్యులు ఢిల్లీకి వెళ్లి కవితకు నచ్చచెప్పే ప్రయ త్నం చేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం సిఎల్‌పి కార్యా లయంలో మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ ఎమ్మెల్యేలను ఫాంహౌజ్‌కు పిలిస్తే ఒక్కరు కూడా పోవట్లేదని అందరు ఢిల్లీకి పోతున్నారని ఎద్దేవా చేశారు. కేసిఆర్ జ్యుడిషియల్ విచారణ అంటూ మొదట అన్నది ఆయన పార్టీ వారే అయినా ఇప్పుడు దానికి హాజరుకాకుండాతప్పించుకుంటున్నారని ఆరోపించారు. చిన్న అభియోగానికి పివినర్సింహారావు కూడా విచారణ ఎదుర్కొన్నారని కెసిఆర్ ఎంత అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ మేక పోతు గాంభీర్యంతో రాజ్యాంగానికి వ్యతి రేకంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపిం చారు. దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో పేరుకుపోయిన సమస్యలను అనేకం పరిష్కరించారని భూస్వాములకు రియలర్టు బిజినెస్ దారులకు రైతుబంధు ఇవ్వకుండా కట్టడి





శనివారం సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

చేస్తున్నారన్నారు. పాఠశాల పిల్లలకు ప్రారంభం రోజునే పుస్తకాలు పంపిణీ చేశారిన ఏకరూపదుస్తులు ఇచ్చారని తెలిపారు. ధరణి సమస్యలు పరిష్కరించాడు అని ఆయన తెలిపారు. మిషన్ భగీరథకు 50వేల కోట్లు ఖర్చు పెట్టింద్రని అందులో అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని తెలిపారు. కాళేశ్వరం మిషన్ భగీరథ ఎందులో చూసినా అక్రమాలే అని ఆయన అన్నారు. కెసిఆర్‌అప్పుచేసి కట్టిన ప్రాజెక్టులు కూలిపోతుంటే తెచ్చిన అప్పులు కట్టడానికి రోజుకు 19గంటలు కష్టపడి పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

## మల్లేశ్వరునికి రు.40లక్షల విలువైన నాగాభరణం, ఇతర ఆభరణాలు



శ్రీమల్లేశ్వరునికి నాగాభరణం తదితర ఆభరణాలతో అలంకరించిన సందర్భంగా ఆభరణాలు అందించిన దాతలతో కెఎస్ రామారావు. నిత్యాన్నపథకానికి విరాళమిచ్చిన దాతకు దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 29, ప్రభాతవార్త :** అమ్మల గన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల అలంకరణ నిమిత్తం రు.40 లక్షల విలువైన నాగాభరణాన్ని దాతలు శనివారం ఇఒకు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన మాగంటి సత్యనారాయణ మూర్తి, మధురావు, వారి కుటుంబసభ్యులు ఈ నాగాభరణాన్ని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావుకు అందించారు. రాగి రేకు మీద బంగారు తాపడంతో చేసిన నాగాభరణంతో పాటు ఝుతాఝూటం, నాగపడగ, పానవట ్టం, ధారాపాత్రం, మకర తోరణం మరియు ఇతర ఆభరణాలను దాతలు అందజేశారు. వారికి దుర్గమ్మదర్శనం, శ్రీమల్లేశ్వర స్వామివార్ల దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండి తులు వేదా శీర్వచనాలుపలికారు. ఈ సందర్భంగా ఆయా ఆభరణాలను శ్రీ స్వామివారికి అలం కరించారు.

**నిత్యాన్నదానానికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్య అన్నదాన పథకానికి శనివారం హైదరాబాద్‌కు చెందిన కూనపరెడ్డి నాగవేంకటేశ్వరరావు, ఆయన కుటుంబసభ్యులు రు.1లక్ష 116ల విరాళాన్ని అందించారు. దాతకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నృత్యనీరాజనంతో ఆధ్యాత్మిక సౌరభాలు :** దుర్గమ్మ ఆలయంలో ప్రతిరోజూ నిర్వహించే ధర్మపథంలో భాగంగా కళావేదికపై శనివారం బెంగుళూరుకు చెందిన వైష్ణవి నాట్యశాల నాట్యాచారులు దీపక్ నేతృత్వంలో పంచమూర్తి కవిత్వం, అల్లారుపు, మురుగన్ కవిత్వం, జతిస్వరం, నియిందమాయం వర్ణం, అదిగో బరుతనె, రంజనిమాలా, కంచద లాక్షి కామాక్షి, అఖిలాండేశ్వరి తదితర కీర్తనలకనుగుణంగా కళాకారిణులు భరతనాట్యం తో నృత్యనీరాజనం సమర్పించి ఆధ్యాత్మిక సౌరభాన్ని ప్రకాశింపచేసి భక్తుల మన్ననలం

# రూ.655 కోట్లతో 6 జాతీయ రహదారులు మంజూరు

### తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రూ.655కోట్లతో ఈ సంవత్సరం నేషనల్ హైవే ఆథారిటి ఆఫ్ ఇండియా ఆరు జాతీయ రహదా రులను మంజూరు చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శనివారం ఖమ్మంలోని తన క్యాంప్ ఆఫీస్‌లో తుమ్మల మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లినప్పుడల్లా స్వయంగా కేంద్ర మంత్రుల దగ్గర లిస్ట్ పెట్టి గతంలో ఉన్న ప్రతిపాదనలను కొత్త ప్రతిపాదనలను కలిపి మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు కొత్తగా మంజూరైన ఆరు జాతీయ రహదారులు గతంలో తాను ఆర్అండ్‌బి మంత్రిగా ఉన్న సమయంలో ప్రతిపాదించానని చెప్పారు.

కొత్తగూడెం, పాల్వంచకు 25కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు కోసం రూ.450కోట్లు, ఎన్‌హెచ్ 365ఏ, ఎన్‌హెచ్163జి మధ్య 6.5 కిలోమీటర్ల మేర మిస్సింగ్ లింక్ కలపడానికి రూ.125కోట్లు, భద్రాచలం పట్టణంలో ఎన్‌హెచ్ 30 అభివృద్ధి కోసం 7 కిలోమీటర్ల మేర రూ.50కోట్లు, కొత్తగూడెం కలెక్టరేట్ దగ్గర పుట్ ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.2.64కోట్లు, కొత్తగూడెంలోని కిన్నెరసాని పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి కోసం రూ.20.22కోట్లు, కోదాడ ఖమ్మం జంక్షన్ నుండి వరంగల్ క్రాస్‌రోడ్డు వరకు



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రూ.7కోట్లు మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 654.86కోట్ల రూపాయల పనుల కోసం ఆమోదముద్ర పడిందన్నారు. రానున్న మూడు నెలల్లో డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) తయారు చేసి పనులు ప్రారంభించేం దుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. మరికొన్ని ప్రపోజల్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా మంజూరు చేయించేందుకు ప్రయ త్నం చేస్తున్నామన్నారు.

సారపాక నుంచి ఏటూరునాగారం వరకు 93 కిలోమీటర్లు, జగ్గయ్యపేట నుంచి కొత్తగూడెం వరకు 100కిలోమీటర్లు, సారపాక నుంచి వయా రేచర్ల, ములకలపల్లి వరకు 100 కిలోమీటర్లు, జాతీయ రహదారి నిర్మా ణానికి ప్రతిపాదనలు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. కొత్తగా ఖమ్మం నగరం సమీ పంలోని నాయుడుపేట నుంచి రాపర్తినగర్ వరకు రెండు బ్రిడ్జిల కోసం రూ.80కోట్లు, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఫ్లైఓవర్ కొరకు రూ.40కోట్లు, శ్రీశ్రీసర్కిల్ దగ్గరపై ఫ్లైఓవర్ కోసం రూ.40కోట్లతో ప్రపోజల్స్ పెట్టామని వివరించారు. మీడియా సమావేశంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.దుర్గాప్రసాద్, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణను చంద్రబాబు ఇరుకున పెట్టాలని చూశారు

### జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి లేఖ





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 29:** బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన విద్యుత్ ప్లాంట్లు, విద్యుత్ కొనుగోళ్ల విష యంపై విచారణ జరుపుతోన్న జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి శనివారం లేఖ రాశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఉన్న విద్యుత్ అవ సరాలు, దక్షిణాది రాష్ట్రాల మధ్య నెలకొన్న పోటీ వాతావరణం దృష్టిలో పెట్టుకొని చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో నాటి రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని పేర్కొన్నారు. చత్తీస్‌గఢ్ నుంచి యూనిట్‌కు రూ. 3.90 విద్యుత్ కొన్నా మని, ఆ సమ యంలో ప్రభుత్వ రంగ సంస్థల నుంచి విద్యుత్‌ను రూ.17 కొంటున్న పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో విద్యుత్ విష యంలో ఇరుకున పెట్టాలని చంద్ర బాబు ప్రయత్నం చేశారని, ఏడు మండలాలను ఆంధ్రాకు తీసుకుని సీలేరు పవర్ ప్రాజెక్టును ఏపీలో కలుపుకున్నారన్నారు. పీజీసీఎల్‌లో వాటా ఉండా లంటూ ఏదో ఒక సంస్థతో విద్యుత్ ఒప్పందం ఉండాలన్నారు. తెలంగాణ తీసుకున్నప్పుడే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు యూనిట్‌కు రూ. 4.90కు విద్యుత్ తీసుకున్నారని, కెసిఆర్‌పై నిందలు వేద్దామని ఉద్దేశంతోనే ఆరోపణలు చేస్తున్నారన్నారు. 2003 కేంద్ర ప్రభుత్వ విద్యుత్ చట్టం ప్రకారం పీజీసిఐఎల్ నిబందనలకు లోబడే ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఇది దోహపడిందేగానీ, ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. భద్రాద్రి విద్యుత్ కేంద్రం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మాణం విషయంలో అప్పుడున్న చట్టాలకు, నిబంధనలకు లోబడే నిర్ణయం తీసుకు న్నామని చెప్పారు. అతి తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేస్తామని బిహెచ్ఈఎల్ ముందుకు రావడంతో కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టు, మణుగూరులో నాలుగు 270 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం ఆ సంస్థకు అప్పగించనున్నట్లు చెప్పారు. రైతులకు 24 గంటల విద్యుత్, పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్లను దృష్టిలో పెట్టుకొనే నల్లగొండ జిల్లా దామరచర్లలో 4వేల మెగావాట్ల అల్ట్రా మెగా పవర్ ప్లాంట్ నిర్యాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఒక విషయంలో విచారణ జరుపుతున్నప్పుడు ఒప్పందాల్లో భాగస్వాములైన అందరినీ విచారించాలి గానీ, కొంతమంది వద్దే సమాచారం తీసుకొని మీడియా సమావేశంలో మాట్లాడటం బాధకరమన్నారు. ఇది తమ రాజకీయ ప్రత్యర్థులు కక్షపూరితంగా చేసిన నిరాధార, అర్థరహిత ఆరోపణలకు ఊతమిచ్చినట్లు ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు సుదీర్ఘ లేఖను జగదీశ్‌రెడ్డి జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు పంపించారు. కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి మీడియా సమావేశం పెట్టి లీకులు ఇవ్వడంపై అభ్యంతరం చెప్పానన్నారు.

# బాణాసంచా తయారీ యూనిట్‌లో పేలుడు

### ఐదుగురు మృతి..

### మరికొందరికి గాయాలు

**చెన్నై, జూన్ 29:** రాష్ట్రంలోని విరుద్‌నగర్‌జిల్లాలోని బాణాసంచా తయారీ కర్మాగారంలో సంభవించిన పేలుడులో ఐదుగురు చనిపోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం సాయంత్రం జరిగిన ఈపేలుడులో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. రసాయన ముడిసరుకులను సరైనరీతిలో వినియోగించకపోవడంతో ముడిసరుకులు మంటల్లోకి మారాయని చెపుతున్నారు. మంటలు క్రమేపీ తయారయిన బాణాసంచాను కూడా తాకి పెద్దఎత్తున పేలుడు సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. నలుగురు స్పాట్‌లోనే చనిపోగా మరొక వ్యక్తి ఆసుపత్రిలో చనిపోయాడని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. అంతేకాకుండా పరిసరాల్లోని భవనాలు, వివిధయూనిట్లకు సైతం నష్టంజరిగింది. పేలుడుకు వీటిలో కొంతభాగం కూడా ధ్వంసం అయింది. జిల్లాలోని సత్తూరు తాలూకలో ఉన్న పంతువార్‌పట్టి గ్రామంలో ఈపేలుడు సంభవిం చింది. తమిళనాడులోనే పెద్దఎత్తున బాణాసంచా తయారీ యూనిట్లు ఉన్నాయి. బాణాసంచా అంటేనే తమిళనాడులోని శివకాశి పెట్టిందిపేరు. కేవలం ఇక్కడే కాకుండా పరిసర జిల్లాల్లోకూడా ఈ యూనిట్లు ఉన్నాయి. తాజాగాజరిగిన పేలుడు విరుద్‌నగర్ జిల్లాలో సంభవించింది.

30-6P□g7exHMNWJQE.qxd:30-6P□g7exHMNWJQE.qxd 01/01/01 7:36 AM Page 1



# జూలై 31 వరకు ఇంటర్ రెండోవిడత అడ్మిషన్ల ప్రక్రియ

## ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్ల కోసమే గడువు పెంపు!

## నేటితో ముగియనున్న మొదటివిడత అడ్మిషన్లు

## ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో పూర్తయిన ప్రక్రియ

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ నేటి (ఆదివారం జూన్ 30)తో ముగియనుంది. జులై 31 వరకు రెండో విడత అడ్మిషన్లకి అవకాశం కల్పిస్తూ ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పూర్తయ్యాయి. రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మే 8న ఇంటర్ బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్‌ను జారీ చేసింది. మే 9 నుంచి జూన్ 30 వరకు మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి ప్రకటించారు. మే 9 నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలోలన అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో మే నెలాఖరు నాటికి అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసుకుని జూన్ 1 నుంచే క్లాసులను ప్రారంభించాయి. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మాత్రం ఇప్పటి వరకు సుమారు 50వేల మంది విద్యార్థులు మాత్రమే చేరినట్టు తెలుస్తోంది. కేవలం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసమే గడువును పొడిగించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్లను పూర్తి చేసి క్లాసులను సైతం ప్రారంభించాయి. కానీ రాష్ట్రంలో ఉన్న 425 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మాత్రం ఇప్పటి వరకు కేవలం 50వేల మందే చేరారు. గత ఏడాది సుమారు 85వేల మంది చేరగా..ఈ ఏడాది ఇప్పటి వరకు 50వేల మందే చేరారు. దీంతో ఇంటర్ అడ్మిషన్ల గడువును పెంచుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. జూన్ 1 నుంచే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు క్లాసులను ప్రారంభించనున్నట్టు ఇంటర్ బోర్డు మే 8న జారీ చేసిన షెడ్యూల్‌లో పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్, కేజీబీవీలు, కంపోజిట్ కాలేజీలు అన్ని కూడా ఈ షెడ్యూల్‌ను అమలు చేయాలని బోర్డు కార్యదర్శి ఉత్తర్వులో స్పష్టం చేశారు. ప్రభుత్వ అనుమతి ఉన్న కాలేజీల్లో మాత్రమే చేరాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్రంలో ఇంటర్ బోర్డు అనుమతి ఉన్న కాలేజీల వివరాలు.. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్నాయని.. వాటిలోనే చేరాలని సూచించారు.

# జాతీయ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

## జూలై 15 వరకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఉపాధ్యాయులు జులై 15 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించినట్టు పాఠశాల విద్య డైరక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియుడ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుంచి 2024 సంవత్సరానికి గానూ జాతీయ ఉపాధ్యాయ అవార్డు కొరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను కేంద్ర విద్యా శాఖ స్వీకరించనుంది. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను జులై 15 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎంపిక మార్గదర్శకాల కొరకు కేంద్ర విద్య శాఖ వెబ్‌సైట్‌లో చూడాలని పేర్కొన్నారు.

# బోనాలకు నిరంతర విద్యుత్

## ఒక్కో ఆలయానికి ఒక్కో నోడల్ అధికారి

## ఎస్పీడిసిఎల్ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త :** బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండి ముషారఫ్ ఫరూఖీ ఆదేశించారు. జూలై 7 నుండి అగస్టు 3వ తేదీ వరకూ బోనాలు పండుగ జరుగనున్న నేపథ్యంలో హైదరా బాద్ లోని ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ సరఫరా విషయమై సమీక్షించారు. బోనాలు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పండుగకు ముందే పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అవాతరాలు లేకుండా, కలుగ కుండా పర్యవేక్షించేందుకు ప్రతీ దేవాలయానికి ఒక నోడల్ అధికారిని కేటాయిం చాలని చెప్పారు. పండుగ పూర్తి అయ్యేంత వరకూ అధికారులు, సిబ్బందిని 24 గంటలూ విధుల్లో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. బోనాల విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లయితే తీవ్రంగా పరిగణి స్తామని హెచ్చరించారు. ఆలయాల వద్ద విద్యుత్ లోడ్‌కు అనుగుణంగా నెట్‌వర్క్ సజావుగా ఉండేలా, ఎక్కడా లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డైరక్టర్లు నందకుమార్, నర్సింహులు, చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఇలు పలువురు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్‌లో బొలెరో వాహనం బోల్తా

## 25 మందికి గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం



బోల్తా పడిన బొలెరో వాహనం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 29 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని శివారులో కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కోడేరు గ్రామానికి చెందిన బద్దుల రాము తన జీవనోపాధి కోసం మహసముద్రం, కోడేరు గ్రామాలకు చెందిన కూలీలను తాడూర్‌కు తీసుకెళ్తుండగా కోడేరు గ్రామ శివారులో బోలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడిందని ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. బొలెరోలో 40 మంది కూలీలు ఉండగా 25 మందికి గాయాలు కాగా, అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందన్నారు. గాయపడ్డ క్షతగాత్రులను నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు.

# హైటెక్స్ వద్ద టి.నాబ్‌కు చిక్కిన గంజాయి స్మగ్లర్‌సహా ముగ్గురు

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** హైటెక్ సిటీ వద్ద గల హైటెక్స్ వద్ద ఓ గంజాయి స్మగ్లర్‌తో పాటు ముగ్గురు వ్యసనపరులను తెలంగాణ యాంటి నార్కోటిక్‌బ్యూరో (టి.నాబ్) అధికారులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. వీరి నుంచి కిలో న్నర గంజాయిని జప్తు చేశారు. టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య వివరాలను శనివారం మీడి యాకు వెల్లడించారు. హైటెక్స్ వద్ద ఒకచోట కొందరు గంజాయి సేవిస్తున్నట్లు అందిన సమాచారంపై టి.నాబ్‌తోపాటు మాదాపూర్ పోలీ సులు దాడిచేయగా నలుగురు వ్యక్తులు పట్టు బడ్డారు. ధూల్‌పేట్‌కు చెందిన మొతికార్ సచ్చిదానంద్ అలియాస్ సచిన్ (28) గంజాయి స్మగ్లర్, బెంగళూరులో ఉంటున్న సికిందరాబాద్ వాసి కురుమోత్ రాథోడ్ నవీన్‌నాయక్ అలి యాస్ నవీన్ (27), కూకట్‌పల్లికి చెందిన ఇంటీరియర్ డిజైనర్ ప్రణీత్‌రెడ్డి(25), బోయిన్ పల్లికి చెందిన రాహుల్‌రాజ్ (27) మత్తు బానిసలు. వీరితోపాటు వున్న ధూల్‌పేట్‌కు చెందిన రాజా పారిపోయాడు. వీరి వద్ద కిలోన్నర నాణ్యమైన గంజాయి పట్టుబడింది. వీరిని విచారించగా సచిన్ చాలాకాలంగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నట్లు తేలింది. నగరంలోని పలు గంజాయి ముఠాలతో ఇతనికి లింకు వున్నట్లు తేలింది. పట్టుబడిన ముగ్గురిలో నవీన్ నాయక్ ఐఐటి విద్యార్థి. బిటెక్ చదువుతుండగా గంజాయి వ్యసనపరుడుగా మారి చదువును మధ్యలోనే మానేశాడు. ఇతని తల్లిదండ్రులు ఎంతగా చెప్పినా, కౌన్సిలింగ్ ఇచ్చినా ఇతని తీరులో మార్పురాలేదు. బెంగళూరుకు మారి మార్కెటింగ్ విభాగంలో చేరి దేశ వ్యాప్తంగా పలు నగరాలలో తిరుగుతూ తన కంపెనీ తరపున పనిచేస్తూ అనేక మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతోపాటు ఇతరులు తారాసపడగా వీరిలో పలువురు డ్రగ్స్ వ్యసనపరులు, ఇంకొందరు స్మగ్లర్లు వుండగా వీరితో నవీన్ నాయక్ పరిచయం పెంచుకుని వారిద్వారా స్మగ్లర్‌గా మరింత రాటుదేలాడు. గంజాయితో పాటు ఎండిఎంఎ డ్రగ్స్‌ను కూడా అనేకమందికి ఇతను సరఫరా చేశాడు. కాగా మాదాపూర్ కేసుతోపాటు ఇంతకు ముందు నమోదైన పలు కేసుల్లో ఇంకొందరు నిందితులున్నారు. వీరికి దేశవ్యాప్తంగా పలు డ్రగ్స్ ముఠాలతో లింకులున్నట్లు తేలింది. దీనిపై టి.నాబ్ అధికారులు విచారించసాగారు.

# సౌత్‌గ్లాస్ కంపెనీ ప్రమాద మృతులకు రూ. 40 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

## ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** షాద్‌నగర్ లోని సౌత్‌గ్లాస్ ప్రైవేటు కంపెనీలో కంప్రెషర్ పేలి మరణించిన కార్మికులకు రూ. 40 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మరణిం చినట్టు తెలుస్తుందన్నారు. ప్రమాదం పట్ల పార్టీ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తున్నట్టు తమ్మినేని శనివారం తెలిపారు. కార్మికుల మృతికి సంతాపం తెలిపిన ఆయన.. వారి కుటుంబ సభ్యులకి సానుభూతి ప్రకటించారు. తక్షణమే ప్రమాదంలో మరణించిన ఒక్కొక్క మృతుని కుటుం బానికి రూ. 40 లక్షలు, గాయపడిని వారికి రూ. 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంపై విచారణ జరిపి జాగ్రత్తలు పాటించని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

### నీట్ పరీక్షను రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి

నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ సమావేశాలోలన తీర్మానం చేసి.. ఆమోదించాలని రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీట్ ప్రవేశ పరీక్షలో జరిగిన అవకతవకలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నాయని.. విద్యార్థుల జీవితాలు గందరగోళమయ్యాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా మెడికల్ అడ్మిషన్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలన్నారు.

# బోధనలో సమూలమార్పు రావాలి

## ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లతో జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో బోధన సమూలంగా మారాల్సిన అవసరం ఉందని విద్యా శాఖ ముఖ్య కార్య దర్శి బుర్రా వెంకటేశం అన్నారు. జేఎన్‌టీయూ ఇన్‌ఛార్జ్ వీసీగా ఉన్న బుర్రా వెంకటేశం శనివారం జేఎన్‌టీయూ పరిధిలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేశారు. మీటింగ్‌లో జేఎన్‌టీయూ రెక్టర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్ రావుతోపాటు కాలేజీల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు. టెక్నాలజీ మరియు మెడికల్ ఈ రెండు కూడా కలిసి పనిచేయడం వల్ల నాణ్యమైన విద్యను అందించవచ్చున్నారు బుర్రా వెంకటేశం. మంచి సమాజం కోసం మంచి విద్యార్థులను అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కాలేజీల్లో పాఠాలు బోధించే అధ్యాపకులను ఉన్నత అర్హతలు ఉండి.. బెస్ట్ క్వాలిటీ ఉన్న వారిని ఎంపిక చేయాలన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యా విధానం కొనసాగాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. కాలేజీలకి ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్ సమస్యను ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కరిస్తానని తెలిపారు. ప్రస్తుతం విద్యా శాఖ మంత్రిగా ముఖ్యమంత్రే ఉన్నందున వారితో చర్చించి తగిన విధంగా సహాయంగా ఉంటామని తెలిపారు.

# గ్రేటర్‌లో 96 సీట్లను గెలవాల్సిందే

## కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



యూసుఫ్‌గూడలో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి కార్యకర్తల సమావేశానికి వస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 29, ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో గ్రేటర్ హైదరా బాద్ నగరంలో 96 సీట్లను బీజేపి గెలవాల్సిందేనని కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం యూసుఫ్‌గూడలలోని సవేరా ఫంక్షన్‌హాల్‌లో జూబ్లీహిల్స్ నియోజక వర్గం బీజేపి నాయకుల కార్యకర్తల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని అన్ని జిల్లాలతో పాటు నగరంలో బీజేపికి విశేష ఆధరణ పెరిగిందని తెలిపారు. అందువల్లనే ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మొత్తం 17స్థానాలకు గాను అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో సమానంగా బీజేపి 8సీట్లు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. పార్టీకి మరింత బలం చేకూరాలంటే కొత్త వారిని పార్టీలోకి అహ్వానించాలని సూచించారు. గత ఎన్నికల్లో జూబ్లిహిల్స్ నాంపల్లి మినహా మిగిలిన చోట్ల మంచి మెజారిటీ వచ్చిందని ఈ రెండు నియోజకవర్గాలలో నాయకులు కార్య కర్తలు ముఖ్యంగా మహిళలు ఎంతో శ్రమించారని తెలియజేశారు. గత ప్రభుత్వం ప్రజల పట్ల అత్యంత నియంతృత్వ ధోరణితో వ్యవహరిం చిందని అందువల్లనే ప్రజలు ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. ఇటీవల తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ప్రజలకు విశ్వాసం లేదని ఈసారి ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపి విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపి గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు, జూబ్లిహిల్స్ నియోజకర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ లంకల దీపక్ రెడ్డి చంద్రమోహన్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధికార ప్రతినిధి కొలన్ సత్యనారయణ మాజీ కార్పోరేటర్ కిలారి మనోహర్, కుంభాల గంగరాజు, జూటురి కీర్తిరెడ్డి, ప్రేమ్‌కుమార్, బంగారు ప్రశాంతి, ఆలపాటి లక్ష్మీనారాయణ, సుప్రియ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో చెట్టును ఢీకొట్టిన స్కూల్ బస్సు

## నలుగురు విద్యార్థులకు తీవ్రగాయాలు

## పోలీసుల అదుపులో డ్రైవర్

**వనపర్తి ప్రతినిధి, జూన్ 29, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ పాఠశాల బస్సు శనివారం సాయంత్రం రాజనగరం శివారులో బాపని గేరి దగ్గర ఉన్న చింత చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా వారిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు మునిగిళ్ళ గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడపడంతో అతివేగంగా వచ్చి మలుపు దగ్గర ఉన్న చింత చెట్టును ఢీకొట్టడంతో బస్సు పెద్ద ఎత్తున ధ్వంసం అయింది ప్రమాదం గురించి వనపర్తి రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరు కున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని అప్రమత్తంగా గాయపడిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది విద్యార్థులు అందులో నలుగురికి బలమైన గాయాలు తగిలాయి డాక్టర్లను ఆరా తీయగా అవుట్ ఆఫ్ డెంజర్ గా అని తెలిపారు.



చింత చెట్టుకు ఢీ కొట్టిన బస్సు

### మద్యం మత్తులో స్కూల్ బస్సు డ్రైవర్

ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంగా వనపర్తి రాజనగరం సమీపం లో బాపనగేరి మలుపు దగ్గర గల చింతచెట్టు ఢీ కొట్టినట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి చూడగా బస్సు డ్రైవర్ కి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా మద్యం సేవించినట్లు గుర్తించామని తెలిపారు. శాంపిల్ కలెక్ట్ చేసి ల్యాబ్ కు పంపించామని, రిపోర్ట్ వచ్చిన తర్వాత వాటి ఆధారంగా బస్సు నడిపిన డ్రైవర్ పై కేసు బక్ చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

# చాదర్‌ఘాట్‌లో రౌడీషీటర్ హత్య

**హైదరాబాద్ (మలక్‌పేట), జూన్ 29, ప్రభాతవార్త :** వరుస హత్యలతో పాత నగరం బెంబేలెత్తి పోతుంది. తాజాగా చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో అర్ధరాత్రి ఓ రౌడీషీటర్‌ను దారుణంగా హత్య చేయడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. డబ్బుల కోసం వేధింపు లకు గురి చేస్తుండడంతో రౌడీషీటర్‌ను హత్య చేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఇన్‌స్పెక్టర్ సైదులు కథనం ప్రకారం.. యాఖుత్‌పురాకు చెందిన రౌడీషీటర్ నజాఫ్‌అలీ(46) వెల్డింగ్ పనులుచేస్తు ఒంటాడు. శుక్రవారం వెల్డింగ్ పనుల కోసం వికారాబాద్‌కు వెళ్లిన అలీ ఆదేరోజు రాత్రి యాఖుత్‌పురా అలీ కేఫ్ వద్దకు రాగా బంధువులు ఫోన్ చేయడంతో మలక్‌పేట మెట్రో స్టేషన్ వద్దకు వచ్చాడు. ద్విచక్రవాహనంపై నజాఫ్‌అలీ మలక్‌పేటకు వస్తుం డగా అతనిని ఇద్దరు గుర్తుతెలియనివ్యక్తులు అనుసరించి, మలక్‌పేట మెట్రో స్టేషన్ వద్దకు రాగానే అలీ(46)ని కత్తులతో గొంతుకోసి హత్యచేసి పారి పోయారు. సమాచారం తెలియడంతో డిసిపి స్నేహమెహ్రా, ఎసిపి శ్యాం సుందర్, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ సైదులు, డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీంలు ఘట నాప్రాంతాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మా నియా మార్చురికీ తరలించారు. మృతుడి కుమారుడు జిషల్‌అలీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రౌడీషీటర్ నజాఫ్‌అలీ హత్యకేసులో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమా చారం.



రౌడీషీటర్ నజాఫ్‌అలీ (ఫైల్)

# నార్సింగిలో గొంతుకోసి యువ ఇంజనీర్ దారుణహత్య

## కారు, రెండు మొబైల్‌ఫోన్‌లు సీజ్ చేసిన పోలీసులు

## నిందితుల గుర్తింపు కోసం రంగంలోకి దిగిన బృందాలు



సయ్యద్ హిదాయత్ అలీ (ఫైల్)

**హైదరాబాద్ (నార్సింగి), జూన్ 29, ప్రభాతవార్త :** పట్టపగలు, ఓ యువ ఇంజి నీర్‌ను కత్తితో గొంతుకోసి దారుణంగా హతమార్చిన దుర్ఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గోల్కొండ చోటాబజార్‌కు చెందిన సయ్యద్ హిదాయత్‌అలీ(31) సౌదీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. 15 రోజుల క్రితమే హైదరాబాద్‌లోని తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. శనివారం ఉదయం 11 గంటలకు క్వాలిస్ వాహనంలో బయటకువచ్చాడు. అతడితోపాటు ఇద్దరు పురుషులు, ఓ మహిళ ఉన్నట్లు సమాచారం అందింది. కాగా, గండిపేట మండలం మంచిరేవులలోని ఓపెన్‌ప్లాట్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందని మధ్యాహ్నం సమాచారం వచ్చిందని, ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతుడు హిదాయత్ అలీగా గుర్తించాము. వెంటనే ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు వచ్చి తమ కుమారుడేనని నిర్ధారించారు. హంతకులు పథకం ప్రకారమే హిదాయత్ అలీని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుని వచ్చినట్లు అర్థమవుతుంది. కారులో వచ్చిన నలుగురి మధ్య గొడవ జరుగడంతో హంతకులు ముందుగానే తమ వెంట తెచ్చుకున్న కత్తితో గొంతు కోసి, చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాతనే సంఘటనా స్థలం నుంచి పారిపోయినట్లు తెలుస్తుంది. క్వాలీస్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని తెలిపారు. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు. హిదాయత్‌అలీ హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. హిదాయత్ అలీని పథకం ప్రకారమే నిర్మానుష్య ప్రాంతానికి తీసుకు వచ్చి హత్య చేసినట్లు తెలుస్తుంది. కారులో ఉన్న ఇద్దరు యువకులు, ఓ మహిళ, హిదాయత్ అలీ నలుగురు గొడవ పడ్డారని స్థానికులు పేర్కొంటున్నారు. గొడవ తరువాత హిదాయత్ అలీని కింద పడవేసి ఒకరు కాళ్లు పట్టుకోగా మరొకరు కత్తితో గొంతుకోసి, విచక్షణా రహితంగా పొడిచినట్లు తెలుస్తుంది.

# జూలై 4 నుంచి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 8 వరకు కొనసాగింపు

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖలోని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్(క్లాస్-ఏ అండ్ బీ) పోస్టుల కోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) నిర్వహించిన పరీక్షకి సంబంధించిన మెరిట్ జాబితా అభ్యర్థులకు జూలై 4 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించ నున్నారు. 8వ తేదీ వరకు కొనసాగించనున్నట్టు కమిషన్ కార్యదర్శి శని వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖలోని వెటర్నరీ అసి స్టెంట్ సర్జన్ పోస్టుల కోసం డిసెంబర్ 22, 2022న నోటిఫికేషన్ నం బర్ 23-2022ను జారీ చేశారు. పరీక్ష నిర్వహించిన టీజీపీఎస్సీ ఫలితా లను వెల్లడించింది. ఇప్పుడు మెరిట్ జాబితాను కమిషన్ వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంచినట్టు కమిషన్ సెక్రటరీ ప్రకటనలో తెలిపారు. నాంపల్లిలోని కమిషన్ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు.

# హార్టికల్చర్ వర్సిటీలో అడ్మిషన్లకు దరఖాస్తులు

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమో కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. జూలై 15వ తేదీ లోగా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. యూనివర్సిటీ పాలిటెక్నిక్‌ల్లో 120 సీట్లు ఉండగా, అనుబంధ పాలిటెక్నిక్‌ల్లో మరో 200 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ పాలిటెక్నిక్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. వీటిలో 60 శాతం సీట్లను గ్రామీణ విద్యార్థులకు, 40 శాతం సీట్లను పట్టణ ప్రాంత విద్యార్థులకు కేటాయించారు. 10వ తరగతి ఉత్తీర్ణత లేదా ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే తెలంగాణ పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. 2024 డిసెంబరు 31వ తేదీ నాటికి 15 నుండి 22 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. ఎంపిక విధానం పాలిసెట్ 2024లో వచ్చిన ర్యాంక్, 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా సీటు కేటాయిస్తారు. దరఖాస్తు ఫీజు ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 600 రూపాయలు, మిగిలిన వారికి 1,100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

# పంట రుణాల మాఫీకి ఎన్సీడిసి రుణం

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త :** పంట రుణాల మాఫీ చేసేందుకు రాష్ట్ర సర్కార్ వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందుకు దాదాపు 30 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా వేసంది. ఈ నేపథ్యంలో ఇందుకు అవసరమైన నిధులను సమీకరించే పనిలో ఆర్థిక శాఖ నిమగ్నమైంది. దీనికి సంబంధించి ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్‌తో పాటు, వాణిజ్య బ్యాంకులతో చర్చలు జరిపింది. అయినా ఇంకా ప్రభుత్వానికి రుణం సమకూర్చేందుకు ఇంకా వాటి నుండి గ్రీన్ సిగ్నల్ రాలేదు. దీంతో రుణ మాఫీ నిధుల కోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ కోపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్సీడీసీ)తో సంప్రదింపులు చేసింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీగా ఉండనుంది. దాదాపు ఈ నేపథ్యంలో రుణ మాఫీకి అవసరమైన నిధులను రుణం రూపంలో ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది.

# శ్రీశైలం విద్యుత్ కేంద్రానికి మరమ్మతులు

## టెండర్లకు టిజి జెన్కో సన్నాహాలు

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రానికి కరెంటు సరఫరా చేసే శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి మరమ్మతులు చేసేందుకు జెన్కో చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈ మరమ్మతు పనులకు టెండర్లు పిలవాలని నిర్ణయించింది. ఈ మరమ్మతులు పూరి చేసే టప్పటికి దాదాపు 4 నెలల కాలం పడుతుందని అంచనా జెన్కో అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి సంబంధించి త్వరలో టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా శ్రీశైలంలోని ఎడమ గట్టు రిజర్వాయర్‌కు సంబంధించిన జల విద్యుత్ కేంద్రంలోని 4వ యూనిట్‌లో గత ఏడాది వాల్ట్ వచ్చి కాలిపోయింది. ఒప్పందం ప్రకారం వైత్ గ్రూప్ తన సొంత ఖర్చులతో మరమ్మతులు నిర్వహించాల్సి ఉండగా, అందుకు ఆ సంస్థ నిరాకరించింది. మరమ్మతులు చేసినట్లయితే అందుకు అయ్యే వ్యయాన్ని భరించాలని జెన్కో అధికారులకు స్పష్టం చేయడంతో వీరి మధ్య ప్రస్తుతం వివాదం నడుస్తోంది. దీంతో శ్రీశైలం విద్యుత్ కేంద్రంలోని నాల్గవ యూనిట్‌కు మరమ్మతులు చేయించాలని జెన్కో నిర్ణయం తీసుకుని, అందుకు అనుగుణంగా టెండర్లను అహ్వానించేందుకు సిద్ధమవుతున్నారు.

# గిరిజనుల సంక్షేమానికి మరింత ముందుకెళ్లాలి

## అభివృద్ధి కార్యక్రమాలపై జాతీయ కమిషన్ సంతృప్తి

**హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణలో గిరిజన సంక్షేమాన్ని మరింత ముదుకు తీసుకెళ్లాలని జాతీయ గిరిజన కమిషన్ సూచించింది. రాష్ట్రంలోని గిరిజనులకు అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో శనివారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ చేపడుతున్న వివిధ గిరిజన సంక్షేమ కార్యక్రమాలపై జాతీయ గిరిజన కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ తాము చేపడుతున్న వివిధ గిరిజన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరుతెన్నులు, వాటి పురోగతిపై కమిషన్‌కు వివరించారు. గిరిజన సంక్షేమ శాఖలోని విద్య, మౌలిక వసతుల కల్పన, ట్రైకార్, జీసీసీ, సంస్కృతి తదితర విభాగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలు చేస్తున్న ఆయా పథకాల పురోగతిని గూర్చి కమిషన్ సభ్యులు సంబంధిత విభాగాల అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి శీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

30-6pg10.qxd:30-6pg10.qxd 01/01/01 7:04 AM Page 1






## క్వార్టర్ ఫైనల్స్‌లోకి గాయత్రి, జాలీ జోడీ

**ఢిల్లీ:** యూఎస్ ఓపెన వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ యువ మహిళా ఆటగాళ్లు క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లారు. వరల్డ్ టూర్ సూపర్-300 టోర్నీ మహిళల డబుల్స్ విభాగంలో భారత్ అమ్మాయిలు పుల్లెల గాయత్రి, ట్రెసా జాలీ ద్వయం క్వార్టర్ ఫైనలకు చేరారు. టెక్సాస్‌లో జరిగిన ప్రికార్వర్టర్ ఫైనల్లో గాయత్రి, ట్రెసా ద్వయం 16-21, 21-11, 21-19తో చైనీస్ తైపీకి చెందిన సెయి పి షాన్-హంగ్ ఎన్జు జంటను ఓడించింది.

ఇక పురుషుల సింగిల్స్‌లో ప్రియాన్షు రజావత్, మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్ కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాయి. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రియాన్షు 21-18, 21-16తో చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ యు కాయ్‌పై, మాళవిక 15-21, 21-19, 21-14తో చైనా రిపబ్లిక్‌కు చెందిన తెరెజా స్వబికోవాపై గెలుపొందారు.

# టెస్ట్‌లో పట్టుబిగించిన టీమిండియా

### 603 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్ టీమ్

### 236 పరుగులతో పోరాడుతున్న దక్షిణాఫ్రికా



**ఢిల్లీ:** సొంత గడ్డపై దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఏకైక టెస్టులో టిమిండియా పట్టు బిగించింది. వన్డే సిరీస్‌లో సఫారీలను వైట్ వాష్ చేసిన టీమిండియా మిళా జట్టు ఏకైక టెస్ట్‌లోనూ అదరగొడుతోంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 603 పరుగులు చేసింది. కాగా ఈ ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తొలి రోజు వీర కొట్టుడు కొట్టిన హర్మన్ ప్రీత్ కౌర్ బృందం రెండో రోజు కూడా బ్యాటింగ్‌లో రాణించారు. మొదటి రోజు ఓపెనర్ షఫాలీ వర్మ 205 పరుగులతో డబుల్ సెంచరీ చేయగా, స్మృతి మంధాన 149 పరుగులతో శతకం, జెమీమా రోడ్రిగ్స్ 55 పరుగులతో హాఫ్ సెంచరీతో తొలి రోజే 500 పరుగులు కొట్టేసింది. రెండో రోజు శనివారం నాడు రీచా ఘోష్ 90 బంతుల్లో 86 పరుగులు, 16 ఫోర్లతో హాఫ్ చెంచరీ, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 115 బంతుల్లో 69 పరుగులు, 4 ఫోర్లతో హాఫ్ సెంచరీ చేసి స్కోరును భారీ స్థాయికి తీసుకెళ్లారు. దీప్తీ శర్మ 7 బంతుల్లో 2 పరుగులతో నాటౌట్‌గా నిలవడంతో రెండో రోజుతో కలిపి 600 కొట్టేసిన టీమిండియా మహిళా జట్టు 603 పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. భారత్ స్కోరు బోర్డు చూసి తొలి రోజే డీలా పడిన సఫారీలు అనంతరం దిగిన బ్యాటింగ్‌లోనూ తడబడ్డారు. దక్షిణాఫ్రికా జట్టు ప్లేయర్లను బౌలింగ్‌లోనూ టీమిండియా బెంబేలెత్తించింది. స్పిన్ ఆలౌ రౌండర్ స్నేహ్ రానా 3/61 తో విజృంభించడంతో సఫారీ అమ్మాయిలు చేతులెత్తేశారు. ఓపెనర్లు డేంజరస్ లారా వోల్వార్ట్ 36 బంతుల్లో 20 పరుగులు, 3 ఫోర్లు, అన్నెకె బోష్ 73 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్‌తో ఉండగా స్నేహ్ రానా వారిని ఔట్ చేసి దక్షిణాఫ్రికాను దెబ్బకొట్టింది. స్వల్ప స్కోర్‌కే విఫమైనా మిడిల్ ఆర్డర్‌లో సునే లుస్ 164 బంతుల్లో 65 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్ చేయగా, మరిజానే కాప్ 125 బంతుల్లో 69 పరుగులు, 8 ఫోర్లుతో అర్ధ సెంచరీలతో నాటౌట్‌గా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దిన ఈ ఇద్దరూ దక్షిణాఫ్రికా జట్టును ఆదుకున్నారు. అయితే దీప్తి శర్మ సూపర్ డెలివరీతో లినేను ఔట్ చేసి ఈ జోడీని విడదీసింది. ఆ తర్వాత నడినే డి క్లెర్క్ 28 బంతుల్లో 27 పరుగులు, 5 ఫోర్లతో నాట్‌గా సాయం చేసి మరిజానే జట్టును ఆదుకుంది. వీళ్లిద్దరూ 5వ వికెట్‌కు 38 పరుగులు చేశారు. దీంతో ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 4 వికెట్ల నష్టానికి 236 పరుగులు కొట్టింది. ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో సఫారీల జట్టు 367 పరుగులు వెనుకబడి ఉంది. కాగా టెస్ట్ క్రికెట్‌లో ఓ ఇన్నింగ్స్ అత్యధిక స్కోరు చేసిన మహిళా జట్టుగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్‌కు ముందు ఓ టెస్టు ఇన్నింగ్స్‌లో అత్యధిక స్కోర్ రికార్డు ఆస్ట్రేలియా పేరిట ఉండేది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇదే దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 9 వికెట్ల నష్టానికి 575 పరుగులు చేసింది. అయితే దక్షిణాఫ్రికాతో ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్‌లో మహిళల టెస్ట్ క్రికెట్‌లో 600 స్కోర్ దాటిన తొలి జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది.



### వింబుల్డన్ టెన్నిస్ టోర్నీ మెయిన్‌కు

## సుమిత్ అర్హత

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక వింబుల్డన్ టెన్నిస్ టోర్నీ మెయిన్ డ్రాకు భారత్ యువ సంచలనం సుమిత్ నాగల్ అర్హత సాధించాడు. లండన్ వేదికగా ఈ వింబుల్డన్ టెన్నిస్ టోర్నీ మెయిన్ డ్రా జూలై 1వ తేదీ నుండి ప్రారంభం కానున్నంది. సుమిత్ తొలి రౌండ్‌లో సెర్బియా టెన్నిస్ ప్లేయర్ మియోమిర్ కెస్మానోవిచ్‌తో తలపడనున్నాడు. తొలి రౌండ్ విఘ్నానిన దాటితే మూడో రౌండ్‌లో అతడు వరల్డ్ నంబర్ వన్ ఇటలీకి చెందిన జన్నిక్ సిన్నర్‌తో తలపడే అవకాశాలు ఉన్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ అల్కారజ్, సిన్నర్, జొకోవిచ్‌కు సులువైన డ్రా దక్కగా, ఇటీవలే ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ గెలిచిన ఇగా స్వియాటెక్ మొదటి రౌండ్‌లోనే బలమైన ప్రత్యర్థి అమెరికాకు చెందిన సోపియా కెనిన్‌తో ఆడనుంది.

# ద్వీప దేశంలో విండీస్ విన్

### సొంత గడ్డ మీద శ్రీలంకకు పరాభవం



**ఢిల్లీ:** స్వంత గడ్డ మీద శ్రీలంకకు పరాభవం జరిగింది. ద్వీప దేశమైన లంక మహిళల క్రికెట్ జట్టు మరో ద్వీప దేశమైన వెస్టిండీస్ చేతిలో ఓటమిపాలైంది. మూడు మ్యాచ్‌ల మహిళల టీ 20 సిరీస్‌లో భాగంగా శ్రీలంకలోని హంబనతోట వేదికగా జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ మహిళా జట్టు 2-1 తేడాతో లంకేయులను ఓడించింది. మూడో టీ 20 వెస్టిండీస్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. చమారీ ఆటపట్టు 38 బంతుల్లో 38 పరుగులు, 3 ఫోర్లు, 3 సిక్స్‌లు, హర్షిత సమరవిక్రమ 26 బంతుల్లో 28 పరుగులు, 4 ఫోర్లు, కవిష దిల్హరి 22 బంతుల్లో 26 పరుగులు, 4 ఫోర్లుతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. మిగిలిన ప్లేయర్లు స్కోరు పెంచడంలో ఘోరంగా విఫలమయ్యారు. ఓపెనర్ విష్మి గుణరాథే 2 బంతుల్లో 2 పరుగులు, హాసిని పెరేరా 4 బంతుల్లో 2 పరుగులు, నీలాక్షి ది సెల్వా 8 బంతుల్లో 12 పరుగులు, అమ కాంచన 15 బంతుల్లో 19 పరుగులు, 2 ఫోర్లు, కావ్య కవింది 4 బంతుల్లో 6 పరుగులతో నాటౌట్‌గా మిగిలింది. విండీస్ బౌలర్లలో అలియా అలెన్, అఫీ ఫ్లెచర్ తలో 2 వికెట్లు, చినెల్ హెన్రీ, రమ్హారాక్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం లంకేయుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ 19.5 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 142 పరుగులతో విజయం సాధించింది. హేలీ మాథ్యూస్ 40 బంతుల్లో 49 పరుగులు, 5 ఫోర్లు, షిమైని క్యాంప్‌బెల్ 30 బంతుల్లో 41 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో నాటౌట్‌గాను, స్టెఫానీ టేలర్ 30 బంతుల్లో 33 పరుగులు, 4 ఫోర్లు, 1 సిక్స్‌తో వెస్టిండీస్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు. ఇక చీడెన్ నేషన్ 8 బంతుల్లో 9 పరుగులు, అలియా అలియన్ 5 బంతుల్లో 4 పరుగులు, చినెల్ హెన్రీ 6 బంతుల్లో 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. లంక బౌలర్లలో కావ్య కవింది 2 వికెట్లు, సుగంధిక కుమారి, కవిష దిల్హరి తలో వికెట్ పడగొట్టారు. కాగా ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ శ్రీలంక గెలుపొందగా, వెస్టిండీస్ వన్డే సిరీస్‌ను శ్రీలంక 3-0 తేడాతో క్లీన స్విప్ చేసింది. మూడు వన్డేలు, మూడు టీ 20ల సిరీస్ కోసం వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టు శ్రీలంకలో పర్యటించింది.



# ఫ్రాంచైజీ లీగ్‌లో ఆడేలా ప్లేయర్లకు ఆఫర్

### భారత్ వేదికగా అఫ్ఘానిస్థాన్‌తో మ్యాచ్ వాయిదా

### బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం

**ఢిల్లీ:** ఇతర దేశాల్లో నిర్వహించే లీగ్‌లో ఆడేందుకు బంగ్లాదేశ్ ప్లేయర్లకు ఆ దేశ క్రికెట్ బోర్డు బంపర్ ఆఫర్ ఇచ్చింది. బహుళ ఫ్రాంచైజీ లీగ్‌ల్లో పాల్గొనేందుకు పలువురు జాతీయ క్రికెట్లకు అనుమతి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌ఒసి)) మంజూరు చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఇతర దేశాల క్రికెట్ బోర్డుల వలె ఆటగాళ్లు దేశానికే ఆడాలని, దేశవాళీ టోర్నీలో సత్తా నిరూపించుచుకోవాలని పట్టుబట్టకుండా తమ దేశ ప్లేయర్లకు బంగ్లాదేశ్ ఈ వెసులుబాటు కల్పించింది. తద్వారా మెళుకువలు నేర్చుకోవడానికి ఆటగాళ్లకు మంచి అవకాశం ఉంటుందని భావించిన క్రికెట్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఇతర దేశాల ఫ్రాంచైజీ లీగ్‌లో పాల్గొనేందుకు వీలుగా తమ ప్లేయర్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు మంజూరు చేసింది. అందుకోసం వర్షం కారణంగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరగాల్సిన వన్డే, టీ 20 సిరీస్‌లను వాయిదా వేసుకుంది. వాస్తవానికి బంగ్లాదేవ్, ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య భారత్‌లోని గ్రేటర్ నోయిడా వేదికగా జూలై 25, అగస్టు 6 తేదీల మధ్య 3 వన్డేలు, 3 టీ 30ల సిరీస్ జరగాల్సి ఉంది. ఈ సిరీస్‌లను వర్షం ముప్పు ఉన్నటున వచ్చిన నివేదికలను ఆధారంగా చేసుకుని వాయిదా వేసుకున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కార్యకలాపాల ఇన్‌ఛార్జి షహ రియార్ ప్రకటించారు. రీ షెడ్యూల్ చేయడానికి ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డులు ఒక అగీకారాఇకి రావడంతో పలువురు క్రికెటర్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌లు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇతర దేశాల ఫ్రాంచైజీ లీగ్‌ల్లో ఆడే బంగ్లా క్రికెటర్లలో తస్కిన్ అహ్మత్, తౌహిద్ హృదయ్, ముస్తాఫిజుర్ రెహమాన్, షకీబ్ అల్ హసన్, షక్షరీఫుల్ ఇస్లామ్, మహ్మద్ సైవుద్దీన్, రిషాద్ హొస్సేన్, షకీబ్ అల్ హసన్‌లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌లు ఇచ్చింది.

# వాణిజ్యం

# వొడాఫోన్ ఐడియా టారిఫ్ ధరల పెంపు

**ముంబై, జూన్ 29:** రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ బాటలోనే ఇప్పుడు వొడాఫోన్ ఐడియా కూడా నడుస్తోంది. దీంతో కంపెనీ మూడేళ్ల తర్వాత తొలిసారిగా టారిఫ్‌లకు దిగింది. 5జి టెక్నాలజీ సేవల కోసం జియో, ఎయిర్‌టెల్ గత రెండేళ్లలో వేల కోట్లు పెట్టుబడి పెట్టగా, దానిని తిరిగి పొందేందుకు తాజాగా టారిఫ్ పెంపులను ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ పెంపులు కంపెనీలకు యావరేజ్ రెవెన్యూ ఫ్రమ్ యూజర్స్ పెరుగుతుందని ఇన్వెస్టర్లు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ ఈ సొమ్మును తమ రుణ భారాన్ని తగ్గించుకునేందుకు వినియోగిస్తాయని తెలుస్తోంది. ప్రస్తుత రౌండ్ టారిఫ్ పెంపులో భారతీ ఎయిర్‌టెల్ 10-21శాతం, రిలయన్స్ జియో 13-27 శాతం మేర టారిఫ్‌లను పెంచాయి. ఇక చివరిగా వొడాఫోన్ ఐడియా జులై 4 నుంచి తన టారిఫ్ రేట్లను 17 ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లపై 10శాతం నుంచి 23శాతం మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో 28 రోజుల చెల్లుబాటుతో అత్యంత ప్రజాదరణ పొందిన ప్లాన్ ధర గతంలో రూ.719 నుంచి రూ.859కి పెంచబడింది. ఈ ప్లాన్ రోజుకు 1.5 జిబి ఇంటర్నెట్ డేటాను అందిస్తోంది. వొడాఫోన్ ఐడియా వార్షిక ప్లాన్ ధర రూ.2,899 నుంచి రూ.3,499కి అంటే దాదాపు 21శాతం పెరిగింది. దీని తర్వాత 24జిబి డేటా పరిమితి, 365 రోజుల చెల్లుబాటుతో ఉన్న ప్లాన్ ప్రస్తుత ధర రూ.1,799 వద్ద మారదు. భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద టెలికం సబ్‌స్క్రైబర్ మార్కెట్ అయినప్పటికీ, ఇప్పటికీ తక్కువ టారిఫ్‌రేట్లను వసూలు చేస్తున్నాయి. భారతీయ టెలికం మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయించే లక్ష్యంతో రంగంలోకి దిగిన జియో, ఉచిత ప్లాన్‌ల నుంచి తక్కువ ధరకు సేవలను అందించడం వరకు చందాదారులను ఆకర్షించే వ్యూహాన్ని ప్రారంభంలో అనుసరించింది. జియో నుంచి వ్యాపార యుద్ధాన్ని తట్టుకునేందుకు తోటి టెలికం సర్వీస్ కంపెనీలు పోటీని తట్టుకునేందుకు టారిఫ్‌లను తగ్గించడమే కాకుండా సొంతంగా టారిఫ్‌లను పెంచుకోలేని దుస్థితిని ఎదుర్కొన్నాయి. ఈ పరిస్థితిలో ఎయిర్‌టెల్ టారిఫ్‌ల పెంపుకు పిలుపునిచ్చింది.



# హెచ్‌డిఎఫ్‌సి కొత్త నిబంధనలు

**ముంబై, జూన్ 29:** భారతదేశంలో అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డు హోల్డర్‌ల కోసం తన నిబంధనలు, షరతులను సవరించింది. కొత్త నిబంధనలు ఆగస్టు 1, 2024 నుంచి అమల్లోకి వస్తాయి. థర్డ్ పార్టీ పేమెంట్ యాప్‌లను ఉపయోగించే ఛార్జీల లావాదేవీలకు ఒకశాతం వసూలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. పేటిఎం, మొబిక్విక్, చెక్ వంటి థర్డ్ పార్టీ చెల్లింపుయాప్‌ల ద్వారా చేసే ఛార్జీల లావాదేవీలపై లావా దేవీ మొత్తంపై కూడా ఒక శాతం ఛార్జీ విధించనున్నారు. ఒక్కోలావా దేవీకి చెల్లింపు పరిమితిరూ.3వేలు. రూ.50వేల కంటే ఎక్కువ యుటిలిటీ లావాదేవీలపై ఒకశాతంఛార్జీ, రూ.50వేల కంటే తక్కువ లావాదేవీలపై అదనపు ఛార్జీలు లేవు. అయితే రూ.50వేల కంటే ఎక్కువ లావాదేవీలకు ఒకశాతం ఛార్జ్ చేయనున్నారు. ఒక్కో లావాదేవీకి రూ.3 వేల పరిమితి ఉంది. అయితే బీమా లావాదేవీలు ఈ ఛార్జీల నుంచి మినహాయించబడ్డాయి. రూ.15వేల కంటే ఎక్కువ ఇంధన లావాదేవీలపై ఒకశాతం ఛార్జీ విధించబడుతుంది. రూ.15వేల కంటే తక్కువ లావాదేవీలపై అదనపు ఛార్జీలు ఉండవు. రూ.15వేల కంటే ఎక్కువ లావాదేవీల కు మొత్తంపై ఒక శాతం ఛార్జ్ చేయబడుతుంది. ఒక్కో లావాదేవీకి రూ.3వేల పరిమితి ఉంది. కళాశాల లేదా పాఠశాల వెబ్‌సైట్, వారి పిఒఎస్ మెషీన్‌ల ద్వారా నేరుగా చేసే లావాదేవీలకు ఎటువంటి ఛార్జీలు ఉండవు. ప్రతి లావాదేవీపై రూ.3వేల పరిమితి వర్తిస్తుంది. అన్ని అంతర్జాతీయ లేదా క్రాస్ కరెన్సీ లావాదేవీలపై 3.5శాతం మార్కప్ రుసుము విధిస్తారు. ఆలస్య చెల్లింపుల రుసుము బకాయి మొత్తాన్ని బట్టి రూ.100నుంచి రూ.300కి సవరించబడింది. స్టేట్‌మెంట్ క్రెడిట్ లేదా క్యాష్‌బ్యాక్‌పై రివార్డ్‌లను రీడీమ్ చేసుకునే కస్టమర్‌ల నుంచి రూ.50 రిడీమ్ రుసుము వసూలు చేయబడుతుంది. రివాల్వింగ్ క్రెడిట్ సౌకర్యాలను ఉపయోగించే కస్టమర్లకు నెలకు 3.75శాతం ఛార్జీ విధిస్తారు. ఏదైనా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌స్టోర్‌లో సులభమైన ఇఎంఐఎంపికను పొందడానికి, కస్టమర్‌లు గరిష్టంగా రూ.299 వరకు ఇఎంఐ ప్రాసెసింగ్ రుసుమును చెల్లించాలి. ఇదికాకుండా, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు టాటా న్యూ ఇన్ఫినిటీ, టాటా న్యూ ప్లస్ క్రెడిట్ కార్డ్‌ల నిబంధనల ను ఆగస్టు 1, 2024 నుంచి మార్చింది.



# ఇకపై బెంగళూరు నుంచి అబుదాబికి డైరెక్ట్ ఫ్లైట్: ఇండిగో

**ముంబై, జూన్ 29:** ప్రముఖ ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో అబుదాబీకి పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 1 నుంచి బెంగళూరు-అబుదాబి మధ్య డైరెక్ట్ ఫ్లైట్ ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. భారతీయ ప్రయాణికులకు సేవలందించడం మాత్రమే కాదు, అంతర్జాతీయ పర్యటనను కూడా సులభతరం చేయడానికి ఇండిగో ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇండిగో వారానికి ఆరు సార్లు బెంగళూరు నుంచి అబుదాబికి, అబుదాబి నుంచి బెంగళూరుకు ఫ్లైట్స్ నడపడానికి సిద్ధమైంది. బెంగళూరు నుంచి 6ఇ 1438 విమానం మంగళవారం మినహా ప్రతి రోజూ రాత్రి 9:25 గంటలకు బెంగళూరులోని కెంపెగౌడ విమానాశ్రయం నుంచి బయలుదేరి రాత్రి 11:30 గంటలకు అబుదాబి చేరుకుంటుంది. అదే విధంగా బుధవారం మినహా అబుదాబి నుంచి అర్ధరాత్రి 12:30 గంటలకు బయలుదేఇర 6ఇ 1439 విమానం మరుసటి రోజు ఉదయం 5:45 గంటలకు కెంపెగౌడ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుంది. బెంగళూరు నుంచి అబుదాబి వెళ్లాలనుకునే వారికి ఇండిగో చేసిన ప్రటకన ఓ గుడ్ న్యూస్ అనే చెప్పారు. సంస్థ తన పరిధిని ఎప్పటికప్పుడు విస్తరిస్తూ, ప్రజలను తమదైన రీతిలో సేవలందిస్తూ ఉంది. రాబోయే రోజుల్లో ప్రయాణికుల అవసరాలను బట్టి తన సర్వీసును మరింత పెంచనున్నట్లు తెలిసింది.



# ఈక్విటీల్లోకి రూ.26వేల కోట్ల ఎఫ్‌పిఐలు

**న్యూఢిల్లీ, జూన్ 29:** ఇటీవల ఎన్నికలు పూర్తయిన తర్వాత విదేశీ పెట్టుబడిదారులు భారత ఈక్విటీ మార్కెట్లో కొనుగోళ్లకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఎన్నికలకు ముందు అమ్మకాలకు దిగిన వారు, ఫలితాల అనంతరం తమ ధోరణిని మార్చుకున్నారు. దీంతో జూన్ నెలలో ఈక్విటీ మార్కెట్లో రూ.26,565 కోట్ల కొనుగోళ్లు జరిపారు. ఇది 2024లో రెండవ అతిపెద్ద కొనుగోళ్ల పరంపరగా నిలిచింది. ఇదే యేడాది మార్చిలో అత్యధికంగా రూ.35,098 కోట్ల ఇన్‌ఫ్లోలు వచ్చాయి. జూన్‌కు ముందు విదేశీ పెట్టుబడిదారులు మే నెలలో రూ.25,586 కోట్లు, ఏప్రిల్‌లో రూ.8,671 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విక్రయించగా, జనవరిలో రూ.25,744 కోట్లతో అమ్మకాలు జరిపారు. ఫిబ్రవరిలో మాత్రం రూ.1,539 కోట్ల స్వల్ప ఇన్‌ఫ్లోలు వచ్చాయి. 2023 తర్వాత భారతీయ ఈక్విటీల్లోకి విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు బలమైన పెట్టుబడులకు దిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా జెపి మోర్గాన్ గ్లోబల్ బాండ్ సూచికలలో, భారత ప్రభుత్వ బాండ్‌లను చేర్చడం వల్ల దేశీయంగా కూడా పెట్టుబడులు భారీగా పెరుగుతాయని నిపుణులు భావిస్తున్నారు. అలాగే అమెరికా అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికం వడ్డీరేట్ల తగ్గింపు ఉండే అవకాశం ఉంది. దీంతో విదేశీ కొనుగోలుదారులకు భారత మార్కెట్ మరింత ఆకర్షణగా కనిపిస్తుంది. జూన్ నెలకు ముందు గత రెండు నెలల్లో అమ్మకాలకు దిగిన వారు ఇప్పుడు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు కావడంతో దేశీయ, విదేశీ కొనుగోలుదారులతో మార్కెట్‌లు పుంజుకుంటున్నాయి.




# ఉక్కు తయారీదారులకు పిసిఐ బొగ్గు

**న్యూఢిల్లీ, జూన్ 29:** భారత్‌లో ఇటీవల కాలంలో ఉక్కుకు డిమాండ్ భారీగా పెరుగుతుంది. దీంతో దేశీయ తయారీదారులు అవసరాల కోసం ఉక్కు తయారీలో ఉపయోగపడే పిసిఐ బొగ్గును ఇతర దేశాల నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వాటి దిగుమతులను తగ్గించడానికి వారికి కోకింగ్ కోల్, పిసిఐ బొగ్గును అందించాలని ప్రభుత్వం చూస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన విధివిధానాలు ఖరారు చేసే ప్రక్రియలో ప్రభుత్వం ఉందని సీనియర్ అధికారి తెలిపింది. పిసిఐ (పల్వరైజ్డ్ కోల్ ఇంజెక్షన్) బొగ్గు అనేది ఒక రకమైన మెటలర్జికల్ బొగ్గు. దీనికి ఉక్కు తయారీలో ఉపయోగిస్తారు. ఇది స్టీల్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి సహాయపడుతుంది. అయితే దీనిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న తరుణంలో దేశీయంగా ప్రభుత్వమే అందించాలని చూస్తుంది. దీంతో పిసిఐ బొగ్గు కోసం ఇతర దేశాలపై ఆధారపడడం చాలా వరకు తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తుంది. సీనియర్ అధికారి మాట్లాడుతూ, ప్రత్యేకంగా ఉక్కు రంగానికి మాత్రమే పిసిఐ బొగ్గును అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం దేశంలోని చాలా ఉక్కు తయారీదారులు పిసిఐ బొగ్గును దిగుమతి చేసుకుంటున్నారు. 2030 నాటికి దాని డిమాండ్ 20-30 మిలియన్ టన్నుల మధనయ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు అధికారి తెలిపారు. ఉక్కు రంగ డిమాండ్‌ను తీర్చడానికి ప్రభుత్వం ఎనిమిది కోకింగ్ కోల్ వాషరీలను ఏర్పాటు చేస్తుంది. వీటి ద్వారా 2030 నాటికి దేశంలో ఉక్కు రంగ డిమాండ్‌ను తీర్చడానికి కనీసం 60 మిలయన్ టన్నుల వాష్డ్ కోకిండ్ బొగ్గును కలిగి ఉంటామని కూడా ఆ అధికారి అంచనా వేశారు. కోకింగ్ బొగ్గు దిగుమతులు ఎఫ్‌వై24లో 57.22 మిలియన్ టన్నులుగా నమోదైంది. ఇది ఎఫ్‌వై23లో 54.46 మిలియన్ టన్నులుగా ఉంది.



# ఐపిఒకు ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్

**ముంబై, జూన్ 29:** ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ రూ.10 పేస్ వాల్యూ కలిగిన ఒక్కో ఈక్విటీ షేర్‌కు రూ.960 నుంచి రూ.1,008 వరకు నిర్ణయించారు. ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం జులై 3 బుధవారం ఓపెన్ అయి జులై 5 శుక్రవారంతో ముగుస్తుంది. ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ ఐపిఒ కోసం యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయింపు జులై 2 మంగళవారం జరగనుంది.

ఎమ్క్యూర్ ఫార్మా ఐపిఒ పబ్లిక్ ఇష్యూలో 50శాతం కంటే ఎక్కువ షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనరల్ కొనుగోలుదారులకు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం కంటే తక్కువ కాకుండా, ఆఫర్‌లో 35శాతం కంటే తక్కువ కాకుండా రిజర్వ్ చేసింది. రిటైల్ పెట్టుబడిదారుల కోసం రిజర్వ్ చేశారు. ఉద్యోగుల భారం 1,08,900 ఈక్విటీ షేర్ల వరకు రిజర్వ్ అవుతుంది. తాత్కాలికంగా ఎమ్క్యూర్ ఫార్మా ఐపిఒ ఆధారంగా షేర్ల కేటాయింపు జులై 8, సోమవారం ఖరారు చేశారు. కంపెనీ జులై 9 మంగళవారం రిఫండ్‌లను ప్రారంభిస్తుంది. అయితే రిఫండ్ తర్వాత అదే రోజుల షేర్లు కేటాయింపుదారుల డీమ్యాట్ ఖాతాలో జమ చేస్తారు. ఎమ్క్యూర్ ఫార్మా షేర్ బుధవారం అంటే జులై 10న బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో లిస్ట్ అయ్యే అవకాశం ఉంది. సంస్త అనేక చికిత్సా రంగాలలో అంతర్జాతీయంగా విస్తృత శ్రేణి ఔషధ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ఐపిఒలో తాజాఆఫర్ రూ.800 కోట్లు, ప్రస్తుత ప్రమోటర్లు, షేర్‌హోల్డర్‌లు రూ.1,151 కోట్లను విక్రయించే ఆఫర్‌ను కలిగి ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14